సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
సంపుటి 18 | సంచిక 256
సోమవారం | 7 జూలై 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం ద్వాదశి రా.10.14 వరకు, అనూరాధ రా.1.09 వరకు వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.30 నుంచి 1.22 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## బ్రెజిల్‌లో 17వ

# బ్రిక్స్ సమ్మిట్

● హాజరైన భారత ప్రధాని నరేంద్ర మోడీ ● ప్రపంచ శాంతి, గ్లోబల్ గవర్నెన్స్, రీఫార్మ్స్‌పై కీలక చర్చ ● అంతర్జాతీయ సవాళ్లకు పరిష్కారాలపై ప్రధానంగా చర్చలు ● బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక సహకారంపై ప్రధానంగా దృష్టి ● అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యామ్నాయ మోడల్‌గా భారత్



6లో

బ్రెజిల్ అధ్యక్షతన రియో డి జనీరోలో 17వ బ్రిక్స్ సమ్మిట్ ప్రారంభమైంది. ఈ సమావేశాలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. కాగా, ఈ బ్రిక్స్ సమావేశాల్లో ప్రపంచ శాంతి, గ్లోబల్ గవర్నెన్స్, రిఫార్మ్స్ పై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే, అంతర్జాతీయ సవాళ్లకు, పరిష్కారాలపై కూడా ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. కాగా, వచ్చే ఏడాది బ్రిక్స్‌కు భారత దేశం అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఈ సమ్మిట్‌కు ప్రాధాన్యత చోటు చేసుకుంది.

# బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చారు

● పాట్నాలో వ్యాపారి గోపాల్ ఖేమ్కా దారుణ హత్య ● ఘటనపై రాజుకున్న రాజకీయ దుమారం ● బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చారన్న రాహుల్ గాంధీ ● అసెంబ్లీ ఎన్నికల ముందు సర్కార్‌పై విపక్షాల తీవ్ర దాడి ● పోలీసులు రావడానికి రెండు గంటలు పట్టిందన్న తేజస్వి యాదవ్


6లో

పాట్నాలో వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యకు గురికావడంపై బిహార్ ప్రభుత్వాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దేశంలో బిహార్‌ను నేరాల రాజధానిగా బీజేపీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చారని రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నేరాలు సర్వసాధారణంగా మారిపోయాయని అన్నారు. ప్రజలను కాపాడుకోలేని ప్రభుత్వానికి ఓటు వేయద్దని విజ్ఞప్తి చేశారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చే ఎన్నికలే కాదని, బిహార్ ప్రభుత్వాన్ని కాపాడుకునే ఎన్నికలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు.

## రవాణా రంగంలో

# విప్లవాత్మక మార్పులు

● భారత ముఖచిత్రం మారబోతోంది ● ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్, పట్టణ ప్రాంతాల్లో హైపర్ లూప్ కనెక్టివిటీ ● రోప్‌వేస్, కేబుల్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు ● ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజన్ తయారీకి 11 ప్రముఖ కంపెనీలు సిద్ధం ● కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ


6లో

భారత రవాణా రంగంలో అనూహ్య మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్, పట్టణ ప్రాంతాల్లో హైపర్ లూప్ కనెక్టివిటీ, రోప్‌వేస్, కేబుల్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

## రఫేల్‌పై చైనా

# కుయుక్తులు



### విదేశాల్లో దుష్ప్రచారం

ఫ్రాన్స్ తయారీ ప్రతిష్ఠాత్మక రఫేల్ యుద్ధ విమానాల విషయంలో చైనా కుయుక్తులు పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల అనంతరం.. రఫేల్ పనితీరుపై సందేహాలు వ్యాప్తి చేసేందుకు యత్నిస్తోందని ఫ్రాన్స్ సైనిక, నిఘా విభాగం అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఫ్రాన్స్ ఫ్లాగ్‌షిప్ యుద్ధ విమానం ఖ్యాతిని, విక్రయాలను దెబ్బతీసేందుకు బీజింగ్ యత్నిస్తోందని, దీని కోసం తన రాయబార కార్యాలయాలను ఉపయోగించుకుంటున్నట్లు వారు భావిస్తున్నారు.

వివరాలు-6లో

## మాజీ సీజేఐను బంగ్లా ఖాళీ చేయించండి

● కేంద్రానికి సుప్రీంకోర్టు పాలనా విభాగం లేఖ ● గ్రేస్ పీరియడ్ ముగిసినా అందులోనే ఉండటంపై అభ్యంతరం ● ప్రస్తుత సీజేఐకు ఆ బంగ్లాను కేటాయించాల్సి ఉందని వెల్లడి

## చెంచులకు 13 వేల

# ఇందిరమ్మ ఇండ్లు

● గవర్నర్, సీఎం ఆలోచనలకు అనుగుణంగా కల సాకారం ● గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు ● మున్ననూర్లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.


2లో

## మోడీ ప్రభుత్వం విద్వేషాలని రెచ్చగొడుతోంది


3లో

తెలంగాణ బీజేపీ చీఫ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు.. తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచంద్రరావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని ఆరోపించారు.

## టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు

# సీఎం రేవంత్‌కి ఆహ్వానం

● అమెరికాలో టీడీఎఫ్ 25 వసంతాల వేడుకలు ● ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం ● ఆహ్వానించిన టీడీఎఫ్ ప్రతినిధులు ● టిడిఎఫ్- యుఎస్ఏ సిల్వర్ జూబ్లీ పోస్టర్ ఆవిష్కరించిన సీఎం

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, రాష్ట్ర అభివృఎద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అమెరికాలో 25 వసంతాల వేడుకలు జరుపుకుంటోంది. కాలిఫోర్నియాలో ఆగస్టు 8, 9, 10 తేదీల్లో నిర్వహించే ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని టీడీఎఫ్ – యూఎస్ఏ పూర్వ అధ్యక్షురాలు కవితా చల్లా, టీడీఎఫ్ – ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా 25 వసంతాల టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 2019 సంవత్సరంలో అమెరికాలో జరిగిన టీడీఎఫ్ వేడుకలకు హాజరైన సంగతులను గుర్తుచేసుకున్నారు, తెలంగాణ ఏర్పాటులో, పునర్నిర్మాణంలో టీడీఎఫ్ సంస్థ అంకితభావంతో చేస్తున్న సేవల్ని కొనియాడారు.



2లో


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


## బ్రిక్స్ సమ్మిట్‌కి జిన్‌పింగ్

# గైర్హాజరు


6లో

### జిన్‌పింగ్ మార్పు జరుగుతోందని చైనాలో ప్రచారం

చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ గత కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో ఆ దేశంలో ఏదో జరుగుతోందనే ప్రచారం నడుస్తోంది. 13 ఏళ్లుగా చైనాను పాలిస్తూ, మావో జెడాంగ్ తర్వాత అంతటి శక్తివంతమైన నేతగా మారి జిన్‌పింగ్ పదవి నుంచి దిగిపోతారనే ఊహాగానాలు వెలువడ్డాయి. అంతర్గత రాజకీయ మార్పుల గురించి ప్రచారం జరుగుతోంది.

# సంపద సృష్టించాలి

● నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి ● బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయాలి ● కొత్త జిల్లాలకు తహసిల్దార్ ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించాలని ముఖ్యమంత్రికి లేఖ

సంపద సృష్టించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు 2017కొత్త జిల్లాల్లో తహసిల్దార్ ఆఫీసులు మున్సిపల్ ఆఫీస్ లు పోలీస్ స్టేషన్లు గ్రామా పంచాయతిలు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ వీటికి అవసరమైన అదనపు పోస్టులు సృష్టించలేదు కొనసాగుతున్న ఉద్యోగులతోనే ఇందార్థులుగా ఇచ్చి కొనసాగిస్తునారు వెంటనే కావాల్సిన అదనపు పోస్టులను మంజూరు చేసి బర్తి చేయాలనీ ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేక రాశారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి.


3లో

## జిల్లా కాంగ్రెస్ నేతల వర్గ పోరుపై

# అధిష్టానం దృష్టి

### గాంధీభవన్‌కు రావాలని పిలుపు

● క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నుంచి జిల్లా నేతలకు పిలుపు ● నేడు గాంధీభవన్‌కి రావాలంటూ నాయకులకు ఫోన్స్ ● కాంగ్రెస్ నేతల వర్గ పోరుపై దృష్టి సారించిన అధిష్టానం

వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల పంచాయతీపై క్రమశిక్షణ కమిటీ దృష్టి సారించింది.. కొండ దంపతులకు ఎమ్మెల్యేలకు మధ్య ఏర్పడిన వర్గ విభేదాలతో రెండు వర్గాలు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చర్యలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రేపు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు గాంధీ భవనకు వచ్చి కలవాలంటూ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కోరారు.



3లో

## పూరీలో అరుదైన ఘట్టం

# ఆవిష్కృతం


6లో

● 208 కిలోల బంగారు ఆభరణాలతో ● జగన్నాథుడికి 'సునా భేషా' ● పూరీలో కొనసాగుతున్న రథయాత్ర ఉత్సవాలు- జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రకు 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరణ



## కులవృత్తులను కాపాడుకోవాలి : ఎంపీ ఈటెల రాజేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మేదరి మహేంద్ర సంఘం మరియు దాని అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ..మనం లేకుండా ఒకప్పుడు ఇల్లు లేదు. మనం లేకుండా మానవ మనుగడ లేకుండే. కానీ అలాంటి మన పని ఇప్పుడు కనుమరుగవుతుంది. చిబ్బి, చాట, జల్లెడ మాయం అవుతున్నాయి. గంపలు కొంచెం మిగిలాయి.సాంప్రదాయ బద్దంగా మనిషికి రోగాలు లేకుండా వారికి కావలసిన వస్తువులు అందించిన సంఘం మన మహేంద్ర సంఘం. ఈ సంఘానికి సంబంధించిన మస్నా వీరస్వామి నాకు చిన్నప్పటి స్నేహితుడు. ఎప్పుడు కలిసే ఉన్నాము. మీ జీవితాలు మా జీవితాలు ఎప్పుడు కలిసిమెలిసి ఉన్నాయి. అందుకే మీ సమస్యల గురించి నాకు సంపూర్ణంగా తెలుసు. ఒకప్పుడు తీరిక లేకుండా ఉన్న మీరు ఇప్పుడు పని లేకుండా పోయింది. హైదరాబాద్ వెళితే రాత్ర ఉండడానికి ఒక అడ్డా ఉండాలని కుల సంఘాల భవనాలను ఇప్పించడంలో నేను ముఖ్యపాత్ర పోషించాను. ప్రతి కులంతో ఒక అరపూట అసెంబ్లీ లోపల 45 రోజులపాటు సమావేశాలు పెట్టాను. ఎన్నడూ అసెంబ్లీ గడప తొక్కని వారిని హాల్ నెంబర్ త్రీ లో భోజనాలు పెట్టి మీటింగ్స్ పెట్టాను. అందరి బాధలు విన్న తర్వాత వారిలో స్ఫూర్తి నింపేందుకు అనేక నిర్ణయాలు తీసుకున్నాం.మధుసూదనా చారి గారు అసెంబ్లీ స్పీకర్ గా, స్వామి గౌడ్ గారు మండలి చైర్మన్గా ఉండేవారు.. బీసీ ఎంపీలతో, ఎమ్మెల్యేలతో సమావేశాలు పెట్టాను. నేను సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదువుకున్న పిల్లగాని ఈ పేదల కష్టాలు ఏంటో నాకు తెలుసు.. ఈ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిని అయ్యాను కాబట్టి ఈ సమస్యలు పరిష్కరించే తపన ఉంది కాబట్టే ఈ పని చేసిన. మూడు రోజులపాటు ఎంపీ ఎమ్మెల్యేలతో కాంక్లేవ్ పెట్టి అనేక రకాల తీర్మానాలు చేపట్టాము. అనేక సమస్యల పరిష్కారానికి రూపకల్పన చేసాము. అందులో భాగమే ఆత్మ గౌరవ భవనాలు. చిన్నప్పుడు నేను చదువుకునేటప్పుడు వైశ్య హాస్టల్, వెలమ, గౌడ, పద్మశాలి హాస్టల్ పెట్టి వందల మంది వారి కులాలకు సంబంధించిన పిల్లలు చదువుకున్నారు. ఆస్ఫూర్తితోనే అన్ని కులాలకు స్థలాలు ఇచ్చాము. వారికి అనుగుణంగా డబ్బులు కూడా కేటాయించాము. కానీ డబ్బులు కొంతమందికి మాత్రమే ఇచ్చారు. మిగతా వారికి ఇవ్వలేదు.



### గవర్నర్, సీఎం ఆలోచనలకు అనుగుణంగా

# చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు

● గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు

● మున్ననూర్లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్ధతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్ ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని . చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని, అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఏ పరిధిలో ( 10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోథ్ 163, ఖానాపూర్ 2257, సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఏ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో ( 2156) అచ్చంపేట్ 785, మహబూబ్నగర్ 245, పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఏ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.



### టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు

# సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

● అమెరికాలో టీడీఎఫ్ 25 వసంతాల వేడుకలు

● ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

● ఆహ్వానించిన టీడీఎఫ్ ప్రతినిధులు ● టిడిఎఫ్- యు ఎస్ ఏ సిల్వర్ జూబ్లీ పోస్టర్ ఆవిష్కరించిన సీఎం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అమెరికాలో 25 వసంతాల వేడుకలు జరుపుకుంటోంది. కాలిఫోర్నియాలో ఆగస్టు 8, 9, 10 తేదీల్లో నిర్వహించే ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని టీడీఎఫ్ – యూఎస్ఏ పూర్వ అధ్యక్షురాలు కవితా చల్లా, టీడీఎఫ్ – ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా 25 వసంతాల టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 2019 సంవత్సరంలో అమెరికాలో జరిగిన టీడీఎఫ్ వేడుకలకు హాజరైన సంగతులను గుర్తుచేసుకున్నారు, తెలంగాణ ఏర్పాటులో, పునర్నిర్మాణంలో టీడీఎఫ్ సంస్థ అంకితభావంతో చేస్తున్న సేవల్ని కొనియాడారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన సేవల్ని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత నిరంతరం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో టీడీఎఫ్ చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్ని తెలుసుకుని సీఎం అభినందించారు. ఆ రోజు పీసీసీ చీఫ్ హోదాలో అమెరికాలోని తెలంగాణ ప్రజలను కలిసి, ప్రభుత్వ ఏర్పాటు కోసం వారి భాగస్వామ్యాన్ని కోరినందుకు సంతోషంగా ఉందన్నారు రేవంత్ రెడ్డి.

టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు అమెరికా రావడానికి ముఖ్యమంత్రి ఆసక్తి చూపించారని టీడీఎఫ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీఎఫ్ పూర్వ అధ్యక్షురాలు కవితా చల్లా, టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి, సెక్రటరీ వినీల్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల చైతన్యం ఏకైక లక్ష్యం

● రాష్ట్ర బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు ● రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన బీసీలు

● గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

● బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం ● మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 37 నియోజకవర్గాల నుండి 135 గ్రామాలకు చెందిన 540 మంది బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి, రాష్ట్ర వ్యాప్తంగా మాస్ గ్రామ బాటలో జెండా ఆవిష్కరణ నిర్వహించిన బీసీ కార్యనిర్వాహకులు, బీసీ యువకులు, బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కార్యనిర్వాహకులకు స్వాగతం తెలియజేస్తూ సంస్థ యొక్క లక్ష్యాలను, కార్యాచరణను వివరరించారు.

మన ఆలోచన సాధన సమితి సంస్థ యొక్క జెండా రంగులు, కాలచక్రం (లోగో) సంస్థకి నాగోల్ లో శాశ్వత కార్యాలయం 200 మంది కూర్చునే సౌకర్యం గల కాన్ఫరెన్స్ హాల్, బ్యాక్ ఆఫీస్ ఉన్న ఏకైక బీసీ సంస్థ అని వివరిస్తూ, పటిష్టమైన 54 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా, ఏప్రిల్ 15, మాస్ ఆవిర్భావ సభ నుండి, కేవలం 2 నెలలో 37 నియోజకవర్గలలో, 135 గ్రామాలలో మాస్ జెండా ఎగరవేయడం గొప్ప విషయంగా, అభివర్ణించడం జరిగింది. తెలంగాణా లో ఉన్న అగ్రకుల పార్టీలకు బీసీలంటే చిన్నచూపు అని, అవి బీసీల పార్టీలు కావని, కావున అన్ని రంగాలలో బీసీలను అణిచివేయడం జరుగుతుంది అని తెలిపారు . తెలంగాణా రాష్ట్రంలో బీసీలను మన ఆలోచన సాధన సమితి (మాస్) రాజకీయంగా, సామజికంగా, ఆర్ధికంగా, చైతన్యం పరుస్తూ రాజ్యాధికారం దిశగా తీసుకొని వెళుతుందని తెలియజేయడం జరిగింది. గ్రామాలలో ఉన్న బీసీ కులాలు ఏకమైతే తప్ప పెట్టుబడిదారుల (అగ్రకులాల) రాజకీయ నాయకులను నిలువరించలేం అని ఉద్ఘాటించారు.రాష్ట్రంలో 130 పైగా కులాలున్నప్పటికి ఒకొక్క గ్రామంలో కేవలం 10 నుండి 15 బీసీ కులాలు మాత్రమే ఉంటాయని, ఆయా బీసీ కులాలకు చెందిన వారిమి ఎవరికి వారిగ ఏ కులమైన బీసీలం మనమొకటనే ఆలోచన రేకెత్తించే లక్ష్యంగా భవిష్యత్తులో సర్పంచ్, ఎంపిటీసీ జెడ్పిటీసీ ఎమ్మెల్యే ఎంపీ ఏ స్థానాలలో కూడా ఒక్క ఓసీ కూడా గెలవలేదనే విషయాన్ని మనసులలోకి ఎక్కించడం ద్వారా బీసీ లలో చైతన్యం తీసుకుని వద్దామని చైతన్య సదస్సు కు విచ్చేసిన కార్యనిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు.ఇంకా వక్తలు, మేధావులు రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ డిమాండ్ చేయకపోయినా రాజ్యాధికారాన్ని గుప్పిట పెట్టుకున్న అగ్రవర్ణాలు అక్రమంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను దోచుకుతింటూ,విద్యా ఉద్యోగాలలో బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీసీ ల చైతన్యం రాజ్యాధికారమే లక్ష్యంగా జరుగుతున్న బీసీ ఉద్యమంలో నవ శకం మొదలైందని,ఈ యొక్క ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని, తద్వారా 2028 లో బీసీ లదే రాజ్యాధికారం అవుతుందని ముక్త కంఠంతో నినదించారు. బీసీలం ఇంకా రిజర్వేషన్ లు కావాలని కోరుకోవడం మాని అల్ప సంఖ్యాకులు రిజర్వేషన్ లు అడుక్కునేలా చేద్దామని, బీసీ రాజ్యాధికారం సాధించినప్పుడు అక్రమంగా తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ఎత్తివేస్తామని తెలిపారు.

కులవృత్తులు చేసుకునే బీసీ ల మధ్యన చిచ్చు పెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి పొందుతున్న అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఏ విధంగా నయవంచన చేయుచున్నరో అర్థమయ్యేలా వివరించారు, భవిష్యత్తులో బీసీలవి కానీ పార్టీలు పెట్టే సభలకు,సమావేశాలకు,ర్యాలీలకు బీసీలు పాల్గొనకుండా కార్యాచరణ మొదలు పెట్టామని భవిష్యత్తులో సర్పంచ్ నుండి ఎంపీ వరకు ఏ పదవి ఐనా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు కాని అన్ని స్థానాల్లో బీసీలే గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రామ్ షెఫర్డ్, స్టేట్ ఆడిట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ నూతనకంటి వెంకటేశ్వర్లు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు,వ్యవస్థాపక సభ్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మ గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహ్మ గంగపుత్ర, ఉపాధ్యక్షులు నేరెళ్ళ దేవేందర్, తడక యాదగిరి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, కోరంగి దుర్గారాణి, విద్యాసాగర్ ముదిరాజ్, పంతంగి విఠలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోద మల్లిఖార్జున్ గౌడ్, అధికార ప్రతినిధులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర ఆవుల వెంకట్ యాదవ్, సిలివేరు శంకర్ ప్రజాపతి , కోశాధికార్లు నాంపల్లి రవి ప్రజాపతి, వడ్డేపల్లి దశరథ్ సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నక్కా కాశీనాథ్, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, ప్రచార కార్యదర్శులు పెద్దవూర బ్రహ్మయ్య, జక్కుల బాలరాజు యాదవ్, పెండెం లక్ష్మణ్ నేత కోంపోజు నరహరి చారి,శామల యాదగిరి వంశరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కేశవ్ గంగపుత్ర, మహంకాళి సదాశివుడు నేత, యారాల ప్రకాష్ రజక, దువ్వల శ్రీకాంత్ గంగపుత్ర ,మారోజు రాజు చారి, గోదా లింగస్వామి గౌడ్, కస్తూరి అశోక్, సుంచు శ్రీనివాస్ నేత, అందెపాటి రమేష్ నాయి, తిరందాసు రమేష్ నేత, దశరథ్ రజక, మరియు బీసీ మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది.

### సీఎం రేవంత్ ఉద్యమకారుకు ఇచ్చిన

# హామీలు నెరవేర్చాలి

● ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు ● 25 వేల గౌరవ వేతనం ఇవ్వాలి ● ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ● తెలంగాణ ఉద్యమకారునికి గుర్తింపు కార్డు ఇవ్వాలి ● ప్రభుత్వ పథకాలలో 20 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి ● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని ఎన్నికలలో సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన తెలంగాణ ఉద్యమకారుల అంశాలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ 25 వేల పెన్షన్ సౌకర్యం తోపాటు ఉధమకారుల ఆత్మగౌరవ సంక్షేమం కోసం ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలలో 20% వాటా సంక్షేమ బోర్డు ఏర్పాటు కై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ద్వారా స్పష్టమైన ప్రకటన చేయించాలని నేషనల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అపోజిషన్ అధ్యక్షులు రాహుల్ గాంధీజీ కి బహిరంగ లేఖ విడుదల చేయడం జరిగింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్పష్టమైన రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థ ఎన్నికలలో మరియు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల బరిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోటీలో ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ స్పష్టం చేశారు. నేటి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ మీట్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ హైదరాబాద్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, దయానంద్ గగన్ కుమార్, జానకి రెడ్డి, ఇంద్ర కుమార్, రాంబాబు, జగన్ యాదవ్ విష్ణువర్ధన్ శ్యామల అనంతలక్ష్మి వీరస్వామి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, భాను ప్రకాష్, గౌస్, సుదర్శన్, భాస్కర్ చంద్రశేఖర్, శివకుమార్ నేత సుదర్శన్ యాదవ్, రాజేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ స్థాపనకు సన్నాహాలు

● ఆగస్టు నెలాఖరులోగా షార్ట్ ఫిలిమ్స్ పోటీలు

● జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కళలకు పుట్టినిల్లుగా పేరొంది, అనేకమంది సినీ నటులు,దర్శకులు,నిర్మాతలు జన్మించిన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ స్థాపించడం, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు,నాటిక, నాటక పోటీలు నిర్వహించడమే ధ్యేయంగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ సంస్థ ను స్థాపించినట్లు ఆ సంస్థ నూతన అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ ముత్యాల శ్రీనివాస్ వెల్లడించారు. పాలకొల్లు రోటరీ క్లబ్ భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించడానికి సినీ దర్శకులు రాజ వన్నెం రెడ్డి అంగీకరించారని తెలిపారు. ఆగస్టు నెలాఖరు లోగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి షార్ట్ ఫిలిం పోటీలు రామచంద్ర గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరుగుతాయని ఆగస్టు పదవ తేదీ లోగా దరఖాస్తులు స్వీకరించి 20 లోగా స్క్రూటినీ చేస్తారని తెలిపారు. మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా రూ. 75000, మూడో బహుమతిగా రూ.50, 000 నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఈ బహుమతి ప్రధానోత్సవం సభకు మంత్రులు దుర్గేష్, డాక్టర్ నిమ్మల హాజరవుతారని తెలిపారు. తనికెళ్ల భరని కి జీవిత సాఫల్యం పురస్కారం ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీ చేగుండి వెంకట హర రామ జోగయ్య మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించే ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో నటీనట్లకు దర్శకులు రాజ వన్నెం రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే నాటిక పరిషత్ పోటీలు, షార్ట్ ఫిలిం పోటీలు కూడా నిర్వహించడం ముఖ్యధ్యేయంగా సంస్థను స్థాపించినట్లు వివరించారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ద్వారా ఎన్నో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వహిస్తామని కవి సమ్మేళనాలు కవులకు అవార్డులు తెలుగు భాషకు సంబంధించిన వివిధ సాహిత్య ప్రక్రియలపై చర్చలు గోష్టులు నిర్వహిస్తామని ముఖ్యంగా విద్యార్థుల్లో కవితలు కథలు రాయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వారికోసం రెండు రాష్ట్రాల్లో వివిధ పోటీలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. సినీ రచయిత రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ పాలకొల్లు లో ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ పెట్టాలని మాజీ ఎంపీ జోగయ్య చిరకాలం వాంఛ నెరవేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

దర్శకుడు రాజా వనం రెడ్డి మాట్లాడుతూ తగిన ప్రోత్సాహం లేకపోవడంతో ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లు వెనుకబడిపోతున్నాయని ఈ స్థితిలో తన అనుభవంతో పాలకొల్లులో మంచి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ తయారు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కేసి రాజు రాంప్రసాద్, గుడాల హరిబాబు, ఇమిడి రాజేష్, చేగొండి సత్యనారాయణమూర్తి, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, తాళబత్తుల వెంకటేశ్వరరావు, తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో బోనం వెంకట నరసయ్య, విన్న కోట వెంకటరమణ, చావాకుల సురేష్ బాబు, బోళ్ల శ్రీనివాస్,పెన్మెత్స కేశవరాజు, ముత్యాల రామారావు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# 500 కోట్లతో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● ఏకలవ్యుడి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి ● స్థానిక సంస్థల్లో ఎరుకల సామాజికవర్గం వారికి అన్ని పార్టీలు అవకాశమివ్వాలి ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ ● ఏకలవ్యుడి జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ 500 కోట్లతో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల సామాజికవర్గానికి చెందిన వారికి అన్ని పార్టీలు రాజకీయంగా అవకాశాలు కల్పించి వారిని గెలిపించుకోవాలని సూచించారు. ఏకలవ్యుడి జయంతి సందర్భంగా ఆదివారం ట్యాంక్ బండ్ పై ఉన్న కొమురం భీమ్ విగ్రహం వద్ద ఏకలవ్యుడి చిత్రపటానికి ఎమ్మెల్సీ కవిత నివాళులర్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ మొదలుపెట్టిన ఏకలవ్యుడి భవన నిర్మాణాన్ని పూర్తి చేయని దారుణ పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఏకలవ్య భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి కోసం ఎరుకల సాధికారత పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని, ఆ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. పలు సందర్భాల్లో తాను శాసన మండలిలో ఈ అంశాన్ని లేవనెత్తానని, అయినా కూడా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమని స్పష్టం చేశారు. 50 వేల ఎరుకల కుటుంబాలకు రూ 60 కోట్ల మేర లబ్ది చేకూర్చే ఈ పథకాన్ని మరింత మెరుగుపరిచి ప్రభుత్వం యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎరుకల సామాజిక వర్గ రాజకీయ అభివృద్ధి కోసం కూడా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల సామాజిక వర్గానికి అన్ని పార్టీలు సముచిత అవకాశాలు కల్పించాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తే అప్పటి గవర్నర్ అడ్డుకున్నారని అన్నారు. ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాలపై ఎంతలా అణిచివేత ఉందో చెప్పడానికి ఏకలవ్యుడి జీవితమే ఒక ఉదాహరణ అన్నారు. చరిత్రలో నిలబడిపోయే త్యాగం చేసిన ఏకలవ్యుడు అందరికీ స్ఫూర్తి ప్రధాత అన్నారు. ఆయన సమాజానికి మంచి మార్గం చూపించే ప్రయత్నం చేసి ఆరాధ్య దైవమయ్యారని కొనియాడారు. బహుజనలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్న ఉద్యమంలో తాను పాల్పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏకలవ్యుడి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయించుకునే ప్రయత్నం చేద్దామని స్పష్టం చేశారు.



కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు రూప్ సింగ్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు లోకిని రాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, జియాగూడ సబ్జీమండిలోని గోల్కొండ శ్రీ జగదాంబకి ఎల్లమ్మ ఆలయ 51వ వార్షికోత్సవం, బోనాల పండగ ఉత్సవాల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో గంగపుత్ర సంఘం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ కవిత పూజలు నిర్వహించారు.

# రైతుకు భరోసా ఎక్కడ?

### పంటలకు అప్పులు తీసుకున్న రైతులకు వడ్డీ మోత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వానాకాలం పంటల సాగు మొదలు కావడంతో పంట రుణాలను పునరుద్ధరించుకోవడానికి అన్నదాతలు బ్యాంకుల బాట పడుతున్నారు. మరోవైపు రుణాలకు పావలా వడ్డీని వర్తింప చేసే రాయితీ ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేయలేదు. దీంతో వడ్డీ వసూలు చేస్తుండటంతో జగిత్యాల జిల్లా రైతులపై ప్రతీ సంవత్సరం రూ.115 కోట్ల భారం పడుతోంది.

అన్నదాతలు బ్యాంకు నుంచి పంట రుణం తీసుకున్న రోజు నుంచి సంవత్సరంలోపు వడ్డీ సహా పూర్తిగా చెల్లిస్తే రూ.లక్ష వరకు సున్నా వడ్డీ రూ. లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకు పావలా వడ్డీ వర్తింపజేస్తారు.

వ్యవసాయ రుణాలకు బ్యాంకులు 7 శాతం వడ్డీ వసూలు చేస్తుండగా ఇందులో 3 శాతం కేంద్ర ప్రభుత్వం, 4 శాతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. కేంద్రం 3 శాతం వడ్డీ రాయితీని సక్రమంగా అందిస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం లేదు. దీంతో బ్యాంకులు, సహకార సంఘాలు రైతన్నల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వడ్డీ మాఫీ జీవో, నిధులు విడుదల చేయకపోవడంతో తాము వడ్డీ వసూలు చేస్తున్నట్లు బ్యాంకర్లు తెలిపారు.

అందని రీయింబర్స్మెంట్ :జగిత్యాల జిల్లాలో 1.92 లక్షల మంది రైతులు వానాకాలం, యాసంగి సీజన్లలో రూ.2,458 కోట్ల పంట రుణాలను, రూ.795 కోట్ల వరకు సాగు అనుబంధ రుణాలను తీసుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4 శాతం వడ్డీని ముందుగా ఇవ్వకున్నా తదుపరి బ్యాంకులకు రీయింబర్స్మెంటుగానైనా ఇవ్వాల్సి ఉండగా కొన్ని సంవత్సరాలుగా అమలుకు నోచుకోవడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడంతో భారం తమపై పడుతుందని బ్యాంకర్లు అన్నదాతల నుంచి అసలుతో పాటు వడ్డీని వసూలు చేస్తున్నారు. వడ్డీ వసూలుతో జిల్లా అన్నదాతలపై ప్రతీ సంవత్సరం రూ.115 కోట్ల అదనపు భారం పడుతోంది.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని మొక్కులు

● మతసామరస్యానికి ప్రతీక మొహరం పండుగ ● ఈ దేశంలో మత ప్రాతిపాదికన కాకుండా సమసమాజ స్థాపన ● ధ్యేయంగా పరిపాలన జరగాలి ● బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామంలో జరుగుతున్న మొహరం వేడుకల్లో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ హాజరైనారు, గ్రామంలోని చాంద్ సాబ్ మసీదు వద్ద పీరులను దర్శించుకున్నారు, ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని, శాంతి సమాధానాలు పరిఢవిల్లాలని కోరుకున్నారు. కుల మతాలకు అతీతంగా జరిగే మొహరం వేడుక భారతదేశ లౌకికత్వాన్ని సౌభ్రాతిత్వాన్ని మతసామరస్యాన్ని సజీవ సాక్ష్యంగా ప్రజలు స్వచ్ఛందంగా జరుపుకునే పండుగని అన్నారు, ఈ దేశంలో మత ప్రాతిపాదికన కాకుండా సమసమాజ స్థాపన కోసం పరిపాలన జరగాలని కోరారు, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక రాజకీయ విముక్తి కోసం ఈ రాష్ట్రంలో అసెంబ్లీ తీర్మానించిన 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలని దానికి ఉన్న అడ్డంకులు తొలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కదిరే కొమురయ్య గౌడ్, రెండ్ల సాంబశివలు, చిట్టిబాబు, రాకేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం విద్వేషాలని రెచ్చగొడుతోంది..

తెలంగాణబ్యూరో ప్రతినిధి : తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు.. తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచంద్రరావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని ఆరోపించారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. అలాంటి మీరు మా సీఎంకి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గురువింద సామేతను గుర్తు చేసే విధం గా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ సెటైర్లు గుప్పించారు.

**మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారు: హనుమంత్ రావు**

11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్లో మీడియాతో హనుమంత్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభాకాంక్షలు తెలిపారు. మూడుసార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలసి.. బీసీలకు వేర్వేరుగా మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని గుర్తుచేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబీసీలను పైకి తీసుకురావడానికి కర్ణాటకలో ఈ నెల(జులై) 15వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తనకు ఆహ్వానం పంపారని గుర్తుచేశారు హనుమంత్ రావు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రైలకో చేస్తుందో అర్థం కావడం లేదని హనుమంత్ రావు విమర్శించారు. తాము 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే కవిత అప్పుడు రైల్ రోకో చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయవంతం అయిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారని అన్నారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పీసీసీ సమావేశంలో చెప్పారని హనుమంత్ రావు పేర్కొన్నారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- రైతులకు యూరియా కొరతపై కేంద్రాన్ని కలవనున్న సీఎం
- మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులపై చర్చలు
- రేషన్ కార్డుల పంపిణీ సభకు రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం



తెలంగాణబ్యూరో ప్రతినిధి : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జులై 7న మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు ఆయన రాజధానిలోనే ఉండనున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ అధిష్ఠానం మరియు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా యూరియా ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్, కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలవనున్నారని సమాచారం. రాష్ట్రానికి కావలసిన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలంటూ విజ్ఞప్తి చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, హైదరాబాద్ మెట్రో రైల్వే రెండో దశ విస్తరణకు సంబంధించిన డీపీఆర్, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ఉత్తర మరియు దక్షిణ భాగాలపై కేంద్ర స్థాయి చర్చలు జరుగనున్నాయి. ఈ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మద్దతు తీసుకోవడమే లక్ష్యంగా సీఎంలు కేంద్ర మంత్రులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఇక రేషన్ కార్డుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అర్హులైన వారికి కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తోంది. జులై 14న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించే యోచనలో ఉన్నట్లు సమాచారం. క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు, పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలపై కూడా కాంగ్రెస్ అధిష్ఠానంతో ముఖ్యమంత్రి చర్చించనున్నారని సమాచారం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం ఇదే 47వసారి కావడం గమనార్హం.

## జిల్లా కాంగ్రెస్ నేతల వర్గ పోరుపై

# అధిష్టానం దృష్టి..

### గాంధీభవన్‌కు రావాలని పిలుపు..

- కాంగ్రెస్ నేతల వర్గ పోరుపై దృష్టి సారించిన అధిష్టానం
- క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ నుంచి జిల్లా నేతలకు పిలుపు

తెలంగాణబ్యూరో ప్రతినిధి : వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల పంచాయతీపై క్రమశిక్షణ కమిటీ దృష్టి సారించింది.. కొండ దంపతులకు ఎమ్మెల్యేలకు మధ్య ఏర్పడిన వర్గ విభేదాలతో రెండు వర్గాలు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చర్యలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రేవు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు గాంధీ భవనకు వచ్చి కలవాలంటూ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కోరారు.. క్రమశిక్షణ కమిటీ సూచనల మేరకు రేవు హైదరాబాద్ వెళుతున్న వరంగల్ జిల్లా నేతలు తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ నే ప్రతిపాదించబోతున్నారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ధీమ వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఓరుగల్లు కాంగ్రెస్లో అంతర్గత





పోరు ఇప్పుడు వీధి కెక్కింది. వాళ్ళంతా.. క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదులు చేసుకున్నారు. కమిటీ ముందుకు వచ్చారు. వివరణలు ఇచ్చుకున్నారు గానీ.. సీన్లో మాత్రం మార్పు లేదు. దేని దారి దానిదే అన్నట్టుగా ఉంది వ్యవహారం. జిల్లా శాసనసభ్యులందరిమీద రాసిన ఆరు పేజీల లేఖలో ప్రస్తావించిన అంశాలన్నీ బయటకు రావడంతో అగ్గికి ఆజ్యం పోసినట్టయింది. కొండా మురళి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన మరుసటి రోజే ఆయన వ్యతిరేకవర్గం అంతా ఓరుగల్లులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీకి డెడ్ లైన్ పెట్టింది. జులై 5 లోపు మురళి మీద చర్యలు తీసుకోవాలని అల్టిమేటం ఇచ్చింది. దీంతో వ్యవహారం మరింత సీరియస్గా మారిపోయింది. అయితే కాంగ్రెస్ నాయకత్వం అలాంటి చర్యలకు సిద్ధంగా ఉందా..? సొంత పార్టీ నేతలే కొండా ఫ్యామిలీ కావాలామేం కావాలో తేల్చుకోండని పెట్టిన గడువును రాష్ట్ర నాయకత్వం సీరియస్గా తీసుకుంటుందా అన్నది ఇప్పుడు ఇంట్రస్టింగ్ పాయింట్. ఈ క్రమంలో అధిష్టానం ఏం చేయబోతోందా అని కూడా ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయవర్గాలు.

## డిప్లొమోను ఇంటర్‌తో సమానంగా

# పరిగణించాలి : హైకోర్టు





తెలంగాణబ్యూరో ప్రతినిధి : స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులను ఇంటర్ అర్హతగా నిర్ణయించిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని ఆదేశించింది. ఇంటర్ అర్హతగా ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లొమో కోర్సు (డీఈఈసెట్–2025) చేసేందుకు అనుమతించడం లేదంటూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్కు చెందిన హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2001లో జారీచేసిన జీవో 112 ప్రకారం పాలిటెక్నిక్ డిప్లొమోను ఇంటర్కు సమానంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఏకీభవించిన హైకోర్టు ఆయనను కౌన్సెలింగ్కు అనుమతించి, అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది.

పట్టాభూముల్లో కాల్వలు నిర్మిస్తే పరిహారమివ్వాలి : హైకోర్టు స్పష్టీకరణ

ప్రైవేటు పట్టా భూముల్లో ప్రధాన, పిల్ల కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం నిర్దేశిస్తున్న నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ చేపట్టి, రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేసుకోవాలని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పరిధిలో చేపడుతున్న కాలువల పనులకు సంబంధించి దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్ సీవీ భాస్కరెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల భూముల్లో కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేపట్టి పరిహారం ఇవ్వాలని పేర్కొంది.

## నారా లోకేష్‌ను రహస్యంగా కలిసిన కేటీఆర్..

### కాంగ్రెస్ సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్ పై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. కేటీఆర్.. ఇటీవల పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్న నేతల్ని కలిశారని పీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. తాము బనకచర్ల కోసం కొట్లాడుతుంటే.. కేటీఆర్ నారా లోకేష్తో రహస్య మంతనాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్.. నారా లోకేష్ను రెండు సార్లు కలిశారని ఆరోపించారు.. ఎందుకు కలిశావు చెప్పు కేటీఆర్ అంటూ ప్రశ్నించారు. లోకేష్ తో సీక్రెట్ మీటింగ్ ఎందుకు..? అని నిలదీశారు. కేటీఆర్ స్పందించాలని.. తప్పు అని బుకాయిస్తే వివరాలు అన్నీ బయటా పెడతానన్నారు.

# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్ల మంజూరు
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు
- అక్రమ ఇసుక రవాణా, మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు
- చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులు
- రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్. సి. సి. ఎల్.) 2024- 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్కెట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## గణాంకాలు లేకుండా

## 42% బీసీ రిజర్వేషన్ బిల్లు ఎలా సాధ్యం





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఆ హామీ ఇంకా అమలు కాకముందే స్థానిక సంస్థల ఎన్నికలను జరిపే ప్రయత్నం చేయడం బీసీలకు మోసం చేసినట్లే అవుతుంది అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేసిన తీరు ఎన్నికలు అవసరం, కానీ హామీ అమలయ్యే వరకు ఆలస్యం చేయాలి. కోర్టుల అనుమతి ఆధారంగా మహారాష్ట్ర, తమిళనాడు మాదిరిగా రాజ్యాంగ, న్యాయ ప్రమాణాలను పాటిస్తూ ముందుకెళ్లాలి అని పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ ప్రతినిధుల మహాసభ ఖైరతాబాద్ మోడ్రన్ ఫంక్షన్ హాల్లో ఘనంగాఈ మహాసభ బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్ అధ్యక్షతన జరిగింది. బీసీ నేతలు వినోద్ యాదవ్, వెంకటేశ్ గౌడ్, రుక్మిణి, రేణుక తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. వకుళాభరణం సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సభలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వి. ప్రకాష్, బీజేపీ అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. తల్లోజు ఆచారి వ్యాఖ్య: న్యాయబద్ధంగా గణాంకాలు బలంగా లేకుండా రిజర్వేషన్లు అమలు చేయడం అన్యాయమే అని స్పష్టం చేశారు. వి. ప్రకాష్ అభిప్రాయం: ప్రజాస్వామ్య పద్ధతులు పాటించి, కమిటీల నివేదికలు బయట పెట్టాలి అని అన్నారు. బండారు విజయలక్ష్మి వ్యాఖ్యానిస్తూ: రాష్ట్ర పరిధిలో పరిష్కరించవలసిన అంశాలను పక్కనపెట్టి కేంద్రంపై విమర్శలు చేయడం సబబు కాదు అని అన్నారు. ప్రధాన డిమాండ్లు, విమర్శలు, సూచనలు డా. వకుళాభరణం ప్రసంగంలోని ముఖ్యాంశాలు రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష ప్రతినిధి బృందం పంపాలి ఇప్పటికీ రాష్ట్రపతి ఆమోదం పొందని బిల్లుల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా వ్యవహరించలేదని పేర్కొన్నారు. అఖిలపక్ష నాయకులతో కలసి వెంటనే రాష్ట్రపతిని కలవాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, మహారాష్ట్ర ఉదాహరణలతో మరింత గడువు కోరాలి:హైకోర్టు ఇచ్చిన గడువును ఎన్నికల షెడ్యూలుగా కాకుండా, కోర్టులో లార్జర్ బెంచ్ను ఆశ్రయించి మరింత సమయం కోరాలని సూచించారు. డేటా బహిర్గతం చేయాలి నిర్వహించినప్పటికీ, పూర్తిస్థాయి డేటాను ఇప్పటికీ బహిర్గతం చేయలేదు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ నివేదికలు కులాల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కమిషన్ పట్టణ గణాంకాల నివేదిక కూడా విడుదల చేయాలి.. 49 ప్రకారం కమిషన్ గ్రామీణ స్థానిక సంస్థలపై మాత్రమే నివేదిక ఇచ్చిందని, పట్టణ గణాంకాలపై ఇంకా నివేదిక లేదు. అయినా బిల్లులో రెండింటినీ కలిపి 42% రిజర్వేషన్ ప్రకటించడం సుప్రీంకోర్టు –కు విరుద్ధమని వ్యాఖ్యానించారు. బిల్లులు పంపినా ఆమోదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు బిల్లులను రాష్ట్రపతికి పంపిన తర్వాత రాష్ట్రం నుండి ప్రయోజనంగా తగిన చర్యలు జరగలేదు. రాష్ట్రపతి ఆమోదం రాకుండా బిల్లులను మోడల్గా పేర్కొనడం హాస్యాస్పదం అని అన్నారు. సర్వే శాస్త్రీయమైతే రాష్ట్రపతి ఇప్పటిదాకా ఎందుకు ఆమోదించలేదు? అని ప్రశ్నించారు. తమిళనాడు మోడల్ను తెలంగాణ పాటించలేకపోయింది: తమిళనాడు 69% రిజర్వేషన్లకు నైన్త్ షెడ్యూల్లో ఆర్టికల్ 31బి ద్వారా రక్షణ పొందింది. తెలంగాణ మాత్రం ఆ మార్గాన్ని అనుసరించకపోవడాన్ని రాజ్యాంగ ప్రమాణాల పట్ల నిర్లక్ష్యంగా పేర్కొన్నారు.ముగింపు వ్యాఖ్యలో డా. వకుళాభరణం అన్నారు ప్రజాస్వామ్యంలో హామీలు అమలుకాకుండా ఎన్నికలు జరిపితే, అది మోసమే. ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయబద్ధంగా ముందుకు వచ్చినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంది.

# సిగాచి ప్రమాద ఘటనపై ఎన్ హెచ్ ఆర్‌సికి ఫిర్యాదు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా శివాజీ ప్రమాద ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) కి ఫిర్యాదు చేశారు.

సంగారెడ్డి జిల్లాలోని ఐడియా పాశమైలారంలో గల సిగాచి పరిశ్రమలో భారీ ప్రమాదం జరిగి 40 మందికి పైగా కార్మికులు మృతి చెందారని, కొందరు కనిపించకుండా పోయారని, మరికొందరు తీవ్ర గాయాల గుర్తై చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎన్ హెచ్ ఆర్ సి కి ఇచ్చిన ఫిర్యాదులో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ మెషిన్ కోఆర్డినేటర్ వుంజాల వెంకటేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్, రామ్ సింగ్, శశిభూషణ్ కుమార్, లాగ్నజిత్ లతోపాటు ఇతరులు మరణించగా వారి కుటుంబ సభ్యులు అనాధలుగా మిగిలిపోయారని అన్నారు. ప్రమాదానికి స్ప్రే డ్రైయర్ యూనిట్లో 399సి కు పైగా వేడి పెరగడం వల్ల పెద్దపెద్ద డస్ట్ ఎక్స్ప్లోషన్. భద్రతా పరికరాలు, అలారాలు పని చేయలేదు.

భద్రతా ఆడిట్లు నిర్లక్ష్యం లేదా కపటంగా జరిగాయి. మిగిలిన కార్మికులకు తగిన శిక్షణ లేదా రక్షణ సామగ్రి లేని స్థితి. పరిశ్రమ పరిశీలకులు నియంత్రణ సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయనీ ఎన్ హెచ్ ఆర్ సి కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

వాస్తవంగా పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది ఆర్టికల్ 21 ప్రధాన హక్కు ఉల్లంఘన ఆర్టికల్ శ్రమ దోపిడి పై రక్షణ, సురక్షిత పని స్థలాల హక్కు లాంటి విషయాలను సిగాచి పరిశ్రమ యాజమాన్యం ఉల్లంఘించిందని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఎన్ హెచ్ ఆర్ సి స్వతంత్ర దర్యాప్తు చేయాలని కోరారు..

అదేవిధంగా ఫ్యాక్టరీ యజమానులను ఐపిసి సెక్షన్ 304, 338 క్రింద శిక్షించాలి, బాధిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, భవిష్యత్తో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉద్యోగ భద్రతా వునఃపరిశీలన చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి కి విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సంపద సృష్టించాలి

- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్
- కొత్త జిల్లాలకు తహసిల్దార్ ఇతర ఆఫీసులకు అదనపు పోస్ట్‌లు సృష్టించాలని ముఖ్య మంత్రికి లేఖ...



తెలంగాణబ్యూరో ప్రతినిధి : సంపద సృష్టించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. 2017కొత్త జిల్లాల్లో తహసిల్దార్ ఆఫీసులు మున్సిపల్ ఆఫీస్ లు పోలీస్ స్టేషన్ లు గ్రామా పంచాయతిలు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ వీటికి అవసరమైన అదనపు పోస్టులు సృష్టించలేదు కొనసాగుతున్న ఉద్యోగులతోనే ఇందార్థులుగా ఇచ్చి కొనసాగిస్తునారు వెంటనే కావాల్సిన అదనపు పోస్టులను తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ బ్యూరో ప్రతినిధి మంజూరు చేసి బర్తి చేయాలనీ ఆర్.కృష్ణయ్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి లేక రాశారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్–1 50 శాతం, గ్రూప్–2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్–1,2,3,,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లేక్కించి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికి అన్ని శాఖలలో అడ్ హక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు.ఒకే దఫా గ్రూప్ 1-2-3-4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతారు. అన్ని రకాల 6–7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 5–6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది. పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ ఎస్టీ/బీసీ/ మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృధా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుచిస్తున్నాము. కొత్త తరాన్ని – యువతరాన్ని డైరెక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి–యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు.

## కాలుష్యపు పొరల మధ్యలో..!!

ఎప్పుడైనా ఆలోచించావా
మట్టి రేణువుల మధ్యలో వున్నావని
ఏ రోజైనా మననం చేసుకున్నావా
ఏదారి నగరంలో జీవిస్తున్నావని
ఏ పొద్దైనా మనసులో అనుకున్నావా
ప్లాస్టిక్ పేపర్ చుట్టుకుని నిద్రిస్తున్నావని
ఏ సమయమైనా క్షణం ఆగి చూసావా
పొగ గొట్టాలకు వేగం పెంచుతున్నావని
ఏ క్షణమైనా యోచన చేసావా
కాలుష్యాన్ని కౌగిలించుకుంటున్నావని
ఏ ఒక్కసారైనా తల పైకెత్తి చూసావా
చిల్లులు పడిన జల్లెడ పొర కింద వున్నావని
ఏ మనిషినైనా తట్టి లేపావా
ధూళి నిండిన స్థలాన్ని బాగు చేసుకోమని
ఏ దినమైనా అంగలార్చుకున్నావా
చేతులారా గాలిని కలుషితం చేసామని
ఏనాడైనా కనుగొన్నావా
ప్లాస్టిక్ పేపర్ లో భోంచేస్తున్నావని
ఒక పర్యాయమైనా గుర్తు చేసుకున్నావా
చెట్టు లేని నేల కన్నీటికి కారణం మనమేనని
ఒక్క గడియైనా గమనించగలిగావా
అంతరిస్తున్న అరణ్యానికి సాక్ష్యం
మనమేననిఒక్క రాత్రైనా కలగన్నావా
పర్యావరణానికి రక్షణ కరువైపోయిందని
ఒక్క అడుగైనా ముందుకు కదిపినావా
అవగాహన కల్పించే పాఠం నేర్పుదామని
ఒక్క మనిషికైనా బోధన చేసావా
గొడ్డలి పెట్టుకు వృక్షం ఆయువు తీస్తే
స్వచ్ఛమైన ఆక్సిజన్ అందక
మనం కూడా అకాల మరణం
పొందుతామని
ఒక్క విద్యార్థికైనా హితబోధ చేసావా
ప్లాస్టిక్ పేపరు వాడకంతో
ఆరోగ్యం ప్రమాదపు అంచుకెళ్తుందని
ఒక్కమారైనా వెనక్కి తిరిగి చూసుకున్నావా
కాలుష్యంలో కాలు కదుపుతున్నామని
ఒక్కసారైనా విలాసాన్ని పక్కకు నెట్టి
వ్యసనాలను అవతల తోచి
నిద్రావస్థను తట్టి లేపి ఆలోచించావా
వ్యర్థ పదార్థాల మధ్యలో జీవిస్తూ
రబ్బరు పూలతో ఇళ్లు అలంకరించుకుంటూ
కవరు చుట్టిన ఆహారాన్ని మెక్కుతున్నామని
పొగతో గాలిని కలుషితం చేస్తున్నామని
ఒక్కతూరైనా ఆలోచించుకున్నావా
వాతావరణ స్వచ్ఛతకు భంగం తలపెడితే
భూమిపై చావాళ్ళు జీవించలేమని
మనుగడ సాగించలేమని
ఓ మనిషీ ఒక్కసారి ఆలోచించు
కాలుష్యపు పొరల మధ్యలో వున్నావు

– నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

## చిప్స్ ప్యాకెట్



పొట్టనిండా విషవాయువులు నింపుకొని
రంగు రంగు ప్యాకెట్లతో
పిలుపిలుపులాడుతుంటది
కొట్టులో కొక్కానికి ఉరిస్తు ఊగుతుంటది
పావుకారు ప్యాకెట్తో గాలికి సది చేస్తూ
కొను కొను మని కన్ను గీటుతుంటది
కొంచెం చేరెడు ముందే కొనిపిస్తానంటది
ఒంటినిండా ఉప్పు నింపుకొని
పంటికిందకి రానంటూ
సరసమాడుతుంటది
నవ్వు రుచుల మసాలా నషాలానికంటి
నాలుక మీద నాట్యమాడుతుంటది
రంగురీల్ డబ్బాలో వియ్యమొందుతుంటది
పప్పుండలు పల్లి పట్టీలకు పాతరేసి
బొంగు లడ్డును బొంద పెట్టింది
ఆరోగ్యానికి ఆసర్దెని ఆగం చేసి
అనారోగ్యానికి పాదులు తీసింది
ఉసుపోక ఊరించుకుంట తిన్నోనికి
ఉబకాయాన్ని కానుకగా ఇచ్చింది
హానికర ఆమ్లాలను అమ్మచే కొనిపించి
పసిడి బుగ్గల పసిబిడ్డలను తినిపిస్తుంటది
ఉదరకోశానికి శాపమై పీడిస్తుంటది.

డా.ఎడ్ల కల్లేశ్
9866765126

## ఓ మనిషీ ఒక్కసారి ఆలోచించు..!!

ఎప్పుడైనా ఆలోచించావా
మట్టి రేణువుల మధ్యలో వున్నావని
ఏ రోజైనా మననం చేసుకున్నావా
ఏదారి నగరంలో జీవిస్తున్నావని
ఏ పొద్దైనా మనసులో అనుకున్నావా
ప్లాస్టిక్ పేపర్ చుట్టుకుని నిద్రిస్తున్నావని
ఏ సమయమైనా క్షణం ఆగి చూసావా
పొగ గొట్టాలకు వేగం పెంచుతున్నావని
ఏ క్షణమైనా యోచన చేసావా
కాలుష్యాన్ని కౌగిలించుకుంటున్నావని
ఏ ఒక్కసారైనా తల పైకెత్తి చూసావా
చిల్లులు పడిన జల్లెడ పొర కింద వున్నావని
ఏ మనిషినైనా తట్టి లేపావా
ధూళి నిండిన స్థలాన్ని బాగు చేసుకోమని
ఏ దినమైనా అంగలార్చుకున్నావా
చేతులారా గాలిని కలుషితం చేసామని
ఏనాడైనా కనుగొన్నావా
ప్లాస్టిక్ పేపర్ లో భోంచేస్తున్నావని
ఒక పర్యాయమైనా గుర్తు చేసుకున్నావా
చెట్టు లేని నేల కన్నీటికి కారణం మనమేనని
ఒక్క గడియైనా గమనించగలిగావా
అంతరిస్తున్న అరణ్యానికి సాక్ష్యం మనమేనని
ఒక్క రాత్రైనా కలగన్నావా
పర్యావరణానికి రక్షణ కరువైపోయిందని
ఒక్క అడుగైనా ముందుకు కదిపినావా
అవగాహన కల్పించే పాఠం నేర్పుదామని
ఒక్క మనిషికైనా బోధన చేసావా
గొడ్డలి పెట్టుకు వృక్షం ఆయువు తీస్తే
స్వచ్ఛమైన ఆక్సిజన్ అందక
మనం కూడా అకాల మరణం పొందుతామని
ఒక్క విద్యార్థికైనా హితబోధ చేసావా
ప్లాస్టిక్ పేపరు వాడకంతో
ఆరోగ్యం ప్రమాదపు అంచుకెళ్తుందని
ఒక్కమారైనా వెనక్కి తిరిగి చూసుకున్నావా
కాలుష్యంలో కాలు కదుపుతున్నామని
ఒక్కసారైనా విలాసాన్ని పక్కకు నెట్టి
వ్యసనాలను అవతల తోచి
నిద్రావస్థను తట్టి లేపి ఆలోచించావా
వ్యర్థ పదార్థాల మధ్యలో జీవిస్తూ
రబ్బరు పూలతో ఇళ్లు అలంకరించుకుంటూ
కవరు చుట్టిన ఆహారాన్ని మెక్కుతున్నామని
పొగతో గాలిని కలుషితం చేస్తున్నామని
ఒక్కతూరైనా ఆలోచించుకున్నావా
వాతావరణ స్వచ్ఛతకు భంగం తలపెడితే
భూమిపై చావాళ్ళు జీవించలేమని
మనుగడ సాగించలేమని
ఓ మనిషీ ఒక్కసారి ఆలోచించు
కాలుష్యపు పొరల మధ్యలో వున్నావు

– నరెద్దుల రాజారెడ్డి
9666016636

## గ్రహణం పట్టిందని నిగ్రహం కోల్పోతే ఎలా



కలు, ఆలోచనలు
ఆకాశమంత
వెనక్కి పట్టి లాగే
పరిస్థితులు!
గట్టి ప్రయత్నాలు
వెనుకడుగు వేయని
వ్యక్తిత్వం
పట్టు వదలని
తత్వం!
ఒక వైపు
అడుగు అడుగున
అవరోధాలు
మరొకవైపు
సరిపోయేంత సంకల్పం!
అనుకూలతలపై
అనుకూలత గెలిచేనా?!
గ్రహణం పట్టిందని
నిగ్రహం కోల్పోతే
ఎలా?తడబడక అడుగు
ముందుకు వేయడమే
ధైర్యం వీడక
స్థైర్యంతో సాగిపోవడమే!
మలుపు మలుపు లో
గెలుపు దారి
కనిపిస్తుంది!

జగ్గయ్య.జి
9849525802



## అక్షర గీతం

ఆవేశం విప్లవ నినాదంగా ఉప్పొంగి,
గర్జనలో జ్వాలలు రగిలించే సంగీతం,
చైతన్య గుళికలు హృదయ స్పందనలో,
నిత్యం నను నడిపే జీవన రాగం.
శబ్ద శిల్పంలో ఝంకృత భావ తీరం,
నా అక్షరాలు నిరంతర ప్రవాహ సారథం.
నా అక్షరాలుప్రియ నేస్తాల సౌరభం,
చెలిమి చిరస్థాయి చేసే కల్పనా చిలకలు.
అంతరంగ లోతుల్లో శోధన సౌందర్యం,
కన్నీటి బిందువులు కావ్య గంధాల సుగంధం.

రాముకోలా 9849001201

# బలి చక్రవర్తి, వామనావతారం

## శ్రీ మహాభాగవత కథ-43





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

దేవాసుర యుద్ధంలో పరాజితుడైన బలి చక్రవర్తితో ఆయన గురువు శుక్రాచార్యుడు విశ్వజిత్ యాగాన్ని శాస్త్రోక్తంగా చేయించాడు. ఆ హోమగుండం నుండి విల్లు, బాణాలతో కూడిన స్వర్ణమయ రథం వెలువడింది. అలాగే బలి తాతగారైన ప్రహ్లాదుడు మనవడికి వాడిపోని తామరపూల మాలను, శుక్రాచార్యుడు మెరిసే శంఖాన్ని ఇచ్చారు. ఇవన్నీ లభించడంతో బలి చక్రవర్తి శత్రువుల మీద పగతీర్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఉత్సాహంతో, సేనలతో సహా అమరావతికి బయల్దేరాడు. స్వర్గాన్ని సమీపించాడు. అక్కడికి చేరిన బలి చక్రవర్తి ఆ నగరం కోటను చుట్టుముట్టడానికి సైన్యాలకు ఆజ్ఞ ఇచ్చాడు. మార్గాలన్నీ అరికట్టాడు. దేవేంద్రుడు వెంటనే కోటకు రక్షణ ఏర్పాటు చేశాడు. గురువైన బృహస్పతికి బలి చక్రవర్తి దండయాత్ర గురించి వివరించాడు. ఆ రాక్షసరాజుకు విప్రుల ఆశీర్వాద బలం వున్నదనీ, అతడిని ఇప్పుడు ఎదుర్కోవాలంటే శ్రీహరికి, ఈశ్వరుడికి తప్ప వేరే ఎవరికీ సాధ్యం కాదనీ, ప్రస్తుతానికి రాజ్యం వదిలి వెళ్లిపోవడమే సరైన మార్గమనీ బృహస్పతి ఇంద్రుడికి చెప్పాడు. ఆయన సూచన మేరకు దేవతలు స్వర్గాన్ని వదిలి అనుకూల ప్రదేశాలకు వెళ్లిపోయారు. బలి ముల్లోకాలనూ తన వశం చేసుకుని నిరాటంకంగా రాజ్య పాలన చేయసాగాడు. అతడి పాలన సుభిక్షంగా సాగింది. దేవతల తల్లి అదితికి తన కొడుకులు అమరావతిని వదిలి ఎక్కడో దాక్కోవడం బాధ కలిగించింది. మనస్సులో వ్యధ పడుతుంటే భర్త కశ్యపబ్రహ్మ కారణం అడిగాడు. తన చెల్లెలు దితి సంతానమైన రాక్షసులు అమరావతిని ఆక్రమించుకున్న సంగతి చెప్పి, దేవతలకు మేలు చెయ్యమని అడిగింది భర్తను. దేవతలను అమరావతికి రప్పించే ఉపాయం ఆలోచించమని ప్రార్థించింది. జ్ఞాన దృష్టితో జరగబోయే సంగతి తెలుసుకున్న కశ్యప ప్రజాపతి, శ్రీహరిని సేవించమని భార్యకు సలహా ఇచ్చాడు. భగవంతుడు సంతోషిస్తే ఆమె కోరికలన్నీ నెరవేరుతాయని అన్నాడు. ఆమెకు 'పయోభక్షణం' అనే వ్రతాన్ని ఉపదేశించాడు. దానికి పాటించాల్సిన నియమాలన్నీ చెప్పాడు. అదితి ఆయన చెప్పినట్లే పన్నెండు రోజులు శ్రీహరిని నియమానుసారంగా పూజించింది. నారాయణుడు అదితికి సాక్షాత్కరించాడు. ఆమె భక్తితో స్తోత్రం చేసింది. తన బాధ చెప్పుకుంది. అప్పుడు నారాయణుడు, తాను, ఆమె గర్భంలో తేజోమూర్తినై జన్మిస్తానని, పుత్రుడనై పుట్టి ఆమె ఒడిలో ఆడుకోవాలని కోరికగా వుందని అన్నాడు. దైత్యుల నుండి స్వర్గాన్ని హరించి ఇంద్రుడికి ఇస్తానని హామీ ఇచ్చాడు.

భగవంతుడు అన్న మాట ప్రకారం, ఒకనాడు కశ్యపుడిలో అచ్యుతుడి అంశ ప్రవేశించగా, దాన్ని అదితి గర్భంలో ప్రవేశపెట్టాడు ఆయన. గర్భాన్ని ధరించిన అదితి సంతోషించింది. క్రమేపీ ఆమె ప్రసవ సమయం దగ్గర పడింది. అదితి గర్భం నుండి వెలుపలికి రమ్మని, వచ్చి దేవతలను రక్షించమని, అక్కడికి వచ్చిన బ్రహ్మ నారాయణుడిని ప్రార్థించాడు. శ్రావణ శుద్ధ ద్వాదశినాడు శ్రవణ నక్షత్రంలో అభిజిత్తు లగ్నంలో శ్రీమహావిష్ణువు వామన రూపంలో, శంఖ-చక్ర-గద-కమలాలతో , నాలుగుచేతులతో, అదితికి జన్మించాడు. ఆయన పుట్టగానే లోకపాలకులందరూ సంతోషించారు. అనంతరం ఆయన తన దివ్యరూపాన్ని వదిలి, కపట బ్రహ్మచారి రూపంలో నిలిచాడు. అతడికి ఉపనయన కర్మకలాపాలు చేయించారు కశ్యపుడు. ఉపనయనాన్ని పూర్తి చేసుకున్న వామనుడికి బలిచక్రవర్తిని ఆశ్రయిస్తే లాభం కలుగుతుందని చెప్పారు కొందరు బ్రాహ్మణులు. తల్లి-తండ్రుల ఆశీర్వచనం తీసుకుని బలి చక్రవర్తి దగ్గరికి బయల్దేరాడు.

యాగాలు చేసిన బలి చక్రవర్తి యాగం చేస్తున్న ప్రదేశంలోని అశ్వమేధ వాటిక లోపలికి ప్రవేశించగానే ఆతడెవరని విస్మయంతో చూశారక్కడివారు. సభాస్థలిలో కలకలం చెలరేగింది. వామనుడు సభా ప్రాంగణమంతా కలియతిరిగి చూపరులను కలిసి వారితో వర్ణించడం, తర్కించడం చేశాడు. మెల్లగా బలి చక్రవర్తిని సమీపించాడు. పవిత్రమైన అక్షతలు కలిగున్న తన కుడి చేతిని చాచి, బలి చక్రవర్తికి జయమగు గాక అని దీవించి, అతడి ముందు నిలుచున్నాడు. చక్రవర్తి తన ఆసనం మీదనుండి లేచి, వామనుడి పాదాలు కడిగి తుడిచాడు. ఆ జలాలను తన తలమీద చల్లుకున్నాడు. వామనుడి వివరాలు అడిగి అతడికి ఏమికావాలని ప్రశ్నించాడు. తాను ఒకచోట వుండననీ, అన్ని ప్రదేశాలు తనవేననీ అంటూ, బలి చక్రవర్తి పూర్వీ కులను పొగిడాడు. దానం ఇవ్వాలని కోరికున్న బలి చక్రవర్తి తనకు మూడ డుగుల మేర భూమి ఇస్తే చాలని, దానితో తన కోరికలన్నీ తీరుతాయని చెప్పాడు. ఇంత చిన్న కోరికా? అని బలి చక్రవర్తి వ్యాఖ్యానించగా, తానడిగిన మూడు అడుగుల మేర కాదనకుండా ఇవ్వడమే తన పాలిటి బ్రహ్మాండం అని అన్నాడు వామనుడు.

మూడు అడుగులు వామనుడికి దానం ఇవ్వడానికి సిద్ధపడ్డ బలి చక్రవర్తిని గురువు శుక్రాచార్యుడు వారిస్తూ, అతడు మామూలు బ్రాహ్మణుడు కాదని, సాక్షాత్తు శ్రీహరి అని, దానం ఇవ్వడం వల్ల రాజుకు ఉపద్రవం వస్తుందని, మూడు పాదాలతో వామనుడు ముల్లోకాలు ఆక్రమిస్తాడని, ఆయన సమస్త సంపదలు పోతాయని అన్నాడు. మాట తప్పమంటాడిలా:

ఆ: వారిజాక్షులందు వైవాహికములందు, బ్రాణ విత్త మాన భంగమందు
జకిత గోకులాగ్ర జన్మ రక్షణమందు, బొంకవచ్చు నఘము వొంద దధిప

జవాబుగా బలి చక్రవర్తి:

***శా: కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిన్ బొందరే?***
***వారేరీ సిరి మూట గట్టుకొని పోవం జాలిరే? భూమిపై***
***బేర్కెనం గలదే? శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశఃకాముల్కె***
***యూరే కోర్కెలు? వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా!***

అని అంటూ, శ్రీమహావిష్ణువంతటి వాడు చేయి చాచి అడిగితే ఇవ్వకుండా వుంటానా? అని ఇలా చెప్పాడు.

***శా: ఆదిన్ శ్రీసతి కొప్పుపై, దనువుపై, నంసోత్తరీయంబుపై***
***బాదాబ్జంబులపై గపోల తటిపై బాలిండ్లపై నూత్న మ***
***ర్యాదం జెందు కరంబు గ్రిం దగుట మీదై నా కరంబుంట మేల్***
***గాదే రాజ్యము గీజ్యమున్ సతతమే? కాయంబు నాపాయమే?***

తనకెలాంటి దుర్గతి ప్రాప్తించినా సరే, తనన్న మాటకు తిరుగులేదన్నాడు బలి చక్రవర్తి. ఆడిన మాట తప్పనని స్పష్టం చేశాడు. తన మాట వినన౦దుకు 'పదభ్రష్టుడివి అవుతావు' అని గురువు శుక్రాచార్యుడు శపించాడు.

ఆ తరువాత, భర్త సంజ్ఞ మేరకు బలి చక్రవర్తి భార్య వింధ్యావళి, వామనుడు కాళ్లు కడగడానికి, బంగారుపాత్రలో జలం తెచ్చి భర్తకు అందించింది. వామనుడు రాజు కోరిక మేరకు తన కుడిపాదం ముందు పెట్టాడు. బలి చక్రవర్తి ఆ పాదాలను కడిగి, వామనుడిని పూజించి, ఆయనకు 'మూడు అడుగుల నేలను దానం చేస్తున్నాను' అని అంటూ, సకల లోకాలు ఆశ్చర్య పోతుంటే, నీటిని ధార పోశాడు. ఆ సమయంలో నీటి ధారను అడ్డుకోవడానికి ఈగ రూపంలో కలశ రంధ్రంలో చేరిన శుక్రచార్యుడి కన్ను వామనుడు పుల్లతో పొడిచేసరికి అతడు ఏకనేత్రుడయ్యాడు. భూదానం చేసిన బలి చక్రవర్తి ఉభయ లోకాలలోనూ కీర్తి సుకృతాలు పొందుతాడని దీవిస్తూ, తనకు మూడడుగులు ఇవ్వడమంటే ముల్లోకాలు ఇచ్చినట్లే అని అన్నాడు వామనుడు. దానాన్ని స్వీకరిస్తూ వామనుడు విశ్వరూపాన్ని పొందాడిలా:

**శా: ఇంతింతై, వటుడింతయై, మరియు దానింతై, నభోవీధి పై**
**నంతై, తోయదమండలాగ్రమున కల్లంతై, ప్రభారాశిపై**
**నంతై, చంద్రుని కంతయై, ధ్రువుని పైనంతై, మహర్వాటి పై**
**నంతై, సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై**

**మ: రవిబింబం బుపమింప బాత్రమగు ఛ్ఛత్రంబై, శిరోరత్నమై**
**శ్రవణాలంకృతమై గళాభరణమై సౌవర్ణ కేయూరమై**
**ఛవిమత్కంకణమై కటిస్థలి నుదుంచ ద్ఘంటయై నూపుర**
**ప్రవరంబై పదపీఠమై వటుడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్**

ఇలా విశ్వరూపాన్ని ధరించిన వామనుడు ఒక అడుగుతో భూమిని కొలిచాడు. ఇంకొక అడుగుతో స్వర్గాది లోకాలన్నిటినీ కప్పేశాడు. అప్పుడాయన రూపాన్ని చూసి బ్రహ్మాది దేవతలతో సహా బలి చక్రవర్తి కూడా స్తోత్రం చేశాడు. తన మూడవ అడుగు ఎక్కడ అని అడిగాడు బలి చక్రవర్తిని వామనుడు. ఆయన మూడవ పాదాన్ని శాశ్వతంగా తన శిరస్సుమీద పెట్టమని అన్నాడు బలి చక్రవర్తి. ఇలా ఆయన చెప్తున్న సమయంలో ప్రహ్లాదుడు అక్కడికి వచ్చాడు. తన మనుమడిని రక్షించమని అడిగాడు. అదే సమయంలోనే, బలి చక్రవర్తి భార్య వింధ్యావళి తనకు పతిబిక్ష పెట్టమని వామనుడిని ప్రార్థించింది. అప్పుడే బ్రహ్మ కూడా వచ్చి బలి మీద కరుణ చూపమని వామనుడిని కోరాడు. అప్పుడు వామనుడు బలి చక్రవర్తిని ప్రశంసిస్తూ, అతడు సావర్ణి మనువు కాలంలో దేవతలందరికీ దేవేంద్రుడు అవుతాడనీ, అతడి దానం బహు ప్రశంసనీయమనీ, అతడు సుతల లోకంలో వుండాలనీ, అతడిని ఎల్లప్పుడూ తానే స్వయంగా రక్షిస్తూ వుంటాననీ, అతడు కోరినప్పుడల్లా కనిపిస్తాననీ అన్నాడు. బంధ విముక్తుడైన బలి చక్రవర్తి హరికి నమస్కరించి, బ్రహ్మకు ప్రణామం చేసి సుతల లోకానికి తనవారితో కూడి వెళ్లాడు.

అప్పుడు నారాయణుడు మిగిలిపోయిన యాగాన్ని పూర్తి చేయాల్సిందిగా రాక్షస గురువు శుక్రాచార్యుడిని కోరాడు. ఆయన అలానే చేశాడు. దానంగా గ్రహించిన ముల్లోకాలను దేవేంద్రుడికి ఇచ్చాడు వామనుడు. వామనావతార కథ విన్నవారికీ, చదివినవారికీ అన్నీ శుభాలే!

***(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)***

## ఆనాటి" అరుగుబడి" బాలల కథలు



ఒకప్పుడు చదువుకోవడం అంటే పల్లెటూర్లలో అరుగుల మీద విద్యను అభ్యసించేవారు .వాటిని అరుగు బడి అని పిలిచేవారు .కానీ అరుగుబడి చదవంటే చాలామందికి చిన్నచూపు ఉండేది. కానీ అరుగు బడిలో చదువుకు న్నటువంటి విద్యార్థులు తెలుగులో పద్యాలు భావ యుక్తంగా, రాగయుక్తంగా పాడుతారు. లెక్కలు చేస్తారు .నీతి కథలు చక్కగా చెబుతారు. అరుగు బడిలో విద్యాబోధన చాలా చిత్ర విచిత్రంగా ఉంటుంది. యెందుకంటే నిర్దుష్టమైన సమయము టైం టేబుల్ సరిగా ఉండదు. అరుగు బడిని బాగా చదువుకున్నటువంటి వాళ్ళు వయసులో పెద్దవారు ఆరోగ్యం సహకరించక కుర్చీకే పరిమితమైన వారు తమ ఇంటి వద్దనే ఎత్తైన అరుగుల మీద కూర్చొని పిల్లలకు చదువును బోధించేటటువంటివారు . ఈ అరుగు బడి కి ప్రభుత్వ గుర్తింపు లేదు. కానీ చాలామంది తమ పిల్లల్ని మూడు, నాలుగు తరగతి వరకైనా ఈ బడిలో చదివించి సర్కార్ బడికి పంపించడం ఆనవాయితీ . అరుగు బడిలో విద్యార్థులకు శిక్షలు చాలా కఠినంగా ఉండేవి. కోదండం వేయించేవారు. బడికి రాని పిల్లలను వేరే పిల్లల్ని ఇంటికీ పంపించి మరి బడికి రప్పించేవారు రామాయణ ,భారత ,భాగవత కథలను ఎంతో ఆసక్తిగా చెప్పేవారు .ఆ కాలంలో గడియారాలు లేవు .నీడను చూసి సమయాన్ని అంచనా వేసి భోజన విరామానికి పంపేటటువంటి వారు. ఫీజు కూడా ఉ ఒడేది కాదు ఫీజు కు బదులుగా ధాన్యం, పశువులు ,మేకలు కుండలు కుర్చీలు తమ కుల వృత్తులను బట్టి పాఠాలు చెప్పే పంతులుకు తీసుకొచ్చి ఇచ్చేవారు .రాత్రిపూట కూడా పశువుల కాపరులు చదవలేని వారు కూడా రాత్రిపూట అరుగు బడి సార్ ఇంట్లో ఉండి చదువుకునేవారు. ఈ విధంగా పద్యాలతో ఆ ప్రాంతమంత మారుమోగేది .

అలాంటి అరుగుబడిని నడిపించిన రాములు సార్ అభినందనీయులు. చిన్నప్పటినుండి ఉండే అంగవైకల్యం ఉన్నటువంటి ఆయన రెండు చక్రాల బండిలో కూర్చుని తన ఇంటి వద్ద ఎత్తైన అరుగుల మీద విద్యార్థులకు పాఠాలు చెబుతూ అరుగుబడిని అర్థవంతంగా నడిపించేవారు. ఈ అరుగుబడి మీద చదువుకున్న విద్యార్థులు గొప్ప స్థితిలో ఉన్నారు. ఒకప్పుడు తాను కూడా అరుగు బడి మీద చదువుకున్నటువంటి జ్ఞాపకాలతో "అరుగు బడి" కథల సంకలనాన్ని తీసుకువచ్చారు రచయిత బైతి దుర్గయ్య గారు. వృత్తిరీత్యా హిందీ ఉపాధ్యాయులైన మాతృభాష మీద మమకారంతో కథలు రాయడంలో ఈయన సిద్ధహస్తులు. "అక్షర సేద్యం" ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది బాల కవులను తయారు చేయడం వివిధ రకాలైన కథల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు వీరి బాలసాహిత్య సేవకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు.

"అంజయ్య కొండ పొలం కథ"లో ఇచ్చిం ది తీసుకునే కుసంస్కారం తనకు లేదని, అంజయ్య తమ్ముల నిర్ణయాన్ని తిరస్కరించడం , గతాన్ని మరిచిపోయి కేవలం భవిష్యత్తు పైన దృష్టి సారించే లోకజ్ఞాని గంగమ్మ పాత్రల ద్వారా రచయిత చక్కటి సందేశాన్ని ఈ కథలో అందించారు. రచయిత కు అభినందనలు. మరో కథ "మాస్టారు బదిలీ".తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి హిందీ మాస్టారు బదిలీ అయితే పిల్లలు అడ్డు కోవడం, బాధపడడం ఆ మాస్టారు విద్యార్థులను ఎలా సముదాయించా డో ఈ కథలో రచయిత వివరించారు. నదిలోకి కొత్తనీరు వస్తుంది .పాత నీరు వెళుతుంది అలాగే ఉపాధ్యాయులు కూడా ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు వెళ్తారు. పిల్లలు కూడా ఆరో తరగతిలో వస్తారు. పదో తరగతిలో వెళ్తారు ఇది సహజం. ఈ మధ్యకాలంలో మనం చేసే మంచి పనులే మనకు తీపి గుర్తులు. ఆ జ్ఞాపకాలే మిగులుతాయి. క్రమశిక్షణ సత్ప్రవర్తన మన ఉన్నత జీవనానికి సోపానాలు .కాబట్టి మీరే కర్త కర్మ క్రియలు .ఉపాధ్యాయులు కేవలం మార్గదర్శకులు మాత్రమే .కాబట్టి నాలాంటి వారు ఎందరో మీకు ఎదురవుతుంటారు. కాబట్టి మీరు మీ లక్ష్యాన్ని సాధించడం పైన దృష్టి పెట్టాలని హిందీ మాస్టారు చక్కటి సందేశాత్మక అంశాన్ని రచయిత ఆద్యంతం చక్కగా ఆసక్తిగా వివరించారు.

రాజు యొక్క నిర్ణయాలు ప్రజలకు మేలు చేసేదిగా ఉండాలి. కానీ వారి నమ్మకాన్ని దెబ్బ తీసే విధంగా ఉండకూడదు .అని హిత బోధ " రాజు గర్వం బిరాజ్యం మాయం" అనే కథలో తెలియజేశారు చాలా బాగుంది . ఇతరుల సంపదలతో అస్సలు పోల్చుకోకూడదు అన్నదానితోటే తృప్తిగా చూస్తేనే గడపాలి వరల సొమ్ము తినాలి అనే దురాశ ఉండకూడదు అప్పుడే మనం ప్రశాంతంగా నిద్రపోతాం అనే చక్కటి ఆలోచనత్మకమైనటువంటి నీతిని "నిత్యసంతోషం" కథలో తెలుసుకుంటాం.

తొందరపాటుతో ఎటువంటి ఆలోచనలు చేయకుండా తీర్పులు చెప్పకూడదనే విషయాన్ని "దోషి ఎవరు నిర్దోషి ఎవరు" అనే కథలో తెలియజేశారు. దీపావళి అంటే బాణ సంచార కాల్చడం దీపాలు వెలిగించడం స్వీట్లు తినడం మాత్రమే కాదు తోటి వారికి సహాయపడి వారి మొహాల్లో వెలుగులు చూడాలి అనే విషయాన్ని "నిజమైన దీపావళి "కథలో తెలుసుకుంటాం.

"అరుగుబడి కథ"లో రాజు చాలా శ్రద్ధగా చదివేవాడు. రాజును చూసి మిగతా విద్యార్థులు ఎగ తాళి చేసే వారు .అయినా రాజు పట్టించుకోకుండా చదువు పైన శ్రద్ధ పెట్టి పరీక్షలు బాగా రాశాడు. అందరి దృష్టి ఆకర్షించారు ఎగతాళి చేసిన తోటి విద్యార్థులను మిత్రులుగా మార్చుకున్నారు.ఇలా ప్రతి కథ ఏదో ఒక సందేశాన్ని కలిగి ఉన్నది ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవాల్సిన అటువంటి కథల పుస్తకం అరుగుబడి . ఇందు లో మొత్తం కథల సంఖ్య 14 పేజీల సంఖ్య 40 పుస్తకము యొక్క ధర 60 రూపాయలు పుస్తకం ముఖచిత్రం అరుగు మీద ఉపాధ్యాయుడు పిల్లల పాఠాలు చెప్పే చిత్రం ఆకర్షణీయంగా ఉంది. ఇలాంటి కథల పుస్తకాలు మరెన్నో రచయిత బైతి దుర్గయ్య కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ అభినందనలు శుభాకాంక్షలు

పుస్తక ప్రతులకు: బైతి తార, రాముని పట్ల, సిద్ధిపేట జిల్లా , 9959007914
పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105

## మహిళల మనోభావాలకు అద్దం పట్టిన కథలు



'దారి తెలిసిన మేఘం' సంపుటిలోని కథలన్నీ చదివాక వీటిలో స్త్రీ ప్రధాన కథలెన్ని ఉన్నాయని లెక్కిస్తే ఇరువైలో పదమూడు కథలు అవే. పల్లెటూరి అమ్మాయి నుండి అధునాతన మహిళ దాకా, చాదస్తపు భార్య నుండి సాధించే మామూలు పడతి దాకా.. ఇలా ఎన్నెన్నో రకాల స్త్రీ పాత్రలు ఈ కథల్లో కనబడ్డాయి. చాలా పాత్రలు నిజాయితీ, స్త్రీవాద దృక్పథం, సాహసాలకు ప్రతీకల్లా ఉన్నాయి. 'దారి తెలిసిన మేఘం' కథలో రచయిత మత సామరస్యానికి, అభ్యుదయ ఆలోచనలకు ముడి పెట్టిన విధానం మెచ్చదగినది. విద్య , ఉత్తమ గుణం మనిషిని మతాల గీతలను దాటిస్తాయనే సందేశం ఈ కథలో ఉంది. ఉన్నత చదువుల కోసం ఢిల్లీ చేరిన హిందూ మహిళ, ముస్లిం యువకుడి మధ్య ఏర్పడ్డ బంధం ఎంత సున్నితమైందో, అంత దృఢమైంది. ఈ కథ రాయడానికి రచయిత కొంత సాహసమే చేశారనవచ్చు. ఎంగిలి కథనైతే ఎవరికివారు చదివి ఆస్వాదించవలసిందే కానీ వివరణకు అందదది. ముద్దుకు, స్త్రీ మనసుకు ఉన్న అమలిన బంధాన్ని రచయిత ఎంతో మృదువుగా చెప్పారు. కథ పూర్తయ్యాక ఆ చర్య తప్పా ఒప్పా అనే మీమాంసలో కొద్దిసేపు అలాగే ఉండిపోతాం. 'మరక మంచిదే' మరో స్త్రీవాద కథ. నెలసరి పీరియడ్స్ తో ఇబ్బంది పడే ఆడవారికి ఆ సమయంలో లేని పోని కండిషన్స్ పెట్టి సతాయించే సమాజాన్ని నిలదీసే కథ ఇది. ప్రధాన పాత్ర సుమ చేసే సాహసానికి మహిళాలోకం జేజేలు పలకాల్సిందే. పేదింటి ఇద్దరమ్మాయిలు పండుగకి ఇంటికొచ్చిన సందర్భంలో జరిగిన విస్మయ సంఘటనల సమ్మేళనం పండుగ కథ. బంధాలు– అనుబంధాలు, జానకి విముక్తి కథలు యాభై ఏళ్ల క్రిందటి సామాజిక పరిస్థితులను చూపుతాయి. ఈ రెండు కథల్లో పడుపు వృత్తియే జీవనాధారంగా బతికే కుటుంబాల్లో స్త్రీల వెతలను మనసుల్ని కదిలించేలా విప్పి చెప్పారు రచయిత. సెరిబ్రల్ పాల్సీ అనే మెదడు ఎదుగుదలకు అడ్డుపడే రుగ్మతతో పుట్టిన బిడ్డను నిర్లిప్తతతో వదిలేయక.. నిర్విరామ శ్రమ, పట్టుదలతో ఓ తల్లి పడ్డ ఆరాటమే 'రబ్బరుబొమ్మ' కథ. 'వరశాపం' సులోచన, సుందర్రాజుల అపురూప ప్రేమకావ్యం. సుందర్రాజు త్యాగం, పల్లె పడచు సులోచన ఔదార్యం మనసులో నిలిచిపోతుంది. 'సుమిత్ర' కూడా యువత గుండెల్ని తడిమే వింతైన ప్రేమ కథ. పెళ్లిళ్లు వేర్వేరుగా అయినా అంతిమంగా ప్రేమ ఎలా నిలిచిపోతుందో నిరూపించే కథ ఇది. 'ఎనిమిదో అడుగు' వర్తమాన కథ. ఆధునిక మహిళ జీవిత భాగస్వామిని ఎంచుకొనే తీరును సమర్థించే తల్లి, సర్దుకుపోయే తండ్రి మధ్య జరిగే సన్నివేశాలు కథను నడిపిస్తాయి. ఒక రచనపై అభిప్రాయం చెప్పేప్పుడు పాఠకుడి సామాజికత, ఆలోచనా సరళి, భావజాలం, జీవన నేపథ్యం తప్పకుండా ప్రభావితం చేస్తాయి. ఒక పాఠకుడిగా నాకు ఈ సంపుటిలో నచ్చిన అంశాలివి.

**వొల్లాల చిరంజీవి నరసయ్య, హైదరాబాద్**
**9440358811**

## జ్ఞాపకాల పుస్తకం హౌ ఐ బిల్ట్ ఇట్



ఇంజనీరింగ్ మరియు తయారీ రంగంలో అరవై సంవత్సరాలకు పైగా ఉన్న వారసత్వాన్ని వేడుక చేసు కుంటూ, మార్గదర్శక వ్యవస్థాపకులు, పరిశ్రమ నాయకులు అయిన శ్రీ మనోహర్ రావు వంగూరి, తన 85వ పుట్టిన రోజు సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన జ్ఞాపకాల పుస్తకం "హౌ ఐ బిల్ట్ ఇట్:సిక్స్ డికేడ్స్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ విజ్డమ్ అండ్ ఇన్నోవేషన్స్"ను ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో శ్రీ వంగూరి స్వాతంత్ర్యానంతర లో ప్రారంభమైన తన జీవిత ప్రయాణం నుండి, క్షేత్రస్థాయి నుంచి చేసిన ప్రారంభాలు మరియు అనేక మలుపుల ద్వారా, జైసార టూలింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపన వరకు తన ప్రయాణాన్ని వివరించారు. హై-ప్రెసిషన్ ఏరోస్పేస్ టూలింగ్లో ప్రపంచస్థాయిలో విశ్వసనీయ పేరుగా మారిన సంస్థ ఆవిర్భావం, ఎదుగుదలను చిత్రీకరించారు. "ఇది కేవలం వ్యాపార జ్ఞాపకం కంటే ఎక్కువ. ఇది నా జీవిత గమనం, మనం నిర్మించిన యంత్రాలను మాత్రమే కా కుండా, నా ప్రయాణాన్ని రూపొందించిన విలువలు, కష్ట నష్టా లు, నిర్ణయాలను తెలియజేస్తుంది. దేశంల కచ్చితత్వం, నాణ్యత, సమగ్రతలో అగ్రగామిగా ఉండగలదని కలలు కనే, నిర్మించే మరియు నమ్మే ప్రతి యువ మనస్సుతో ఈ కథ ప్రతిధ్వనిస్తుందని నేను ఆశిస్తు న్నాను" అని మనోహర్ రావు వంగూరి అన్నారు.

ఈ పుస్తకాన్ని సైయంట్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. "ఈ పుస్తకం జ్ఞాపకాల కంటే ఎక్కువ. ఇది ఇంజనీరింగ్, ఆవిష్కరణలు, తిరుగులేని విలువల ద్వారా జాతి నిర్మాణానికి ఒక బ్లూప్రింట్. మనోహర్ రావు వంగూరి అద్భుతమైన పట్టుదల మరియు దృక్పథం ప్రయాణం గత అరవై సంవత్సరాలుగా భారతదేశ తయారీ రంగ పరిణామాన్ని ప్రతిబింబిస్తుంది. 80ం సంవత్సరాల వయస్సులో, ఆయన మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. నిర్మించడానికి, ప్రతిబింబించడానికి లేదా తిరిగి ఇవ్వడానికి మీ వయస్సు ఎప్పటికీ పెద్దది కాదని ఆయన జీవితం మనకు గుర్తు చేస్తుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఈఎల్ఐసీఓ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ దాట్లబీ ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ శ్రీ గుణేశ్వర పుర్సర్లబీ జీఎస్కే కన్స్యూమర్ హెల్త్కేర్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్ ద్వారకానాథ్ పట్నం సహా అనేక మంది ప్రముఖ పరిశ్రమ నాయకులు హాజరయ్యారు.

## పుస్తకాల తోటలో (46)

**డా: అమ్మిన @ 77298 83223**



తెలుగు బాల సాహిత్యం నేటి ఆధునిక కాలంలో దినదిన ప్రవర్ధమానంగా వికసిస్తున్న విలువైన కాలం ఇది, తాము రాస్తూ పిల్లలతో రాయిస్తున్న బంగారు బాల సాహిత్య కాలమిది, దీనిలో శిఖరాయమానంగా నిలుస్తున్న శ్రీమంతులు బోధనా రంగానికి చెందిన అక్షర సైనికులు కావడం విశేషం! ఇందులో భాగంగానే నిజామాబాద్ కు చెందిన తెలుగు భాష అధ్యాపకులు చింతల శ్రీనివాస గుప్త చిన్నారులకు బాగా ఇష్టమైన గేయ ప్రక్రియలో "చిగురింతలు" అనే బాలగేయ సంపుటి వెలువరించారు, దీనిలోని నూరు గేయాలు విభిన్న వస్తువులతో ముడిబడి ఉండి బడి పిల్లను భలేగా అలరిస్తాయి, భాష పై పట్టుగల గుప్త అలతి అలతి పదాలతో చిన్నారులకు తెలియని అనేక విలువైన విషయాలు గేయాల రూపంలో అందించారు, ప్రాథమిక స్థాయి చిన్నారులకు అవసరమైన తెలియాల్సిన అంశాలను ఆధునికతకు ఏమాత్రం లోటు రానీయకుండా అందంగా గేయాలు అల్లడంలో రచయిత శతశాతం విజయుడయ్యారు. తెలుగు సాహితీ సేవకుల్లో ముఖ్యులైన వారి పేర్లు రచనలు చిన్నారులు తెలుసుకుని గుర్తు పెట్టుకునే రీతిగా "తెలుగు ఘనులు" గేయం రాసిన రచయితకు గల భాషాభిమానం స్థాయి ఏమిటో బాగా అర్థమవుతుంది, అలాగే "శతక కర్తలు" శీర్షికతో తెలుగు శతక కారుల కృషినంత కళ్ళకు కట్టారు, అలాగే కిచింత గింజల' తో లెక్కలు ఎలా నేర్చుకోవాలో తెలియాలి అంటే "చింతగింజలు" గేయం ఆశాంతం చదవాల్సిందే మరి."గురువు" అంటే కేవలం చదువు చెప్పేవారే కాదని చెబుతూ, వివిధ రకాల గురువుల గురించి చెబుతూ.. సంఘానికి భావి పౌరులు తరువులుగా ఎలా ఎదగాలో కూడా చక్కగా చెప్పారు,ఆదిలో అక్షరాలను అందించే "బలపం" గురించి వ్రాసిన బుల్లి గేయం చదివితే హౌరా!? అనిపిస్తూ ఐకమత్యం ఘనత చాటుతుంది, స్వీయ గొప్పదనం కోరుకోవడంలోనిసహజత్వాన్ని వివరిస్తూనే... ఏ ఇల్లుచూసినా/ నా ఇల్లే గొప్ప/ గొప్పలందరిలోన/ నా వారుయే గొప్ప/ నా వారికందరికి/ నేనంటే నే గొప్ప/....అంటూ సొంతతనంలోని హాయి గురించి ఎంతో అందంగా చెప్పారు.నేటి ఆధునిక బాలల సామ్రాజ్యానికి చేరువైన సెల్ఫోన్, బస్సు, ట్రాఫిక్ లైట్లు, స్విచ్, ఫ్రిజ్, క్యాలెండర్, క్రికెట్, తదితర అంశాలనే వస్తువులుగా చేసి అందమైన భాషతో ఆసక్తిదాయకమైన లయతో బహుచక్కని బాల గేయాలు రాయడంలో చింతల శ్రీనివాస గుప్త సంపూర్ణ సాధికారత సాదించారు, క్యాలెండర్ క్యాలెండర్,/ నీవే పెద్ద వండర్/ మేకుకు వేస్తే వేలాడే/ ఫ్యాను గాలితో పోరాడే/ నీవే పెద్ద ఫైటర్/...అంటూనే పాల లెక్కలు మొదలు ఫోన్ నంబర్ల దాకా దాచి పెట్టే రికార్డర్.. గా క్యాలెండర్ ను అభివర్ణిస్తూ దానిని టీచరుగా, నేచర్ గా, కూడా ఎలా ఆవిష్కరించారో..తెలుసుకోవాలి అంటే క్యాలెండర్ గేయం విధిగా చదవాలి. కొంటె చూపుతో సిగ్గు పుట్టుకొచ్చే మానసిక తీరును గేయ రచయిత అత్యద్భుతంగా చెప్పారు, పొరుగువారికి అందించటం లోని ఆనందాన్ని చిరుప్రాయం నుంచే పిల్లలకు అలవాటు చేయడం ద్వారా వారిలో సేవాగుణం పెరుగుతుందనే లక్ష్యంతో వ్రాసిన "అప్పాలు" గేయం నుంచి , ఢిల్లీకి రాజైన తల్లికి బిడ్డే అన్న ఆత్మీయత సత్యాన్ని చాటే "గాంధీ తాత" గేయం వరకు సాగిన ఈ 100 గేయాల ప్రస్థానంలో ప్రతి గేయం వండర్ ఫుల్ గానే ఉంది, గేయా నందాన్ని ఆస్వాదించే పిల్లలతో పాటు గేయాలు వ్రాయాలి అనుకునే బాల రచయితలు అందరూ విధిగా చదవాల్సిన విలువైన బాలగేయ సంపుటి ఈ "చిగురింతలు" అందించిన రచయిత నిండు అభినందనీయుడు.

## జూన్ 2025లో జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా 21% వృద్ధిని నమోదు

జూన్‌లో బలమైన అమ్మకాల పనితీరు జూన్ 2025లో జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా 5,829 యూనిట్లను విక్రయించింది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 21% వృద్ధిని నమోదు చేసింది ఈ పనితీరు భారత ఆటోమోటివ్ మార్కెట్లో బ్రాండ్ యొక్క స్థిరమైన ఊపును నొక్కి చెబుతుంది.

దిగువ దశలో లగ్జరీ లైనప్ కంపెనీ తన మొదటి లగ్జరీ వాహనం, ఎంజి ఎం 9 ప్రెసిడెన్షియల్ లిమోసిన్‌లిలిను భారతదేశంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలో, ఇది లిలిప్రపంచంలోని అత్యంత వేగవంతమైన ఎంజిగా పిలువబడే ఎంజి సైబర్‌స్టర్‌ను ప్రవేశపెడుతుంది. ఈ హై-ఎండ్ మోడల్‌లు కొత్త ప్రీమియం ఛానల్, ఎంజి సెలెక్ట్ ద్వారా విక్రయించబడతాయి. గ్లోబల్ స్ట్రెంత్‌తో జెవి జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా అనేది ఎస్ఏఐసీ మోటార్ (ఫార్చ్యూన్ 500 గ్లోబల్ ఆటోమోటివ్ దిగ్గజం) మరియు జెఎస్‌డబ్ల్యు గ్రూప్ (ప్రముఖ భారతీయ సమ్మేళనం) మధ్య జాయింట్ వెంచర్. 2023లో స్థాపించబడిన ఈ జెవి స్మార్ట్, స్థిరమైన మొబిలిటీపై దృష్టి పెడుతుంది, అధునాతన, భవిష్యత్ వాహనాలను భారతదేశానికి తీసుకురావడానికి, స్థానిక తయారీ మరియు ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడానికి ప్రణాళికలు వేస్తుంది.

ఎంజి వారసత్వం మరియు ఆవిష్కరణ




1924లో యుకెలో స్థాపించబడిన మోరిస్ గ్యారేజెస్ (ఎంజి) స్టైలిష్, పనితీరు-ఆధారిత వాహనాల వారసత్వాన్ని కలిగి ఉంది. భారతదేశంలో, ఎంజి హెక్టర్, జెడ్ ఎస్ ఈవీ, గ్లోస్టర్, ఆస్టర్, కామెట్ మరియు విండ్సర్ వంటి మొదటి-ఇన్-సెగ్మెంట్ ఆఫర్‌లతో ఆవిష్కరణలకు మార్గదర్శకంగా కొనసాగుతోంది, ఇవన్నీ గుజరాత్‌లోని దాని అత్యాధునిక హలోల్ ప్లాంట్ నుండి నిర్మించబడ్డాయి.

## ఎస్.సి.డి.ఎల్. కెరీర్ సెమినార్‌తో 25 సంవత్సరాలు జరుపుకుంది



సింబియోసిస్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఎస్.సి.డి.ఎల్.) తన 25వ వార్షికోత్సవాన్ని జూలై 5, 2025న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్‌మెంట్స్‌లో కెరీర్ గ్రోత్ సెమినార్‌తో జరుపుకుంది. ఈ కార్యక్రమంలో డేల్ కార్నెగీ లీడర్‌షిప్ మాస్టర్‌క్లాస్ జరిగింది, ఇది కార్నెగీ యొక్క కాలాతీత బోధనల నుండి ప్రేరణ పొందింది, భావోద్వేగ మేధస్సు, నమ్మకాన్ని పెంపొందించడం మరియు ప్రభావవంతమైన కమ్యూనికేషన్‌పై అంతర్దృష్టులను అందిస్తుంది. ఈ సెమినార్ విద్యార్థులు, నిపుణులు, హెచ్.ఆర్. నాయకులు మరియు పూర్వ విద్యార్థులను ఆకర్షించింది, విశిష్ట పూర్వ విద్యార్థులను సత్కరించడానికి అవార్డుల వేడుకను కూడా నిర్వహించింది.

విద్యార్థులు మరియు ఉద్యోగార్థుల కోసం వ్యక్తిగతీకరించిన కెరీర్ కౌన్సెలింగ్ సెషన్‌లతో పాటు పని భవిష్యత్తు, డిఇఐ మరియు డిజిటల్ పరివర్తన వంటి ఇతివృత్తాలను ప్రస్తావించే హెచ్.ఆర్. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ముఖ్యమైన ముఖ్యాంశాలు. ఎస్.సి.డి.ఎల్. నాయకత్వం ఏఐ-ఆధారిత డొమైన్‌లలోకి విస్తరించడానికి, కార్పొరేట్‌లతో సహకరించడానికి మరియు పరిశ్రమ ధోరణులకు సరిపోయేలా పాఠ్యాంశాలను పునరుద్ధరించడానికి ప్రణాళికలను ప్రకటించింది. ఈ కార్యక్రమం భారతదేశం అంతటా ఉచిత అభ్యాస అవకాశాల ద్వారా నిపుణులు మరియు విద్యార్థులను శక్తివంతం చేయడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా సిల్వర్ జూబ్లీ సిరీస్‌లో భాగం.

## వినీత్ చాట్రీ, పట్నాయక్ లీడ్ ఎంఎఫ్ఐఎన్ బోర్డు 2025



ఆర్‌బిఐ-నియంత్రిత మైక్రోఫైనాన్స్ సంస్థల కోసం భారతదేశంలోని ప్రముఖ స్వీయ-నియంత్రణ సంస్థ అయిన మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (ఎంఎఫ్ఐఎన్), జూలై 4, 2025న గుర్గావ్‌లో జరిగిన 16వ వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీ వినీత్ చాట్రీని చైర్‌పర్సన్‌గా మరియు శ్రీ దిబ్యజ్యోతి పట్నాయక్‌ను వైస్ చైర్‌పర్సన్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీ చట్రీ స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉండగా, శ్రీ పట్నాయక్ అన్నపూర్ణ మైక్రోఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. స్వతంత్ర డైరెక్టర్లు శ్రీమతి వీణా మాన్కర్ మరియు శ్రీ సౌరవ్ సిన్హాతో పాటు సూర్యోదయ్ ఎస్ఎఫ్‌బి, యాక్సిస్ బ్యాంక్ మరియు ఆది చిత్రగుప్త ఫైనాన్స్ నుండి కొత్త సభ్యులను కూడా బోర్డు చేర్చుకుంది.

ఈ రంగం కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటుండటంతో మరియు 80 మిలియన్లకు పైగా తక్కువ ఆదాయ మహిళలకు ఆర్థిక చేరికను మరింతగా పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎంఎఫ్ఐఎన్ సిఇఒ డాక్టర్ అలోక్ మిశ్రా కొత్త నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. అనుకూలమైన నియంత్రణ మరియు ఆర్థిక వాతావరణం మధ్య ప్రభావాన్ని విస్తరించడానికి రంగం యొక్క సంసిద్ధతను మిస్టర్ చట్రీ హైలైట్ చేశారు. శ్రీ పట్టనాయక్ సమ్మిళిత వృద్ధిని, ముఖ్యంగా మహిళలు మరియు వెనుకబడిన వర్గాలకు సాధికారతను నొక్కిచెప్పారు. పదవీ విరమణ చేసిన బోర్డు సభ్యుల విలువైన సహకారానికి ప్రశంసలు అందుకున్నారు.

## స్కోడా అర్ధ-సంవత్సరం ఇండియా రికార్డు స్థాయిలో అమ్మకాలు




స్కోడా ఆటో ఇండియా 2025 జనవరి నుండి జూన్ వరకు 36,194 యూనిట్లను విక్రయించి, 2024లో ఇదే కాలంలో 134% వృద్ధిని నమోదు చేసింది. ఈ విజయం భారతదేశంలో స్కోడా యొక్క 25వ వార్షికోత్సవం మరియు ప్రపంచవ్యాప్తంగా దాని 130వ వార్షికోత్సవంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది, ఇది దేశంలోని టాప్ 7 ఆటోమోటివ్ బ్రాండ్‌లలోకి ప్రవేశించింది. బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా ఈ విజయానికి స్కోడా ఉత్పత్తి శ్రేణికి, ముఖ్యంగా కొత్తగా ప్రారంభించబడిన కైలాక్ సబ్-4మీ ఎస్ యువి మరియు రెండవ తరం కోడియాక్, కుషాక్ మరియు స్లావియా సెడాన్ వంటి ప్రస్తుత మోడళ్లతో పాటు పెరుగుతున్న ప్రజాదరణకు కారణమని పేర్కొన్నారు.

2021లో 120 నుండి ప్రస్తుతం 295కి పెరిగిన కంపెనీ యొక్క విస్తరిస్తున్న టచ్‌పాయింట్ నెట్‌వర్క్, 2025 చివరి నాటికి 350కి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది, టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో దాని ఉనికిని పెంచుతుంది. స్కోడా క్లాస్-లీడింగ్ వారంటీలు, అనుకూలీకరించిన నిర్వహణ ప్యాకేజీలు మరియు ఉచిత ఒక సంవత్సరం స్కోడా సూపర్‌కేర్ నిర్వహణ ప్రణాళిక వంటి కస్టమర్-కేంద్రీకృత ప్రయోజనాలను కూడా అందిస్తుంది. సకాలంలో ఉత్పత్తి ఆవిష్కరణ మరియు మెరుగైన యాజమాన్య అనుభవంతో జతచేయబడిన ఈ కస్టమర్-ఫస్ట్ విధానం, పోటీతత్వ భారతీ-య ఆటోమోటివ్ మార్కెట్‌లో స్కోడా ఆటో ఇండియా స్థానాన్ని బలోపేతం చేస్తోంది.

## హెచ్‌సిఎల్‌టెక్, ఈక్వినోర్ వ్యూహాత్మక డిజిటల్ భాగస్వామ్యం

హెచ్‌సిఎల్‌టెక్ మరియు ఈక్వినోర్ ఈక్వినార్ యొక్క డిజిటల్ పరివర్తన ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి వారి దీర్ఘకాల ఐటి సహకారాన్ని విస్తరించాయి. పునరుద్ధరించబడిన భాగస్వామ్యం క్లౌడ్ మైగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ మెరుగుదల, నెట్‌వర్క్ పనితీరు మరియు ఆటోమేషన్-ఆధారిత కార్యాలయ మెరుగుదల వంటి వ్యూహాత్మక రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన వినియోగదారు అనుభవాలను అందించడానికి ఇది ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఎఆర్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను కూడా అన్వేషిస్తుంది. ఈ విస్తరణ ఈక్వినార్ యొక్క విస్తృత స్థిరత్వం మరియు కార్యాచరణ లక్ష్యాలతో ఐటి ఆవిష్కరణను సమలేఖనం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

గత దశాబ్దంలో, హెచ్‌సిఎల్‌టెక్ ఈక్వినార్ యొక్క ప్రపంచ ఐటి పరిణామంలో కీలక పాత్ర పోషించింది, నిర్వహించబడిన సేవల నుండి వ్యూహాత్మక డిజిటల్ భాగస్వామిగా మారుతుంది. ఇంధన రంగంలో ఆవిష్కరణ, సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని నడిపించడం యొక్క భాగస్వామ్య దృష్టిని ఈ సహకారం నొక్కి చెబుతుంది. పెరుగుతున్న సాంకేతికత-ఆధారిత ఇంధన ప్రకృతి దృశ్యంలో ఈక్వినార్ వ్యాపారం మరియు డిజిటల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఈ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను హెచ్‌సిఎల్‌టెక్ యొక్క ఎగ్జిక్యూటివ్ %వూ%, సందీప్ కుమార్ సక్సేనా నొక్కి చెప్పారు.

# అలెక్టా పినాకా సాస్ ప్లాట్‌ఫామ్ ఆవిష్కరణ

అలెక్టా సొల్యూషన్స్ హైదరాబాద్‌లో జరిగిన 'పినాకా స్టెల్లార్' ప్రీ-లాంచ్ ఈవెంట్‌లో తమ ప్రధాన ఏఐ ఆధారిత సాస్ ప్లాట్‌ఫామ్ 'పినాకా'ను ఆవిష్కరించింది. ఫీనిక్స్, అరిజోనాలో ప్రధాన కార్యాలయంతో 2016లో స్థాపితమైన ఈ కంపెనీ, యుఎస్ మరియు ఆసియాలో వేగంగా విస్తరిస్తోంది. పినాకా ద్వారా గ్లోబల్ వ్యాపారాలకు ఆధునిక డిజిటల్ పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

పినాకా అనేది ఇంటెలిజెంట్, ఏఐ ఆధారిత సాస్ ప్లాట్‌ఫామ్, ఇది ఈఆర్‌పీ, పీఓఎస్, ఫిన్‌టెక్ మరియు వ్యాపార మేధస్సు విధానాలను ఒకే దశలో సమన్వయం



చేస్తుంది. ఇది రిటైల్, హాస్పిటాలిటీ వంటి రంగాలలో వ్యాపార యజమానులకు సమగ్ర పరిష్కారాలను అందించేందుకు రూపొందించబడింది. రియల్-టైమ్ డేటా, మెరుగైన కార్యాచరణ సామర్థ్యం పైన దృష్టి పెట్టడం ఈ ప్లాట్‌ఫామ్ ప్రత్యేకత.

సీఈఓ శ్రావణ్ కుమార్ బెలే ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పినాకా ద్వారా మేము గ్లోబల్ వ్యాపారాల అవసరాలకు అనుగుణంగా అధునాతన, స్కేలబుల్ పరిష్కారాలను అందిస్తున్నాము," అన్నారు. భారతదేశంలో ఇప్పటికే %వి%1 మిలియన్ పెట్టుబడి పెట్టిన అలెక్టా, తదుపరి 3 సంవత్సరాల్లో మరో %వి%6 మిలియన్ పెట్టుబడి పెట్టాలని ప్రణాళిక వేసుకుంది.

ఈవెంట్‌లో 200 మందికి పైగా ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యక్ష డెమో, లీడర్‌షిప్ సెషన్లు, సంగీత కార్యక్రమాలతో ఈ కార్యక్రమం చక్కగా ముగిసింది. ఎపిఎసి విస్తరణ కోసం అఫ్లుయెన్స్ కన్సల్టింగ్‌తో భాగస్వామ్యం కూడా ప్రకటించబడింది.

# ఇన్వెస్కో కొత్త ఆర్బిట్రేజ్-లింక్డ్ ఫండ్‌ను ప్రారంభించింది

ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్కో ఇండియా ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్‌ను ప్రారంభించింది, ఇది జూలై 2 నుండి 16, 2025 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంటుంది. ఈ ఓపెన్-ఎండ్ పథకం యాక్టివ్‌గా నిర్వహించబడే డెట్-ఓరియెంటెడ్ మరియు ఈక్విటీ ఆర్బిట్రేజ్ పథకాలను మిళితం చేస్తుంది, ఇది దీర్ఘకాలిక పన్ను సామర్థ్యం యొక్క అదనపు ప్రయోజనంతో సాంప్రదాయ రుణ పెట్టుబడులకు స్మార్ట్ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.

ఈ ఫండ్ ఎఎఎ-రేటెడ్ బాండ్‌లు మరియు ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టే ఇన్వెస్కో ఇండియా కార్పొరేట్ బాండ్ ఫండ్ వంటి అధిక-నాణ్యత రుణ పథకాలకు సుమారు 60%-%65% కేటాయిస్తుంది. పూర్తిగా హెడ్జ్ ఈక్విటీ ఎక్స్‌పోజర్ ద్వారా నగదు మరియు ఉత్పన్నాల మార్కెట్ల మధ్య ధర అంతరాలను సంగ్రహించడానికి ఇన్వెస్కో ఇండియా ఆర్బిట్రేజ్ ఫండ్‌లో దాదాపు 35%-%40% పెట్టుబడి పెట్టబడుతుంది.

మార్కెట్ పరిస్థితుల ఆధారంగా డెట్ మరియు ఆర్బిట్రేజ్ విభాగాల మధ్య డైనమిక్ రీబ్యాలెన్సింగ్ ఆప్టిమైజ్ చేయబడిన రిస్క్-సర్దుబాటు చేసిన రాబడిని నిర్ధారిస్తుంది.

దీర్ఘకాలిక మూలధన లాభాలు (24 నెలలకు పైగా) 12.5% పన్ను విధించబడతాయి, ఇది వ్యక్తిగత స్లాబ్ రేట్లపై పన్ను విధించబడే సాంప్రదాయ రుణ పెట్టుబడుల కంటే ఎక్కువ పన్ను-సమర్థవంతంగా ఉంటుంది.

₹1,000 కనీస పెట్టుబడి మరియు నిష్క్రమణ లోడ్ లేకుండా, స్థిరమైన రాబడిని కోరుకునే సంప్రదాయవాద పెట్టుబడిదారులకు ఈ ఫండ్ అనువైనది. ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్ (ఇండియా) మార్చి 2025 నాటికి ₹125,685 కోట్ల ఓయుఎంతో వృద్ధి చెందుతూనే ఉంది మరియు వైవిధ్యభరితమైన మరియు అధిక-నాణ్యత పెట్టుబడి పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉంది.

# ఈక్విటాస్ & ఎడెల్విస్ లైఫ్ కొత్త భాగస్వామ్యం

2025: వినియోగదారుల ఆర్థిక భద్రతను మరింత బలపరిచే ఉద్దేశంతో, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎఫ్‌బి) మరియు ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ బ్యాంకష్యూరెన్స్ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ ఒప్పందం ద్వారా, ఎడెల్విస్ లైఫ్ యొక్క సమగ్ర జీవిత బీమా ఉత్పత్తులు ఈక్విటాస్ బ్యాంక్ కస్టమర్లకు లభించనున్నాయి.

ఈ భాగస్వామ్యం ద్వారా, వినియోగదారులకు రక్షణ, సేవింగ్స్, ఎండోమెంట్, యులిప్ వంటి పథకాలను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈక్విటాస్ బ్యాంక్, ఓపెన్ మార్కెట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా థర్డ్ పార్టీ బీమా సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంది.

ఎడెల్విస్ లైఫ్ తరఫున, దక్షిణ భారత మార్కెట్లలో తమ ఉనికిని విస్తరించడానికి ఇది కీలక ముందడుగు. సంస్థ కస్టమర్-కేంద్రీకృత విధానంతో, వారి భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణమైన బీమా పరిష్కారాలను అందించేందుకు ప్రయత్నిస్తోంది.

ఈ భాగస్వామ్యం ద్వారా, రక్షణతో పాటు సంపద సృష్టిని ప్రోత్సహించే సమగ్ర ఆర్థిక పరిష్కారాలు వినియోగదారులకు అందనున్నాయి. రెండు సంస్థలు కలిసి ఒక బలమైన ఫైనాన్షియల్ ఎకోసిస్టమ్ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

## 2025 మొదటి అర్ధభాగంలో పారిశ్రామిక రియల్ ఎస్టేట్ 24.5% పెరిగింది

2025 మొదటి అర్ధభాగంలో భారతదేశ పారిశ్రామిక %ఽ% గిడ్డంగుల రంగం 24.5% వార్షిక డిమాండ్ వృద్ధిని నమోదు చేసింది, ఇది 2024 మొదటి అర్ధభాగంలో 27.3 మిలియన్ చదరపు అడుగుల నుండి 34 మిలియన్ చదరపు అడుగులకు పెరిగింది అని సావిల్స్ ఇండియా తెలిపింది. ఈ వృద్ధికి ప్రధానంగా తయారీ రంగం దోహదపడింది, ఇది మొత్తం శోషణలో దాని వాటాను 22% నుండి 32%కి పెంచింది మరియు ఇ-కామర్స్ రంగం దాదాపు 6% నుండి 11%కి రెట్టింపు చేసింది.

టైర్ %×% నగరాలు 77% వాటాతో శోషణకు నాయకత్వం వహించగా, టైర్ %×× ఽ ×××% నగరాలు 23% డిమాండ్ మరియు 18% సరఫరాను స్వాధీనం చేసుకున్నాయి. తాజా సరఫరా 33.4 మిలియన్ చదరపు అడుగుల వద్ద ఉంది, ఇది 18.4% వార్షిక వృద్ధిని సాధించింది, ఢిల్లీ-ఎన్‌సిఆర్, పూణే మరియు ముంబై నుండి ప్రధాన సహకారం లభించింది. గ్రేడ్ ఎ గిడ్డంగులకు మారడం కొనసాగింది, శోషణలో వాటి వాటా 39% నుండి 55%కి మరియు సరఫరాలో 49% నుండి 58%కి పెరిగింది. నగరాల వారీగా, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అత్యధిక శోషణను (19%) నమోదు చేసింది, తరువాత పూణే మరియు ముంబై (ఒక్కొక్కటి 15%) ఉన్నాయి. సెగ్మెంట్ వారీగా ట్రెండ్‌లలో, 3పిఎల్ వాటా 26%కి పడిపోయింది, అయితే ఎఫ్ఎంసిజి/ఎఫ్ఎంసిడి మరియు రిటైల్ వం-సగా 11% మరియు 7% వద్ద ఉన్నాయి. ఇ.ఎస్.జి మరియు సమ్మతిపై పెరుగుతున్న దృష్టితో, గ్రేడ్ ఎ స్థలాలు సంవత్సరాంతానికి సరఫరా మరియు డిమాండ్‌లో 60% దాటుతాయని అంచనా.

# అమెరికా వలస మార్పులు: భారతీయులకు గెహిస్ సహాయం

అమెరికా వలస మార్పులు: భారతీయులకు గెహిస్ సహాయం

పత్రాలు లేని భారతీయులపై కఠిన చర్యలు

కొత్త అమెరికా వలస విధానాల ప్రకారం, కనీసం 18,000 మంది అక్రమంగా నివసిస్తున్న భారతీయులు స్వదేశానికి తిరిగి పంపబడే అవకాశం ఉంది. ఇది అమెరికా-భారత సంబంధాలను మెరుగుపరచడం మరియు హెచ్-1బి వంటి వీసా ప్రోగ్రామ్‌ల ప్రాప్యతను కొనసాగించడంలో భాగం. పత్రాలు లేని వారు అమలు చర్యలు ఎదు-ర్కోవచ్చు, అందువల్ల తక్షణమే చట్టపరమైన సంప్రదింపులు అవసరం.

గ్రీన్ కార్డ్ రిఫార్మ్స్‌తో ఆశాజనక మార్పులు

కొత్త బిల్లు ద్వారా ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్‌లపై దేశ పరిమితులు తొలగించేందుకులిలి ప్రతిపాదన ఉంది.




అలాగే హెచ్-1బి వీసాదారుల పిల్లలు 21 ఏళ్ల తర్వాత కూడా అమెరికాలో ఉండేందుకు అనుమతించే మార్పులు ఉన్నాయి. ఇవి లిలిభారతీయ కుటుంబాలకు శాశ్వత నివాసానికి మార్గం సుగమంలిలి చేస్తాయి.

హెచ్-1బి ప్రక్రియ కఠినతరం, తాజా నిబంధనలు

హెచ్-1బి వీసా కోసం ఒక దరఖాస్తుదారుకు ఒక్క లాటరీ ఎంట్రీ, మూడవ పక్ష నియామకాలపై పూర్ణ డాక్యుమెంటేషన్ మరియు తప్పనిసరి సైట్ సందర్శనలు విధించబడ్డాయి. ఈ మార్పులు %ు% నిపుణులు మరియు సంస్థలపై ప్రభావం చూపవచ్చులిలి. అవసరమైన అర్హతల వివరాలను స్పష్టంగా అర్థం చేసుకోవాలి.

ఆరోగ్య సేవలపై ఆందోళనలు, న్యాయ సహాయం అవసరం

ఫ్లోరిడాలో ఆసుపత్రులు లిలివలస స్థితిపై సమాచారం అడగాలి అనే నిబంధన వల్ల, భారతీయ వలసదారులలో వైద్య సేవలను కోరే విషయంలో భయం పెరిగింది. ఇటువంటి పరిస్థితులలో గెహిస్ లీగల్ సర్వీసెస్ ద్వారా న్యాయ సహాయం పొందడం కీలకం. మీ భద్రత కోసం (http://www.gehilawindia.com) సందర్శించండి.

# డిఆర్ హెచ్ పి దాఖలు చేసిన గజా ఆల్టర్నేటివ్

గజా క్యాపిటల్ బ్రాండ్ కింద కార్యకలాపాలను నిర్వహించే గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కోసం రెగ్యులేటర్ వద్ద రహస్య డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసింది. 2004లో కార్యకలాపాలను ప్రారంభించిన సంస్థ విద్య, వినియోగదారు , ఆర్థిక సేవల రంగాలతో సహా పలు రంగాలలో విస్తరించి ఉన్న కంపెనీలకు మూలధనాన్ని అందిస్తుంది.

జనవరి 2025లో కంపెనీ ప్రైవేట్ నుండి పబ్లిక్ లిమిటెడ్‌గా మారి, తమ పేరును గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌గా మార్పు చేసుకుంది.

ఈ నెల ప్రారంభంలో ప్రీ-ఐపిఓ నిధుల సేకరణ రౌండ్‌లో కంపెనీ రూ. 125 కోట్లు సేకరించింది, దీని విలువ రూ. 1,625 కోట్లు.

కొత్త ఇష్యూ ఆదాయం ఫండ్ మేనేజర్ల మూలధనాన్ని కొత్త నిధులను సీడ్ చేయడానికి మరియు భారతదేశం , విదేశాలలో పంపిణీ సామర్థ్యాలను విస్తరించడానికి ఉద్దేశించబడినది . ఇది కొత్త ఫండ్ నిర్వహణ వ్యూహాలలోకి విస్తరించడానికి ఉపయోగించబడుతుంది.

2004లో స్థాపించబడిన గజా క్యాపిటల్, పనితీరు, విలువ సృష్టిలో చక్కటి ట్రాక్ రికార్డ్‌తో భారతదేశపు మొట్టమొదటి సంస్థాగత , స్వతంత్ర ప్రైవేట్ ఈక్విటీ సంస్థగా స్థిరపడింది. సంస్థ డైరెక్టర్ల బోర్డుకు శ్రీ యు.కె. సిన్హా (నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్) అధ్యక్షత వహిస్తున్నారు.

## అమెజాన్ బ్యూటీవర్స్ అందం ఆవిష్కరణలను జరుపుకుంటుంది



ప్రైమ్ డే (జూలై 12-14) కంటే ముందు అమెజాన్ ఇండియా ముంబైలో అమెజాన్ బ్యూటీవర్స్ 2025 యొక్క రెండవ ఎడిషన్‌ను నిర్వహించింది, దీనిలో 600 మందికి పైగా అందాల ప్రియులు, ప్రైమ్ సభ్యులు మరియు ప్రభావశీలులు ఒక ప్రత్యేకమైన, ఆహ్వాన-మాత్రమే కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి పెడ్నేకర్, నీనా గుప్తా మరియు కృతి సనన్ వంటి బాలీవుడ్ తారలు పాల్గొన్న ఈ కార్యక్రమం అందం, సాంకేతికత మరియు సమాజం యొక్క గొప్ప వేడుక. హాజరైనవారు ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, మేబెల్లైన్, బెల్లా వీటా, లానీజ్ మరియు సెరావే వంటి అగ్ర బ్రాండ్‌ల నుండి కొత్త ఉత్పత్తి ప్రివ్యూలు మరియు ప్రపంచ అందం ధోరణులు మరియు చేరికలను చర్చించే ప్యానెల్‌లను అనుభవించారు. ఆవిష్కరణ మరియు సృష్టికర్త సహకారం ద్వారా భారతీయ అందం అనుభవాన్ని పునర్నిర్వచించడంలో అమెజాన్ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రదర్శించింది.

కీలకమైన అమెజాన్ నాయకులు భవిష్యత్ అందం రిటైల్‌ను రూపొందించడంలో కమ్యూనిటీ డిజైన్ మరియు క్రియేటర్ సెంట్రల్, క్రియేటర్ యూనివర్సిటీ మరియు ఏఐ-ఆధారిత వర్చువల్ ట్రయల్-ఆన్‌ల పాత్రను నొక్కి చెప్పారు. బ్యూటీవర్స్ వ్యక్తిగత వ్యక్తీకరణ, చేరిక మరియు అభివృద్ధి చెందుతున్న అందం ప్రమాణాలను ఎలా జరుపుకుంటుందో ప్రముఖులు మరియు సృష్టికర్తలు హైలైట్ చేశారు. ట్రెండింగ్ డెర్మా బ్రాండ్ల నుండి కె-బ్యూటీ ఆవిష్కరణల వరకు, ఈ కార్యక్రమం లీనమయ్యే అనుభవాలను అందించింది మరియు కస్టమర్‌లను నమ్మకంగా కనుగొని షాపింగ్ చేయడానికి ప్రోత్సహించింది. ప్రైమ్ డేకి శక్తివంతమైన ముందుమాటగా ఉంచబడిన అమెజాన్ బ్యూటీవర్స్ 2025, భారతదేశం కోసం అర్థవంతమైన, సాంకేతికతతో కూడిన అందం పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అమెజాన్ యొక్క నిబద్ధతను బలోపేతం.

## పిఎంఆర్ డే తెలంగాణ కోలుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి



2025 పిఎంఆర్ డే నాడు, తెలంగాణ ఆరోగ్య సంరక్షణ నిపుణులు స్ట్రోక్ మరియు ట్రామా రోగులకు ముందస్తు న్యూరో-రిహాబిలిటేషన్‌ను కీలకమైన బంగారు విండోలో - స్టెబిలైజేషన్ తర్వాత మొదటి 72 గంటలు మరియు ఆ తర్వాత 90 రోజులు - సమగ్రపరచాల్సిన అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పారు. హైదరాబాద్, వరంగల్ మరియు కరీంనగర్ వంటి జిల్లాల్లో యువకులలో స్ట్రోక్‌లు పెరుగుతున్నందున, చాలా మంది రోగులు నిర్మాణాత్మక రికవరీ ప్లాన్ లేకుండా ఎలా డిశ్చార్జ్ అవుతారో నిపుణులు హైలైట్ చేస్తున్నారు. హెచ్‌సిఎహెచ్ నిపుణులు ఫిజికల్ మెడిసిన్ మరియు రిహాబిలిటేషన్ (పిఎంఆర్) సంరక్షణకు కేంద్రంగా మారాలని - మనుగడ మాత్రమే కాకుండా శారీరక, అభిజ్ఞా మరియు భావోద్వేగ పునరుద్ధరణను నిర్ధారిస్తుందని నొక్కి చెప్పారు. మెట్రో నగరాలకు మించి అంతరాలను పరిష్కరించడానికి, హెచ్‌సిఎహెచ్ భారతదేశంలోని ప్రముఖ పోస్ట్-అక్యూట్ రికవరీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది, నిర్మాణాత్మక ప్రోటోకాల్‌లు, రోబోటిక్ థెరపీలు మరియు వ్యక్తిగతీకరించిన పునరావాస ప్రణాళికలను అందిస్తోంది. హెచ్‌సిఎహెచ్ లో ప్రారంభ ఇన్‌పేషెంట్ పునరావాసాన్ని ప్రారంభించే రోగులలో 92% కంటే ఎక్కువ మంది మూడు నెలల్లోపు క్రియాత్మక స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందుతారు. పిఎంఆర్ డే నాడు, హెచ్‌సిఎహెచ్ హైదరాబాద్ కమ్యూనిటీ రక్తదాన డ్రైవ్‌ను నిర్వహించింది, వైద్యం మరియు తిరిగి ఇవ్వడం అనే వారి లక్ష్యాన్ని బలోపేతం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్య విధానంలో పిఎంఆర్ ను పొందుపరచాలని, ఫ్రంట్‌లైన్ కార్మికులకు శిక్షణ ఇవ్వాలని మరియు టైర్ 2 మరియు 3 ప్రాంతాలలో పిఎంఆర్ నేతృత్వంలోని పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిపుణులు కోరారు - ఎందుకంటే సకాలంలో పునరావాసం జీవితం ముందుకు సాగాలా లేదా నిలిచిపోతుందా అని నిర్ణయిస్తుంది.ంది.

## యమహా 70వ వార్షికోత్సవం: రేజెడ్‌ఆర్ పై ఆఫర్లు




యమహా మోటార్ కంపెనీ తన 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ స్కూటర్ రేజెడ్ఆర్ 125 ఫై హైబ్రిడ్ పై ప్రత్యేక ధర తగ్గింపు ప్రకటించింది. ఈ పరిమిత-కాల ఆఫర్ లో భాగంగా కస్టమర్లకు ₹10,000 వరకూ ప్రైస్ బెనిఫిట్ లభిస్తుంది. అంతేకాకుండా, పరిశ్రమలోనే అగ్రగామిగా 10 సంవత్సరాల టోటల్ వారంటీ కూడా అందుతోంది ఽ ఇందులో 2 సంవత్సరాల ప్రామాణిక వారంటీ, 8 సంవత్సరాల పొడిగించిన వారంటీ ఉన్నాయి. ఇది ఇంజిన్, ఎలక్ట్రికల్ భాగాలు, ఫ్యూయల్ ఇంజెక్షన్ వ్యవస్థ వంటి ముఖ్యమైన భాగాలను కవర్ చేస్తుంది. రేజెడ్ఆర్ 125 ఫై హైబ్రిడ్ స్కూటర్ యూబన్ రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడింది. దీని 125%ఎఽ% హైబ్రిడ్ ఫై ఇంజిన్ మెరుగైన ఆక్సిలరేషన్, ఇంధన సామర్థ్యాన్ని అందిస్తూ, స్మార్ట్ మోటార్ జనరేటర్ , ఆటో స్టాప్-స్టార్ట్ సిస్టమ్, వై-కనెక్ట్ బ్లూటూత్ కనెక్టివిటీ వంటి ఆధునిక ఫీచర్లతో వస్తోంది. 21 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్, ఫ్రంట్ టెలిస్కోపిక్ సస్పెన్షన్ మరియు సైడ్ స్టాండ్ ఇంజిన్ కట్-ఆఫ్ వంటి సౌకర్యాలు దీన్ని ఆచరణాత్మకంగా, సురక్షితంగా మారుస్తున్నాయి. ఈ ప్రత్యేక మోడళ్ల ధరలు ₹79,340 నుండి ₹92,970 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) మధ్య ఉన్నాయి.

## కెఎల్‌హెచ్ స్కాలర్‌కు బ్రెయిన్ ట్యూమర్ డాక్టరేట్



హైదరాబాద్‌కు చెందిన కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ లోని ఎలక్ట్రానిక్స్ %ఽ% కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన పరిశోధకురాలు ఎ. వినీషకు, బ్రెయిన్ ట్యూమర్ గుర్తింపు లో చేసిన మార్గదర్శక పరిశోధనకు గానూ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. ఆమె పరిశోధనలో డీప్ లెర్నింగ్ ఆధారిత అల్గోరిథంలు ఉపయోగించి మెదడు ఎంఆర్ఐ చిత్రాల నుండి గ్లియోమా, మెనింగియోమా, పిట్యూటరీ కణితులను 99.5% ఖచ్చితత్వంతో గుర్తించడాన్ని సాధించారు. యోలో వి7 ఆర్కిటెక్చర్‌తో ఫైన్‌ట్యూన్ చేసిన సిబిఎఎమ్, ఎస్పిపిఎఫ్ం, బిఎఫ్‌పిఎన్ మాడ్యూల్స్‌ను వినియోగించడం ద్వారా ఈ విజయాన్ని సాధించారు.

ఈ పరిశోధనకు కెఎల్‌హెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుండి ఆధునిక జిపియు కంప్యూటింగ్, మెడికల్ ఇమేజింగ్ ల్యాబ్‌లు వంటి మౌలిక సదుపాయాల మద్దతు లభించింది. ఈ ప్రాజెక్ట్ న్యూరో-ఆంకాలజీ, మల్టీమోడల్ డయాగ్నస్టిక్స్, మేధో సంపత్తి అభివృద్ధిలో భవిష్యత్ అన్వయ పరిష్కారాలకు దోహదం చేస్తుందని విశ్వవిద్యాలయం పేర్కొంది. ఆమెకు వైస్ ఛాన్సలర్ సహా వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పరిశోధక బృందం అభినందనలు తెలిపారు.

# అమెజాన్ ప్రైమ్ డే 2025 మెగా డీల్స్

అమెజాన్ ఇండియా ప్రైమ్ డే 2025ను ప్రకటించింది, జూలై 12%-%14 వరకు ప్రైమ్ సభ్యుల కోసం ప్రత్యేకమైన డీల్‌లను అందిస్తోంది. 72 గంటల సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ మరియు మరిన్నింటిపై బ్లాక్‌బస్టర్ డిస్కౌంట్లు ఉన్నాయి. 400 కి పైగా బ్రాండ్లు కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తాయి, ఎలక్ట్రానిక్స్‌పై 80% వరకు మరియు ఉపకరణాలపై 65% వరకు తగ్గింపుతో. కొనుగోలుదారులు ఐసిఐసిఐ మరియు ఎస్ బిఐ కార్డులను ఉపయోగించి 10% తక్షణ పొదుపులను పొందవచ్చు. ఐఫోన్ 15, శామ్‌సంగ్ గెలాక్సీ ఎం 36 మరియు వన్‌ప్లస్ నార్డ్ 5 వంటి స్మార్ట్‌ఫోన్‌లు ఆఫర్‌లలో భాగం. ల్యాప్‌టాప్‌లు, ధరించగలిగేవి, టీవీలు మరియు వంటగది అవసరాలకు కూడా ప్రధాన తగ్గింపులు ఉన్నాయి. ప్రైమ్ వీడియో 17 కొత్త శీర్షికలతో ఉత్సాహాన్ని పెంచుతుంది.



# హిందూ నేషన్ హుడ్ గ్రంథావిష్కరణ

## డా.గజల్ శ్రీనివాస్ ఆలపించిన ఇందువాగ నీ ఇరుందాల్ హిందూ చైతన్య తమిళ గీతం విడుదల

చెన్నై: నాగాలాండ్ గవర్నర్, ముఖ్య అతిథిగా ఎల్.జి. గణేషన్, విచ్చేసి స్వర్గీయ డా. కలికివాయి మహంకాళి రావు వ్రాసిన హిందూ నేషన్ హుడ్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని విజిల్ సంస్థ, చెన్నై మద్రాస్ సంస్కృత కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రంథావిష్కరణ సభలో ఆయన అన్నారు.హిందుస్థాన్ యథాతథ చరిత్ర ను ఈ నాటి తరం వారికి అందజేయాలని, ఆ ప్రయత్నం చేసిన డా. కె. ఎమ్.రావు మనకు స్ఫూర్తి దాయకమని ప్రశంసించారు.హిందూ మున్నని, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త రూపొందించిన డా. గజల్ శ్రీనివాస్ తమిళంలో ఆలపించినఇందువాగ నీ ఇరుందాల్ హిందూ చైతన్య గీతాన్ని గవర్నర్ విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో .తమిళ్ నాడు పూర్వ మంత్రి హెచ్ వి.హాండే, ప్రముఖ నర్తకి పద్మశ్రీ పద్మా సుబ్రహ్మణ్యం, , శ్రీమతి జయంతి నటరాజన్, గ్రంథ రచయిత శబరీష్ ,శ్రీమతి సుజాతా మహంకాళి రావు, హిందూ మున్నని చెన్నై అధ్యక్షులు ఎలాన్ గోవన్ పాల్గొన్నారు.

# బ్రెజిల్‌లో 17వ బ్రిక్స్ సమ్మిట్..



● హాజరైన భారత ప్రధాని నరేంద్ర మోడీ.. ● ప్రపంచ శాంతి, గ్లోబల్ గవర్నెన్స్, రీఫార్మ్స్‌పై కీలక : చర్చ..
● అంతర్జాతీయ సవాళ్లకు, పరిష్కారాలపై ప్రధానంగా చర్చలు ● బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక సహకారంపై ప్రధానంగా దృష్టి
● అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యామ్నాయ మోడల్గా భారత్

బ్రెజిల్ : బ్రెజిల్ అధ్యక్షతన రియో డి జనీరోలో 17వ బ్రిక్స్ సమ్మిట్ ప్రారంభమైంది. ఈ సమావేశాలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. కాగా, ఈ బ్రిక్స్ సమావేశాల్లో ప్రపంచ శాంతి, గ్లోబల్ గవర్నెన్స్, రిఫార్మ్స్ పై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే, అంతర్జాతీయ సవాళ్లకు, పరిష్కారాలపై కూడా ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. కాగా, వచ్చే ఏడాది బ్రిక్స్కు భారత దేశం అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఈ సమ్మిట్కు ప్రాధాన్యత చోటు చేసుకుంది. అయితే, భారత్ను కీలక భాగస్వామిగా అంతర్జాతీయ సముదాయం గుర్తిస్తుంది. బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక సహకారంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. భవిష్యత్ లో అంతర్జాతీయ వ్యవస్థల్లో భారత పాత్రపై చర్చలు జరగనున్నాయి. బ్రిక్స్ ద్వారా అభివృద్ధి చెందిన దేశాలకు ప్రత్యామ్నాయ మోడల్గా భారత్ అభిప్రాయాలు వెల్లడించనుంది.



“బ్రెజిల్లోని రియో డి జనీరోలో అడుగుపెట్టాను, అక్కడ నేను బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతాను. అధ్యక్షుడు లూలా ఆహ్వానం మేరకు ఆయన రాజధాని బ్రెసిలియాకు బ్రెజిల్ పర్యటన కోసం వెళ్తాను. ఈ సందర్భంగా కీలక అంశాలపై సమావేశాలు, చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను” అని ప్రధాని మోదీ ట్విట్టర్లో ఒక పోస్ట్లో పేర్కొన్నారు. బ్రిక్స్ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నాం! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి బ్రెజిల్లోని రియో డి జనీరో చేరుకున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్లో తెలిపారు. అర్జెంటీనా నుండి ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చారు. అక్కడ ఆయన అధ్యక్షుడు జేవియర్ మిల్లాతో విస్తృత చర్చలు జరిపారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తృతం చేయడానికి, రక్షణ, కీలకమైన ఖనిజాలు, ఔషధ, ఇంధన, మైనింగ్ రంగాలలో సహకారాన్ని పెంపొందించడానికి అంగీకరించారు.

ఆ తర్వాత ఆయన బ్రెసిలియాకు పర్యటన చేస్తారు. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత భారత ప్రధాన మంత్రి ఆ దేశానికి చేసే మొదటి ద్వైపాక్షిక పర్యటన ఇది. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికాతో కూడిన బ్రిక్స్, ఐదు అదనపు సభ్యులతో విస్తరించారు. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇ కొత్తగా జత కలిశాయి.

బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యుడిగా, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారానికి భారతదేశం ఈ కూటమికి ఒక ముఖ్యమైన వేదికగా కట్టుబడి ఉందని ప్రధాని మోదీ అన్నారు. మరింత శాంతియుత, సమానమైన, ప్రజాస్వామ్య, సమతుల్య బహుళ ధ్రువ ప్రపంచ క్రమం కోసం మనం కలిసి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో, మోదీ అనేక మంది ప్రపంచ నాయకులను కలుస్తారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్-టొబాకో, అర్జెంటీనాలను సందర్శించారు. ఆయన తన పర్యటన చివరి దశలో నమీబియాను సందర్శిస్తారు.

## తొలిసారి బ్రిక్స్ సమ్మిట్‌కి జిన్‌పింగ్ గైర్హాజరు..

### జిన్పింగ్ మార్పు జరుగుతోందని చైనాలో ప్రచారం..



బీజింగ్: చైనా అధ్యక్షుడు జి జిన్పింగ్ గత కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో ఆ దేశంలో ఏదో జరుగుతోందనే ప్రచారం నడుస్తోంది. 13 ఏళ్లుగా చైనాను పాలిస్తూ, మావో జెడాంగ్ తర్వాత అంతటి శక్తివంతమైన నేతగా మారి జిన్పింగ్ పదవి నుంచి దిగిపోతారనే ఊహాగానాలు వెలువడ్డాయి. అంతర్గత రాజకీయ మార్పుల గురించి ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే, బ్రెజిల్లోని రియోడి జనీరోలో జరుగుతున్న “బ్రిక్స్” సమావేశానికి జిన్ పింగ్ హాజరుకాకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.12 ఏళ్లలో తొలిసారి జిన్ పింగ్ బ్రిక్స్ సమ్మిట్కి హాజరుకాలేదు. జూలై 6-7ల్లో బ్రెజిల్లో ఈ సమావేశాలకు జరుగుతున్నాయి. జిన్ పింగ్కు బదులుడా ప్రీమియర్ లి కియాంగ్ చైనాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వీడియో లింక్ ద్వారా సమావేశాల్లో పాల్గొంటుండగా, భారత ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా బ్రిక్స్ సమావేశాలకు హాజరవుతున్నారు.

ఈ పరిణామాల గురించి యూఎస్-చైనా సంబంధాలను అధ్యయనం చేసే నిపుణుడు గోర్డాన్ చాంగ్ మాట్లాడుతూ.. జిన్పింగ్ గైర్హాజరు చైనాలో రాజకీయ నిచ్చెనలో సమస్యల్ని ప్రతిబింబిస్తోందని, చైనాలో జిన్పింగ్ క్రమంగా ప్రభావాన్ని కోల్పోవడాన్ని సూచిస్తోందని ఎక్స్లో పోస్ట్ చేశారు. అయితే, జిన్పింగ్ గైర్హాజరు కేవలం షెడ్యూల్ సెట్ కాకపోవడం వల్లే అని, ఈ ఏడాది బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో ఆయన భేటీ అయిన విషయాన్ని ప్రస్తావిస్తూ సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ నివేదించింది.2009లో బ్రెజిల్ , రష్యా, చైనా, ఇండియాలో బ్రిక్స్ ఏర్పడింది. ఆ తర్వాత 2010లో దక్షిణాఫ్రికా ఈ కూటమిలో చేరింది. ఆ తర్వాత ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ ఈ కూటమిలో చేరాయి.



# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వల్లే

● కశ్మీర్ భారత్లో అంతర్భాగం ● గుజరాత్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు
● జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్న అమిత్ షా

న్యూఢిల్లీ : భారతీయ జన్సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్ భారత్లో కలిసేది కాదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్లోని ఆనంద్లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.

జమ్ముకశ్మీర్కు ప్రత్యేక హెూదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370 ఆర్టికల్ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. కశ్మీర్కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. 1901లో బంగాల్లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే ఆయన లేకపోతే కశ్మీర్ భారత్లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్ కోసం తన ప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్ ఈ రోజున భారత్లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది’ అని అమిత్ షా అన్నారు. ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అమిత్ షా పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్లాన్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నా’ అని అమిత్ షా చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్లాన్ నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలు ప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామా చేసి 1951లో భారతీయ జనసంఘ్ను స్థాపించారు.లియాకత్ అలీ ఖాన్తో జరిగిన దిల్లీ ఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. అనంతరం 1951, అక్టోబర్ 21న, దిల్లీలో భారతీయ జనసంఘ్ను స్థాపించారు. 1953లో కశ్మీర్లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్ 23న మరణించారు.

# మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌ను వెంటనే బంగ్లా ఖాళీ చేయించండి

● కేంద్రానికి సుప్రీంకోర్టు పాలనా విభాగం లేఖ ● గ్రేస్ పీరియడ్ ముగిసినా అందులోనే ఉండటంపై అభ్యంతరం
● ప్రస్తుత సీజేఐకు ఆ బంగ్లాను కేటాయించాల్సిఉందని వెల్లడి

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ను వెంటనే దిల్లీలోని అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు పాలనా విభాగం కోరింది. 2024 నవంబరు 10న సీజేఐగా పదవీ విరమణ పొందిన జస్టిస్ చంద్రచూడ్, గత 8 నెలలుగా టైప్-8 అధికారిక బంగ్లాలోనే ఉంటున్నారని తెలుపుతూ జులై 1న కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శికి లేఖ రాసింది. రిటైర్ అయ్యాక టైప్-7 ప్రభుత్వ బంగ్లాలో ఆరు నెలల పాటు అద్దె చెల్లించకుండానే ఉండొచ్చని, ఆ గ్రేస్ పీరియడ్ కూడా ఇప్పటికే గడిచిపోయిందని సుప్రీంకోర్టు పాలనా విభాగం పేర్కొంది. ప్రస్తుతం సీజేఐగా ఉన్న వారికి టైప్-8 అధికారిక బంగ్లాను కేటాయించాల్సి ఉన్నందున, దాన్ని వెంటనే ఖాళీ చేయించాలని కోరింది. టైప్-8 అధికారిక బంగ్లాలో నివసించేందుకు మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్కు ఇచ్చిన గడువు ఈ ఏడాది మే 31తోనే ముగిసిందని తెలిపింది. అధికారిక క్వార్టర్స్లో ఉండేందుకు మంజూరు చేసే ఆరు నెలల గ్రేస్ పీరియడ్ కూడా ఈ ఏడాది మే 10తోనే గడిచిపోయిందని సుప్రీంకోర్టు పాలనా విభాగం గుర్తుచేసింది.

**2025 ఏప్రిల్ 30 వరకు అనుమతి మంజూరు**

జస్టిస్ చంద్రచూడ్ భారతదేశ 50వ సీజేఐగా 2022 నవంబరు నుంచి 2024 నవంబరు వరకు సేవలు అందించారు. ఆయన అనంతరం జస్టిస్ సంజీవ్ ఖన్నా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు అయ్యారు. అయితే ఆయన ఆరు నెలలే సీజేఐగా సేవలు అందించారు. ఆ వ్యవధిలో టైప్-8 అధికారిక బంగ్లాను కేటాయించమని జస్టిస్ సంజీవ్ ఖన్నా కోరలేదు. 2024 డిసెంబరు 18న నాటి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు జస్టిస్ చంద్రచూడ్ ఒక లేఖ రాశారు. 2025 ఏప్రిల్ 30 వరకు తనను ప్రస్తుత బంగ్లాలోనే ఉండేందుకు అనుమతించాలని కోరారు. తనకు మరో ప్రభుత్వ బంగ్లాను కేటాయించారని, అయితే అక్కడ మరమ్మతు పనులు జరుగుతున్నందున వెంటనే వెళ్లలేకపోతున్నట్లు ఆ లేఖలో జస్టిస్ చంద్రచూడ్ ప్రస్తావించారు. ఈ లేఖకు నాటి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సానుకూలంగా స్పందించారు. 2025 ఏప్రిల్ 30 వరకు ప్రస్తుత బంగ్లాలోనే ఉండేందుకు జస్టిస్ చంద్రచూడ్కు అనుమతి ఇవ్వాలని కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖకు సూచించారు. ఈ వ్యవధిలో ప్రతినెలా రూ.5వేలు చొప్పున లైసెన్సు ఫీజును జస్టిస్ చంద్రచూడ్ నుంచి వసూలు చేశారు. ఈవివరాలను 2025 ఫిబ్రవరి 13న సుప్రీంకోర్టు పాలనా విభాగానికి కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖ తెలిపింది.

**జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మరోసారి మౌఖిక విన్నపం**

తదుపరిగా నాటి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు జస్టిస్ చంద్రచూడ్ ఒక మౌఖిక విన్నపం చేశారు. ప్రస్తుతం ఇళ్లను వెతుకుతున్నానని, ప్రత్యేక అవసరాలు కలిగిన తన కుమార్తెలకు అనుకూలంగా ఉండే ఇల్లు దొరకగానే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తానన్నారు. 2025 మే 31 వరకు ప్రస్తుత బంగ్లాలోనే ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు నాటి సీజేఐ వెంటనే ఓకే చెప్పారు. అయితే ఈ వెసులుబాటును ఇంకా పొడిగించలేమని జస్టిస్ చంద్రచూడ్కు స్పష్టం చేశారు. కొత్త సుప్రీంకోర్టు జడ్జీలకు బంగ్లాల కొరత ఏర్పడటంతో వారికి దిల్లీలోని గెస్ట్ హౌజ్లు, ఇతరత్రా చోట్ల వసతి ఏర్పాట్లు చేయాల్సి వస్తోందన్నారు. మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ఇద్దరు కుమార్తెలు ప్రత్యేక అవసరాలు కలిగిన వారని, వారికి ప్రస్తుతం దిల్లీలోని ఎయిమ్స్లో చికిత్స జరుగుతోందని తెలుస్తోంది. ఈ కారణం వల్లే ఎయిమ్స్కు



సమీపంలో ఉండే క్రిష్ణ మీనన్ మార్గ్లో ఉన్న అధికారిక బంగ్లాలోనే కొన్నాళ్లు ఉండేందుకు ఆయన పదేపదే విన్నపాలు చేశారని సమాచారం. జూన్ 30 వరకు అధికారిక బంగ్లాలోనే ఉండేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నుంచి జస్టిస్ చంద్రచూడ్ మౌఖిక అనుమతిని తీసుకున్నారని పలువురు అంటున్నారు. ఇక ప్రస్తుతం సీజేఐగా ఉన్న జస్టిస్ బీఆర్ గవాయ్ ఇంకా తన పాత బంగ్లాలోనే నివసిస్తున్నారు.

**‘రూల్ 3బీ’ ఏం చెబుతోంది ?**

సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సంబంధించిన ‘రూల్ 3బీ’ ప్రకారం పదవీ విరమణ పొందిన సీజేఐకు అద్దె లేకుండానే టైప్-7కు చెందిన ప్రభుత్వ బంగ్లాను దిల్లీలో కేటాయిస్తారు. మాజీ సీజేఐ పదవీ విరమణ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఇందులో ఉండొచ్చు. దీన్ని గ్రేస్ పీరియడ్గా పరిగణిస్తారు. జస్టిస్ చంద్రచూడ్ విషయంలో ఈ ఆరు నెలల గ్రేస్ పీరియడ్ అనేది 2025 మే 10నే ముగిసిందని తాజాగా కేంద్ర సర్కారుకు రాసిన లేఖలో సుప్రీంకోర్టు పాలనా విభాగం పేర్కొంది. ఆయన ప్రత్యేకంగా పొందిన అనుమతుల గడువు కూడా 2025 మే 31తోనే ముగిసిందని తెలిపింది.

## రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు

### భారత ముఖచిత్రం మారబోతోంది: నితిన్ గడ్కరీ



రాంచీ: భారత రవాణా రంగంలో అనూహ్య మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్పోర్ట్, పట్టణ ప్రాంతాల్లో హైపర్ లూప్ కనెక్టివిటీ, రోప్వేస్, కేబుల్ బస్సులు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్లో మొబైల్ ఆధారిత డ్రైవింగ్ పరీక్షలు ఉంటాయని, ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజిన్ తయారీకి 11 ప్రముఖ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల రోడ్లను నాలుగు లైన్లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రముఖ పట్టణాలను కలుపుతూ ఎలక్ట్రిక్ ట్రాన్స్పోర్ట్ నెట్ వర్క్ ఏర్పాటు, రోజుకు 100 కి.మీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వంటి అంశాలు కేంద్రం అజెండాలో ఉన్నట్లు తెలిపారు. రవాణా రంగంలో సరికొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తున్నామని.. దీని ఫలితంగా విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయని గడ్కరీ వెల్లడించారు.“ఇప్పటికే కొన్ని చోట్ల రోప్వే, కేబుల్ కార్ల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపట్టాం. రోడ్డు మార్గాలకు అనుకూలంగాలేని కేదార్నాథ్ లాంటి ప్రదేశాల్లో ఫ్యునిక్యులార్ రైల్వే మార్గాలను ఏర్పాటు చేస్తున్నాం. దేశ వ్యాప్తంగా 360 చోట్ల ఈ తరహా ప్రాజెక్టులు చేపడుతున్నాం. 60 చోట్ల ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఒక్కో ప్రాజెక్టుకు రూ.200 నుంచి రూ.5000 వేల కోట్ల వరకు ఖర్చువుతుంది. ఇవన్నీ పూర్తయితే.. రవాణా రంగంలో భారత ముఖచిత్రమే మారిపోతుంది. రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం వల్ల కేవలం భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించడమే కాదు..ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, ఉద్యోగాల కల్పనలోనూ సాయపడుతుంది” అని గడ్కరీ వెల్లడించారు.

భారత్లోని జాతీయ రహదారులు నాణ్యత పరంగా ఏడాదిలోగా అమెరికా రహదారులతో పోటీపడతాయని గడ్కరీ ధీమా వ్యక్తం చేశారు. మెట్రోపాలిటన్ నగరాల్లో కేబుల్ ఆధారిత బస్సు సేవలు, ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్పోర్టు సేవలు అనుభవించేందుకు ఇంకా ఎంతో సమయం లేదన్నారు. పైలట్ ప్రాజెక్టుల కింద దిల్లీ, బెంగళూరు నగరాల్లో ఇప్పటికే మెట్రినో పాడ్ టాక్సిస్, హైపర్లూప్ సిస్టమ్స్ను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారులకు సాంకేతికత తోడవుతోందని, దీంతో ఓ విప్లవం మొదలుకాబోతోందని చెప్పారు. మరోవైపు టాటా, టయోటా, హ్యుందాయ్, మహీంద్రా లాంటి ప్రముఖ వాహన తయారీ సంస్థలు ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజిన్ల తయారీకి ముందుకు వచ్చినట్టు గడ్కరీ వివరించారు. ఇది కార్యరూపం దాల్చితే.. ఒకే ఇంధనం కాకుండా పలు ఇంధనాలతో వాహనం నడిపేందుకు వీలవుతుందని చెప్పారు. ఫలితంగా శిలాజ ఇంధనాల దిగుమతి తగ్గుతుందన్నారు. ప్రధానంగా ఇథనాల్, మిథనాల్ లేదా జీవ ఇంధనాల మిశ్రమంతో వాహనాలు నడిచేలా ఇంజిన్లు తయారు చేయబోతున్నట్లు చెప్పారు.2013-2014 సమయంలో దేశ వ్యాప్తంగా 91,287 కి.మీ జాతీయ రహదారులుంటే... ప్రస్తుతం 1,46,204 కి.మీ విస్తరించి ఉన్నాయని గడ్కరీ పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే 60శాతం మేర నూతన జాతీయరహదారుల నిర్మాణం జరిగిందన్నారు. అంతేకాకుండా హైస్పీడ్ కారిడార్లు 2014 నాటికి 93కి.మీ ఉంటే ప్రస్తుతం 2,474 కి.మీ ఉన్నాయని గుర్తు చేశారు. ఎలక్ట్రిక్ రాపిడ్ ట్రాన్స్పోర్టు గురించి మాట్లాడుతూ..పైలట్ ప్రాజెక్టు కింద నాగ్పూర్లో 135 సీట్లతో విద్యుత్ బస్సు ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచామన్నారు. అధునాతన సదుపాయాలతో గంటకు 120 కి.మీ నుంచి 125 కి.మీ వేగంతో నడిచేలా రూపొందిస్తున్నట్లు చెప్పారు. డీజిల్ బస్సులతో పోల్చుకుంటే కనీసం 30 శాతం తక్కువ ఖర్చుయ్యేలా దీనిని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. దేశవ్యాప్తంగా కీలక మార్గాల్లో వీటిని అందుబాటులోకి తెస్తామని గడ్కరీ తెలిపారు.



# 208 కిలోల బంగారు ఆభరణాలతో

● జగన్నాథుడికి ‘సునా భేషా’ ● పూరీలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం ● పూరీలో కొనసాగుతున్న రథయాత్ర ఉత్సవాలు
● జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రకు 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరణ

భువనేశ్వర్ : ఒడిశాలోని పూరీ క్షేత్రంలో జగన్నాథుడి రథయాత్ర కన్నుల పండవగా జరుగుతోంది. దేశవిదేశాల నుంచి లక్షలాది భక్తులు ఈ రథయాత్రను చూసేందుకు పోటెత్తుతున్నారు. అయితే పూరిలో జరిగే వార్షిక రథయాత్ర ఉత్సవంలో అరుదైన ఘట్టం ఆదివారం ఆవిష్కృతమవ్వనుంది. ‘సునా భేషా’ ఆచారం జరగనుంది. ఈ సందర్భంగా జగన్నాథుడు, అయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలను 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరించనున్నారు. ఈ క్రమంలో అసలు ‘సునా భేషా’ అంటే ఏమిటి? ఇది ఎప్పుడు జరుగుతుంది? ప్రత్యేకలేంటి? తెలుసుకుందాం.

**‘సునా భేషా’ అంటే ఏమిటి?**

జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రతల దేవతామూర్తులకు బంగారు ఆభరణాలతో అలంకరించి రథంపై ఊరేగించడాన్ని ‘సునా భేషా’గా పిలుస్తారు. ఈ ఆచారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులు వీక్షించవచ్చు. ‘సునా భేషా’ సమయంలో దేవుళ్లను 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలకు బంగారం, వజ్రం, వెండి, ఇతర విలువైన లోహాలతో సహా దాదాపు 30 రకాల ఆభరణాలతో అలంకరిస్తారు.



**565 ఏళ్ల క్రితం నాటి ఆచారం**

“1460లో రాజు కపిలేంద్ర దేబ్ కాలంలో సుమారు 138 డిజైన్ల ఆభరణాలను ‘సునా భేషా’లో ఉపయోగించారు. నేటికీ ఈ ఆచారంలో దాదాపు 208 కిలోల బంగారు ఆభరణాలు వాడుతున్నారు. కానీ, అవి పూర్తిగా బంగారంతో చేసినవి కాదు. బంగారం, వెండి, వజ్రాలు, ఇతర లోహాల వంటి విలువైన రాళ్ల మిశ్రమంతో చేసిన ఆభరణాలు. అయితే బంగారం ఆభరణాలు ఎంత బరువైనవో కచ్చితమైన అంచనా లేదు. ఒడిశాలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో సునా భేషాలో బంగారు ఆభరణాల వాడకంపై రికార్డులు అందుబాటులో ఉన్నాయి. కానీ ఆచారంలో ఉపయోగించిన బంగారం బరువు గురించి ప్రస్తావించలేదు. రథయాత్ర సమయంలో రథాలపై సునా భేషాకు ముందు ప్రతి ఏటా బంగారు ఆభరణాలను పునరుద్ధరించడం జరుగుతుంది. గత కొన్నేళ్లుగా భక్తుల నుంచి స్వామి ఖజానాకు దాదాపు 50 కిలోల బంగారం అందుతోంది” అని రచయిత, శ్రీ జగన్నాథ్ సంస్కృతి పరిశోధకుడు భాస్కర్ మిశ్రా తెలిపారు.

రాజు కపిలేంద్ర దేబ్ కాలంలో ఉపయోగించిన ఆభరణాల నమూనాలు నేడు కూడా వాడుకలో ఉన్నాయని పూజారులు పేర్కొంటున్నారు. అయితే, యాత్రికులు విరాళంగా ఇచ్చిన బంగారాన్ని ఉపయోగించి కొన్నిసార్లు ఆభరణాల మరమ్మతులు చేస్తారని వెల్లడించారు. మరోవైపు, రథాలపై ఉన్న సునా భేషాన్ని ఆలయ పరిభాషలో ‘బడ తధౌ భేష’ అని కూడా పిలుస్తారని ప్రొఫెసర్ సురేంద్రనాథ్ దాస్ తెలిపారు. పూరీ జగన్నాథ్, ఇతర దేవతలు ఏటా ఐదుసార్లు బంగారు దుస్తులు ధరిస్తారని అన్నారు. ఆషాడ శుక్ల ఏకాదశి తిథి 11



పక్షంలో జరిగే సునా భేషాను చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. కాగా, ఒడియా పంచాంగం ప్రకారం విజయ దశమి (దసరా), కార్తీక పూర్ణిమ, డోల పూర్ణిమ, పౌస పూర్ణిమ (పుష్యాభిషేకం) సందర్భంగా ఆలయం లోపల మరో నాలుగుసార్లు సునా భేషాలను నిర్వహిస్తారు.

**రాజు సూచనతో సునా భేష**

1460లో రాజు కపిలేంద్ర దేబ్ పాలనలో పూరీ ఆలయంలో ‘సునా భేషా’ ఆచారం ప్రారంభమైందని శ్రీ జగన్నాథ సంస్కృతి పరిశోధకుడు అసిత్ మొహంతి తెలిపారు. కపిలేంద్ర దేబ్ దక్షిణ భారతదేశంలోని పాలకులపై యుద్ధాలను గెలిచిన తర్వాత ఒడిశాకు 16 బండ్ల బంగారు ఆభరణాలను తీసుకువచ్చారన్నారు. అప్పుడు రాజు జగన్నాథుడికి బంగారం, వజ్రాలను విరాళంగా సమర్పించాడని పేర్కొన్నారు. త్రిమూర్తుల ‘సునా భేషా’ కోసం ఆభరణాలను సిద్ధం చేయమని ఆలయ పూజారులకు సూచించారన్నారు.

“జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రతలకు బంగారు కిరీటాలు, పసిడితో చేసిన ఆభరణాలతో అలంకరిస్తారు. జగన్నాథుడు కుడి చేతిలో బంగారు చక్రం, ఎడమ చేతిలో వెండి శంఖం పట్టుకుని ఉంటాడు. బలభద్రుడు తన ఎడమ చేతిలో బంగారు నాగలిని, కుడి చేతిలో బంగారు గదను పట్టుకుంటాడు. సుభద్ర దేవి కూడా వివిధ ఆభరణాలను ధరిస్తుంది. పాలియ పుష్పలక్, భితార్చ మొహపాత్ర, తలిచ్చ మొహపాత్ర, దైతపతిలు, ఖుంటియా, సేవకులు దేవతలను బంగారు వస్త్రాలతో అలంకరిస్తారు. కులం, మతంతో సంబంధం లేకుండా లక్షలాది మంది భక్తులు ఏకాదశి సాయంత్రం వేళల్లో రథాలపై సునా భేషాను దర్శనం చేసుకునే అవకాశం ఉంది” అని అసిత్ మొహంతి తెలిపారు.

జగన్నాథుని రత్న భాండాగారానికి ఏఎస్ఐ మరమ్మతులు చేయడంతో బంగారు ఆభరణాలను తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్లో నిల్వ చేశారు. పోలీసులు, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో స్టోర్ ఇన్ఛార్జ్ రాళ్లతో కప్పిన బంగారు ఆభరణాలను తీసుకువచ్చి దేవతల అలంకరణ కోసం పుష్పలక, దైతపతి సేవకులకు అప్పగిస్తారు.

**భారీగా ఆస్తులు**

కాగా, పూరీ జగన్నాథుడికి భారీ మొత్తంలో బంగారు ఆభరణాలు ఉన్నాయి. అలాగే పూరీ ఆలయానికి అపారమైన భూమి ఉంది. ఒడిశాలోని 24 జిల్లాల్లో ఆలయానికి దాదాపు 60,426 ఎకరాల భూమి ఉందని అంచనా. అంతేకాకుండా బంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, బిహార్ వంటి ఇతర రాష్ట్రాల్లో ఆలయానికి దాదాపు 395 ఎకరాల భూమి ఉందని న్యాయ శాఖ వర్గాలు తెలిపాయి.



# నేను సాధారణ బౌద్ధ సన్యాసిని

● బర్త్డే జరుపుకోవడం ఇష్టంలేదు ● పుట్టినరోజు వేడుకలలో దలైలామా
● శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో



టిబెట్: బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తన 90వ పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక సందేశాన్ని ఎక్స్లో పంచుకున్నారు. ‘కరుణ, జాలి కలిగిన మంచి హృదయంతో జీవించడం వల్ల మనశ్శాంతిని పొందగలం’ అని పేర్కొన్నారు. హిమాచల్ప్రదేశ్లోని ఉత్తర భారతదేశంలోని ధర్మశాల అనే కొండ పట్టణంలో నివసించే దలైలామా తాను ఒక సాధారణ బౌద్ధ సన్యాసినని, పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఇష్టం లేదని అన్నారు.“నా 90వ పుట్టినరోజు సందర్భంగా టిబెట్తో సహా అనేక ప్రదేశాలలో శ్రేయోభిలాషులు పుట్టిన రోజు వేడుకల కోసం గుమిగూడుతున్నారని నేను అర్థం చేసుకున్నాను. మీలో చాలామంది కరుణ, పరోపకారానికి ఉన్న ప్రాముఖ్యాన్ని హైలైట్ చేసే కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నారని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీరు నా పుట్టినరోజును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నేను కొన్ని ఆలోచనలను పంచుకోవాలనుకుంటున్నాను. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడం, మనస్సు భావోద్వేగాల పనితీరును వివరించే పురాతన భారతీయ జ్ఞానం టిబెటన్ సంస్కృతి వారసత్వంపై దృష్టి పెట్టడం వంటి నా నిబద్ధతలపై నేను దృష్టి సారిస్తాను. మనశ్శాంతి కరుణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రపంచానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బుద్ధుని బోధనలు, శాంతిదేవ వంటి భారతీయ గురువుల ద్వారా తన దైనందిన జీవితంలో దృఢ సంకల్పం, ధైర్యాన్ని పెంపొందించుకుంటాను” అని టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా అన్నారు.



## డిప్లొమోను ఇంటర్‌తో సమానంగా పరిగణించాలి: హైకోర్టు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులను ఇంటర్ అర్హతగా నిర్ణయించిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని ఆదేశించింది. ఇంటర్ అర్హతగా ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లొమో కోర్సు (డీఈఈసెట్-2025) చేసేందుకు అనుమతించడం లేదంటూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్కు చెందిన హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2001లో జారీచేసిన జీవో 112 ప్రకారం పాలిటెక్నిక్ డిప్లొమోను ఇంటర్కు సమానంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది. ప్రైవేటు పట్టా భూముల్లో ప్రధాన, పిల్ల కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం నిర్దేశిస్తున్న నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ చేపట్టి, రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేసుకోవాలని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పరిధిలో చేపడుతున్న కాలువల పనులకు సంబంధించి దాఖలైన వ్యాజ్యంపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల భూముల్లో కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేపట్టి పరిహారం ఇవ్వాలని పేర్కొంది.

# ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ తెలంగాణ పథకాలు
## డిప్యూటీ సీఎం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక పథకాలు తీసుకు వచ్చిందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని ఆయన ఆయన స్పష్టం చేశారు.

ఖమ్మం, జులై 06: ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించు కోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్గా తీసుకుంటున్నాయని వివరించారు.

మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు.

ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు.

రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదని



మండిపడ్డారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయ లేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.

## బిహార్‌లో ఓటర్ల జాబితా వివాదంతో ఈసీ కీలక నిర్ణయం




పాట్నా: బిహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్షను ఈసీఐ నిర్వహిస్తుండటంతో దీనిని సవాలు చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు బిహార్ ఓవైపు సిద్ధపడుతుండగా మరోవైపు ఓటర్ల జాబితాకు సంబంధించిన వివాదం ముదురుతోంది. బిహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్ష ఈసీఐ నిర్వహిస్తుండటంతో దీనిని సవాలు చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా నిబంధనలను సడలిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్లు తమ దరఖాస్తులను సమర్పిస్తే చాలని, ప్రస్తుతం సపోర్టింగ్ డాక్యుమెంట్లు అవసరం లేదని ప్రకటించింది. దీంతో ఓటర్లకు ఉపశమనం కలిగినట్టయింది. బీహార్లో ఎస్ఐఆర్కు ఈసీ ఆదేశించడంపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం పక్షపాతంతో కూడుకున్నదని, రాజ్యాంగవిరుద్ధమని, పేదలు, మహిళలు, వలస ఓటర్లను ఓటింగ్ ప్రక్రియ నుంచి మినహాయించేందుకు ఉద్దేశించినదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఈసీ ఆదేశాలను ఆమె సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే సంస్థ సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఎన్నికలు మరో మూడు, నాలుగు నెలల్లో ఉండగా ఎలాంటి కారణాలు లేకుండా ఎన్నికల కమిషన్ విస్తృత సమీక్షకు ఆదేశించడం సరికాదని, ఇందువల్ల ఎస్సీ, ఎస్టీ, వలస కార్మికులు 3 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోతారని ఏడీఆర్ పేర్కొంది. నిబంధనల సడలింపు

ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఓటర్ రిజిస్ట్రేషన్ ఫామ్ల సమర్పణకు నిబంధనలను సడలించింది. ఓటర్లు తమ దరఖాస్తులతో ఫోటో ఐడెంటిఫికేషన్, ఇతర డాక్యుమెంట్లు జత చేయనక్కరలేదని తెలిపింది. ఎలాంటి అటాచ్మెంట్లు లేకుండా నేరుగా తమ దరఖాస్తులను బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కు సమర్పించవచ్చని తెలిపింది. శనివారం సాయంత్రం వరకూ బిహార్లో అర్హత కలిగిన 14 శాతం మంది ఓటర్లు తమ దరఖాస్తులను సమర్పించారని ఎన్నికల కమిషన్ తెలిపింది.



# బీసీ రిజర్వేషన్ల అమలు భాధ్యతను రాహుల్ తీసుకుంటారా?

- 50 % పైచిలుకు క్యాబినెట్ పదవులను, నామినేటడ్ పదవులను అగ్రవర్ణాల కేటాయించారు
- సామాజిక న్యాయం గురించి ఖర్గే మాట్లాడడం కరెక్టేనా...?
- ఖర్గే రాకతో బీసీల సమస్యలు కనుమరుగయ్యేనా ?
- 42 శాతం బీసీలకు రేజర్వేషన్ల అమలయ్యేనా ?
- తెలంగాణలో గడిచిన 18 నెలల్లో 2 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్
- అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో ఉన్న నాలుగు లక్షల 70 వేల కోట్లు అప్పు 18 నెలల కాలంలో ఆరున్నర లక్షలకు పెరిగింది
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:సూర్యాపేట జిల్లా బీసీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం బ్రహ్మాండపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ , సూర్యాపేట నందు అప్పం శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు.. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగంలో మనం రాసుకున్న సామాజిక న్యాయసాధన కోసం సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృూషి చేస్తుందన్నారు. ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ ఇప్పటికే 29 జిల్లాలలో కమిటీలు పూర్తి చేశామన్నారు బీసీలను బలమైన సంఘటితశక్తిగా మార్చడానికి కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టమన్నారు .

బీసీలను రాష్ట్రంలో దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని అందుకోసం బీసీలు బలంగా, చైతన్యవంతం అయిన సూర్యాపేట జిల్లాలో త్వరలో పూర్తిస్థాయి నియోజకవర్గ పట్టణ డివిజన్ మండల కమిటీలను పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృూష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మొన్నటి ఖర్గే సభలో బీసీలకు తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా లాభ , న్యాయం చేస్తూన్నదో బయటకు తెలియజేయాలని కోరడం జరిగినది.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా తమ మేనిఫెస్టోలో పేర్కొన్నదని స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజిస్ట్రేషన్ ఇస్తానన్న ప్రధాన హామీతో కాంగ్రెస్ ను గద్దెనెక్కించామని గుర్తు చేశారు. 42% రిజర్వేషన్ హామీని అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు .

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుండి 18% తగ్గించడం వలన బీసీలు బీఆర్ఎస్ , కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం జరిగింది. బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ధి కోసం మెలికబెట్టి ముందుకెళ్తే కాంగ్రెస్ కు కూడా బిఆర్ఎస్ పార్టీకి పట్టిన పరిస్థితి ఎదురవుతుందని గుర్తు చేశారు.

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను కేవలం 18 శాతానికి తగ్గించబడ్డాయన్నారు12,750 గ్రామపంచాయతీలలో బీసీలకు కేవలం 2345 స్థానాల ఇవ్వబడ్డాయని మండిపడ్డారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా తాము అనేక ఉద్యమాలు చేశామని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కులగణన పై మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఇది వారి గొప్పతనం కాదని తమ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు.. మంత్రుల శాఖల పంపిణీలో సైతం బీసీలకు తీవ్ర అన్యాయం అవుతుందని దాసు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రధాన,అధిక మొత్తంలో బడ్జెట్ ఉన్న శాఖలను అగ్రవర్ణాలకు కట్టబెట్టి ప్రాధాన్యత లేని శాఖలను బిసి, ఎస్సీ ఎస్టీలకు అప్పజెప్పడం ఏ విధంగా న్యాయమో రేవంత్ చెప్పాలన్నారు .రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా గొంతెత్తుతున్న సామాజిక న్యాయం ఇదేనా అని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పక అమలు చేయకపోతే బీసీ సమాజం తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు. కేంద్రం కావచ్చు రాష్ట్రం.కావచ్చు బీసీల హక్కులకు జీవో జారీ చేయకపోతే వాటి ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే రాష్ట్రంలో బీసీ ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను సామాజిక ఉద్యమ సంఘాలను కుల సంఘాలను సరిగ్గా సామాన్యం చేయకుండానే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చేసిన అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. జరుగుతున్న పరిణామాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి విధంగా తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర నాయకులు సట్ల ప్రభాకర్ మరియు రాష్ట్ర యువ నాయకులు సాయికిరణ్ పొడకంటి, రవి, కడారీ బిక్షం, చలమల నర్సింహులు, ఎల్లె సత్యనారాయణ, మిర్యాల గోపాలకృూష్ణ, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు, చిలువేలు నరసింహ రావు, కరుణ కుమార్, పిల్లట్ల లింగయ్య, దాసరాజు జయరాజు, అంజి బాబు, ఆరాల రమేష్, బెల్లి వీరయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నేలచర్ల మధు, కళింగం, వనం శ్రీనివాస్, విష్ణు, పాల్గొన్నారు.

## ‘పార్టీ ఉందని పిలిచి.. చంపి గొయ్యి తీసి పాతెట్టాడు..!’
### చెల్లితో మాట్లాడుతున్నాడని దారుణం



ఏపీ బ్యూరో ప్రతినిధి: విజయవాడలోని పి.వేమవరం గ్రామానికి చెందిన నొక్కు కిరణ్ కార్తీక్ తన తండ్రితో కలిసి గ్రామంలో సివిల్ కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడు. అదే గ్రామానికి నులకతట్టి కృష్ణ ప్రసాద్ చెల్లితో కిరణ్ కార్తీక్ తరచూ ఫోన్ మాట్లాడుతుండేవాడు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణ ప్రసాద్.. కిరణ్ కార్తీక్కు వార్నింగ్ ఇచ్చాడు. అయినప్పటికీ వారిద్దరి మధ్య ఫోన్ సంభాషణలు కొనసాగడంతో కిరణ్ కార్తీక్పై కృష్ణ ప్రసాద్ కక్ష పెంచుకున్నాడు. తన చెల్లి భవిష్యత్తు పాడవుతుందన్న భయం, ఉక్రోషంతో గ్రామానికి చెందిన వినోద్ ద్వారా గత నెల 24 వ తేదీ రాత్రి కిరణ్ కార్తీక్ను పార్టీ ఉందని పిలిచి బ్రహ్మానందపురం జగనన్న కాలనీ లే అవుట్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ కిరణ్ కార్తీక్పై దాడి చేసి కొట్టి, పిక నులిమి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం గొయ్యి తీసి పాతిపెట్టారు. దీంతో తమ కుమారుడు కనిపించడం లేదని జూన్ 27వ తేదీన కిరణ్ కార్తీక్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సామర్లకోట పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో నిందితులు కృష్ణ ప్రసాద్, వినోద్ లు హత్య చేసిన విషయాన్ని గ్రామ రెవిన్యూ అధికారికి చెప్పారు. ఎమ్మార్వో సమక్షంలో మృత దేహాన్ని పాతిపెట్టిన ఘటన స్థలాన్ని నిందితులు పోలీసులకు చూపించారు. నిందితుల నుంచి వివరాలు సేకరించిన పోలీసులు వారిని కోర్టులో హాజరు పరిచారు. ఘటన స్థలానికి చేసుకున్న మృతుని కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. తన కుమారుడు వారి వద్ద పని చేసే కూలీలకు డబ్బులు ఎక్కువ ఇచ్చాడని మందలించానని తనపై కోపంతో ఎక్కడికైనా వెళ్లి ఉంటాడని అనుకున్నామని, కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదని మృతుని తండ్రి వీర వెంకటరమణ వాపోయాడు. తన కుమారుడి హత్య చేసిన నిందితులకు ఆశ్రయం కల్పించిన వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కూడా కఠినంగా శిక్షించాలని మృతుని తండ్రి వీర వెంకట రమణ డిమాండ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ తెలిపారు.

# ఈ నెలాఖరులోపు అన్ని పదవుల భర్తీకి కాంగ్రెస్ ప్లాన్..!

### ఏయే పోస్టులను భర్తీ చేయబోతున్నారు, రేసులో ఉన్న ఆశావహులెవరు..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సాధ్యమైనంత తొందరగా లోకల్ బాడీ పోల్స్ నిర్వహించాలి. కానీ అంతకంటే ముందే అన్ని పదవులు భర్తీ చేయాలని ప్లాన్ చేస్తోంది రేవంత్ సర్కార్. పార్టీ పదవులతో పాటు ప్రభుత్వంలోని పోస్టులన్నీ ఫిలప్ చేసేందుకు రంగం సిద్ధమైందట. ఈ నెలాఖరులోపు అన్ని పోస్టుల పంపకాలు పూర్తి చేయాలని..స్వయంగా ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేనే డెడ్ లైన్ పెట్టారట. దీంతో కాంగ్రెస్లో పదవుల పంపకాలపై ఆశలు చిగురిస్తున్నాయి. ఇంతకీ ఏయే పోస్టులను భర్తీ చేయబోతున్నారు? పదవుల రేసులో ఉన్న ఆశావహులెవరు?

ఏడాదిన్నరగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలు నెరవేరబోతున్నాయి. ఇటు పార్టీ పదవులు, అటు ప్రభుత్వంలోని కార్పొరేషన్ పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. నామినేటెడ్ పదవుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదే పదే మంత్రులకు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మంత్రులు చొరవ తీసుకుని..పార్టీలో పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని పలుమార్లు చెబుతూ వచ్చారు. లేటెస్టా గాంధీభవన్లో జరిగిన పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారట. అంతేకాదు పోస్టుల భర్తీపై డెడ్ లైన్ కూడా పెట్టారంటున్నారు. ఈ నెలాఖరులోపు నామినేటెడ్ పోస్టుల జాబితా సిద్ధం చేసి పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పిన ఖర్గే..అందుకోసం పీసీసీ చీఫ్ బాధ్యత తీసుకొని పనిచేయాలని ఆదేశించారట.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లోకల్ బాడీ ఎన్నికలకు నిర్వహించాలని భావిస్తోంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో సెప్టెంబర్లోగా లోకల్ బాడీ ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆగస్టో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టేందుకు రంగం సిద్ధం అవుతోందట. అయితే ఈ లోపు పార్టీ నాయకత్వాన్ని ఎన్నికల సమరానికి రెడీ చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా ఇంకా నామినేటెడ్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ చేయకపోవడంతో నేతలు నారాజ్లో ఉన్నారు. దీంతో సెకండ్ గ్రేడ్ లీడర్లను సంతృప్తి పరిచేందుకు ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనుకుంటున్నారట.

ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో 38 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేసిన సీఎం రేవంత్..మిగిలిన పదవులను కూడా పంచేయాలనుకుంటున్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీలను భర్తీ చేయాలని చూస్తోంది ప్రభుత్వం. అన్ని కార్పొరేషన్ ఛైర్మన్లు, కమిటీలు, డైరెక్టర్లు కలిపి దాదాపు వంద మంది నేతలను అకామిడేట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.

ఇక మంత్రిపదవి రాని వారిని క్యాబినెట్ ర్యాంకున్న కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమించాలని పార్టీ నాయకత్వం ఆలోచన చేస్తోంది. అందుకు అనుగుణంగా మల్లికార్జున ఖర్గే స్వయంగా మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న ఆరుగురు నేతలను పిలిచి మీకు బెర్త్ కల్పించలేమని చెప్పేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ పదవిని ప్రేమ్సాగర్ రావుకు, ఆర్టీసీ లేదా ఫ్యూచర్ సిటీ కార్పొరేషన్ను మల్రెడ్డి రంగారెడ్డికి, రామ్మోహన్రెడ్డి, బాలునాయక్, ఆదిశ్రీనివాస్, సుదర్శన్రెడ్డిలకు కూడా పలు



కార్పొరేషన్ పోస్టులను ఆఫర్ చేశారట. ఇక మిగిలిన మూడు మంత్రి పదవులను కూడా ఈ నెలాఖరులోపు భర్తీ చేసే అవకాశాలున్నాయి. ఈ నెల మూడో వారానికి ఆషాడ మాసం ముగియనుంది. శ్రావణం వచ్చాక మంచి రోజు చూసుకొని క్యాబినెట్ విస్తరణ చేసి..ఆగస్టో లోకల్ బాడీ ఎన్నికల సమరానికి వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారట. స్వయంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశించిన నేపథ్యంలో ఈ నెలాఖరులోపు నామినేటెడ్ పోస్టులపై భారీగా ఆశలు పెట్టుకున్నారట నేతలు. పార్టీ పదవులు, కార్పొరేషన్ పోస్ట కోసం లాబీయింగ్ చేస్తున్నారట. అధ్యక్షుడి ఆదేశాల ప్రకారం నెలాఖరులోపు పదవుల పంపకం పూర్తి అవుతుందా..? మరోసారి పిక్చర్ అబీ బాకీ హై అంటారా అనేది చూడాలి.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు బిగ్ అప్డేట్..
### స్వామివారి ‘ఉచిత స్పర్శ దర్శనం’కోసం మొబైల్‌లో టికెట్లు ఇలా బుక్ చేసుకోండి..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శ్రీశైలం వెళ్లే భక్తులకు దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. శ్రీశైలం మహాక్షేత్రంలో కొలువుదీరిన మల్లికార్జున స్వామిని స్పర్శ దర్శనం చేసుకోవడం భక్తులు ఎంతో ఇష్టంగా భావిస్తారు. అయితే, గత ఆర్నెళ్ల క్రితం ఈ దర్శనాన్ని నిలిపివేశారు. ఈనెల 1వ తేదీ నుంచి ఉచిత స్పర్శ దర్శనంను పున: ప్రారంభించారు. ఈ క్రమంలో భక్తుల నుంచి అనూహ్య స్పందన వస్తుందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆన్లైన్లోనే ఉచిత స్పర్శ దర్శనం కోసం టోకెన్లను జారీ చేస్తున్నట్లు తెలిపారు.శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మల్లన్న స్వామి ఉచిత స్పర్శ దర్శనాన్ని వారంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు అనుమతిస్తారు. ఈ నాలుగు రోజులు మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 3.45 గంటల వరకు ఉచిత స్పర్శ దర్శనంకు అవకాశం కల్పిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది, దసరా ఉత్సవాలు, శ్రావణ, కార్తిక మాసాలు, ప్రభుత్వ సెలవు రోజుల్లో ఈ దర్శనం ఉండదని ఆలయ ఈవో తెలిపారు.ఆన్లైన్లో భక్తుల ఆధార్ కార్డు ద్వారా ఉచిత స్పర్శ దర్శనం టోకెన్లు పొందేలా ఏర్పాటు చేశారు. ఉచిత స్పర్శ దర్శనం ఆన్ లైన్ టోకెన్ విధానాన్ని ఎవరైనా దుర్వినియోగం చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆలయ ఈవో హెచ్చరించారు. ఇక నుంచి భక్తులు ఆన్ లైన్ లో టోకెన్ పొంది శ్రీ స్వామివారి ఉచిత స్పర్శ దర్శనానికి రావాలని ఈవో శ్రీనివాసరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు. వెబ్సైట్లో ఉచిత స్పర్శ దర్శనం టోకెన్లు పొందాలని సూచించారు.

**ఈ రెండు వెబ్సైట్స్లో ఏదో ఒకటి ఓపెన్ చేయాలి.**

- మెయిన్ పేజీలో మెనూ బార్లో ‘ఆన్లైన్ బుకింగ్’ అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.
- ‘దర్శన్ టికెట్లు’ అనే ఆప్షన్ వస్తుంది.. దానిపై క్లిక్ చేస్తే మరో పేజీ ఓపెన్ అవుతుంది.
- మీరు కొత్తవారు అయితే మీ పేరుపై ఒక అకౌంట్ను క్రియేట్ చేసుకోవాలి.
- గతంలో అకౌంట్ ఉన్నట్లయితే మొబైల్, పాస్వర్డ్తో సైన్ఇన్ అవ్వాలి.
- మీ పేరుపై ఓపెన్ అయిన అకౌంట్ మెయిన్ పేజీలో ‘సేవాస్ అండ్ దర్శనం’
- అనే ఆప్షన్ కింద ‘బుక్ నౌ’ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.
- అందులో ‘దర్శన్’ అనే ఆప్షన్ కింద ‘బుక్ నౌ’పై నొక్కాలి. అప్పుడు ఓపెన్ పేజీలో ‘ఫ్రీ స్పర్శ దర్శనం’ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని సెలెక్ట్ చేయాలి.
- అందులో మీరు వెళ్లే తేదీ, ఎంత మంది వెళ్తున్నారు. జెండర్ నమోదు చేయాలి. ఆపై మీ దగ్గర ఉన్న ఐడీ ప్రూవ్ (ఆధార్, పాన్, ఓటర్ ఐడీ మరికొన్ని) ఎంచుకొని దాని సంఖ్యను నమోదు చేయాలి.
- చివరిగా నోట్లో వివరాలు చదివి కన్ఫర్మ్ బుకింగ్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.
- ఆన్లైన్లో మీ ఉచిత స్పర్శ దర్శనం టికెట్ బుక్ అవుతుంది.



# ‘రఫేల్‌పై చైనా కుయుక్తులు..
## విదేశా ల్లో దుష్ప్రచారం

న్యూఢిల్లీ : ఫ్రాన్స్ తయారీ ప్రతిష్ఠాత్మక రఫేల్ యుద్ధ విమానాల విషయంలో చైనా కుయుక్తులు పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల అనంతరం.. రఫేల్ పనితీరుపై సందేహాలు వ్యాప్తి చేసేందుకు యత్నిస్తోందని ఫ్రాన్స్ సైనిక, నిఘా విభాగం అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఫ్రాన్స్ ఫ్లాగ్షిప్ యుద్ధ విమానం ఖ్యాతిని, విక్రయాలను దెబ్బతీసేందుకు బీజింగ్ యత్నిస్తోందని, దీని కోసం తన రాయబార కార్యాలయాలను ఉపయోగించుకుంటున్నట్లు వారు భావిస్తున్నారు.

ఇప్పటికే రఫేల్ కోసం ఆర్డర్ చేసిన దేశాల్లో.. ముఖ్యంగా ఇండోనేషియాలో చైనా దుష్ప్రచారం చేస్తున్నట్లు ఫ్రాన్స్ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించిందని ఓ వార్తాసంస్థ పేర్కొంది. చైనా దౌత్య కార్యాలయాల్లోని రక్షణశాఖ అధికారులు.. యుద్ధక్షేత్రంలో రఫేల్లు పేలవంగా పనిచేశాయని చెబుతూ వాటి అమ్మకాలను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని తెలిపింది. ఇప్పటికే ఆర్డర్ చేసిన దేశాలకు.. మరిన్ని రఫేల్లు కొనుగోలు చేయొద్దని, ఆసక్తి చూపుతున్న ఇతర దేశాలకు చైనా తయారీ యుద్ధ విమానాలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.ఇటీవల ఉద్రిక్తతల సమయంలో భారత్కు చెందిన 5 యుద్ధ విమానాలను నేలకూల్చామని, వాటిలో మూడు రఫేల్లు ఉన్నాయని పాక్ తెలిపింది. యుద్ధ విమానాలు కోల్పోయిన విషయాన్ని అంగీకరించిన భారత్.. వాటి సంఖ్యపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. భారత్ మూడింటిని కోల్పోయినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిలో ఒకటి రఫేల్ ఉందని ఫ్రాన్స్ వైమానిక దళ చీఫ్ జనరల్ జెరోమ్ బెల్లాంజర్ వెల్లడించారు. యుద్ధక్షేత్రంలో రఫేల్కు నష్టం వాటిల్లడం ఇదే మొదటిసారని సమాచారం. ఈ క్రమంలోనే వాటిని కొనుగోలు చేసిన దేశాలు.. పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తినట్లు ఫ్రాన్స్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే రఫేల్ ప్రతిష్ఠకు భంగం వాటిల్లకుండా కాపాడేందుకు ఫ్రాన్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్, దాని మిత్రదేశమైన చైనా నుంచి ఆన్లైన్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. భారత్- పాక్ ఉద్రిక్తతల వేళ కొత్తగా వెయ్యికిపైగా సోషల్ మీడియా ఖాతాలు పుట్టుకొచ్చాయని, చైనా సాంకేతికతపై కథనాలు వ్యాప్తి చేశాయని తెలిపారు. అయితే.. ఈ ఆరోపణలను చైనా కొట్టిపారేసింది. తమ సైనిక ఎగుమతుల విషయంలో బాధ్యతాయుతమైన విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది.బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే.. చైనా గూఢచర్య కేంద్రం..!

ఫ్రాన్స్కు చెందిన దసో ఏవియేషన్ ఇప్పటివరకు 533 రఫేల్లను విక్రయించింది. ఈజిప్ట్, భారత్, ఖతార్, గ్రీస్, క్రొయేషియా, యూఏఈ, సెర్బియా వంటి దేశాలు కొనుగోలు చేసిన జాబితాలో ఉన్నాయి. ఇండోనేషియా 42 యుద్ధ విమానాలకు ఆర్డర్ చేసింది. ప్రత్యామ్నాయాల గొప్పతనాన్ని, ముఖ్యంగా చైనా డిజైన్ను ప్రోత్సహించే క్రమంలో తప్పుడు ప్రచారం ద్వారా రఫేల్ను లక్ష్యంగా చేసుకున్నారని ఫ్రాన్స్ రక్షణ శాఖ ఆరోపించింది. “రఫేల్ను కొంతమంది యాదృచ్ఛికంగా లక్ష్యంగా చేసుకోలేదు. శక్తిమంతమైన ఈ యుద్ధ విమానం.. ఫ్రాన్స్ సామర్థ్యానికి ప్రతీక. దీన్ని టార్గెట్ చేసుకోవడం ద్వారా.. మా దేశ విశ్వసనీయతను దెబ్బతీసేందుకు యత్నించారు” అని పేర్కొంది. ఆసియా దేశాలతో ఫ్రాన్స్ భద్రతా సంబంధాలను బలహీనపర్చాలని చైనా యత్నిస్తోందేమోనని లండన్లోని ‘రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్స్టిట్యూట్’లో ఎయిర్పవర్ స్పెషలిస్ట్ జస్టిన్ బ్రాంక్ అంచనా వేశారు.

# స్టాలిన్ పోరాటం వేరు..

- మాది పరిమితమైన హిందీ వ్యతిరేకతే
- హిందీని బలవంతం పై రెండు దశాబ్దాలుగా కేంద్రంతో విభేదిస్తున్న స్టాలిన్
- ఉద్ధవ్, రాజ్ ఒకే వేదికపై కలుసుకోవడం పై హర్షం



ముంబై: ఇరవై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఠాక్రే సోదరులు ఉద్ధవ్, రాజ్ తొలిసారి మరాఠీ విజయోత్సవ వేడుకల్లో వేదికను పంచుకోవడం అందరిలోనూ ఆసక్తిని కలిగించింది. మహారాష్ట్ర రాజకీయాలు కీలక మలుపు తిరగున్నాయనే సంకేతాలను ఠాక్రే సోదరుల వ్యాఖ్యలు అందించాయి. ఇదే సమయంలో భాషాపరమైన హక్కుల కోసం డీఎంకే చేస్తున్న పోరాటం రాష్ట్రాల ఎల్లలు దాటి మహారాష్ట్రలో నిరసనల ప్రకంపనలు సృష్టించాయంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. ఠాక్రే సోదరులను అభినందించారు.దీనిపై ఉద్ధవ్ శివసేన తాజాగా స్పందించింది. హిందీ అంశంపై తమ వైఖరి, తమిళనాడు సీఎం వైఖరి వేర్వేరని, తాము హిందీకి వ్యతిరేకం కాదని, తమ వ్యతిరేకత పరిమితమైనదని ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ తెలిపారు.‘హిందీపై వారి (డీఎంకే) వ్యతిరేకత వేరు. హిందీ మాట్లాడం, ఎవరినీ మాట్లాడనీయమనే విధానం వారిది. కానీ ఇక్కడ మహారాష్ట్రలో అది మా విధానం కాదు.మేము హిందీ మాట్లాడతాం. కానీ ప్రాథమిక పాఠశాలల్లో హిందీని బలవంతంగా రుద్దడానికి మేము వ్యతిరేకం. మా పోరాటం ఇంతవరకే పరిమితం’ అని సంజయ్ రౌత్ చెప్పారు. హిందీ మాట్లాడకుండా తాము ఎవరినీ అడ్డుకోమని, తమకు హిందీ సినిమాలు, హిందీ థియేటర్లు, హిందీ మ్యూజిక్ ఇక్కడ ఉన్నాయని రౌత్ వివరించారు. కేవలం ప్రైమరీ పాఠశాలల్లో హిందీని బలవంతంగా రుద్దరాదన్నదే తమ పోరాటమని చెప్పారు.

హిందీని బలవంతంగా రుద్దడంపై రెండు దశాబ్దాలుగా కేంద్రంతో విభేదిస్తున్న స్టాలిన్ శనివారంనాడు ఒక ట్వీట్లో ఉద్ధవ్, రాజ్ ఒకే వేదికపై కలుసుకోవడం, విజయోత్సవం జరుపుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ సోదరులు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. భాషాపరమైన హక్కుల కోసం డీఎంకే దశాబ్దాలుగా పోరాటం సాగించి, ఆ ప్రయత్నాలను తిప్పికొడుతోందని, ఇప్పుడు రాష్ట్రాల ఎల్లలు దాటి మహారాష్ట్రలో నిరసనలు వెల్లువెత్తాయని అన్నారు. హిందీ ఇంపొజిషన్కు వ్యతిరేకంగా సోదరుడు ఉద్ధవ్ నాయకత్వంలో విక్టరీ ర్యాలీ జరగడం ఎంతో ఉత్సుకత కలిగించిందని ఆ ట్వీట్లో పేర్కొన్నారు.



# రొట్టెల పండుగ

## మత సామర్యానికి ప్రతీక

**అంగరంగ వైభవంగా ప్రారంభం**

**ఐదురోజులపాటు పండుగ నిర్వహణ**

మత సామరస్యానికి ప్రతీక. ఈ పండగ నెల్లూరులో అత్యంత వైభవంగా జరుగుతోంది. కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తాయి. అలాగే మరికొన్ని వేడుకలు కొంత మంది మాత్ర ేమే జరుపుకొంటారు. నెల్లూరులో జరిగే ఈ రొట్టెల పండుగకు నెల్లూ రుకే ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చింది. ఈ పండుగకు దేశం నలుమూలల నుంచే కాదు.. ఇతర దేశాల నుంచి సైతం భక్తులు తరలి వస్తుం టారు. గతంలో ఈ పండగ











మూడ్రోజులు మాత్రమే జరిగేది.

### చారిత్రక నేపథ్యమే

కోరిన కోర్కెలు తీర్చే.. సంబరాల రొట్టెల పండుగ ప్రతి ఏటా మొహర్రం నెల ప్రారంభమయిన తర్వాత వచ్చే పదకొండో రోజు నుంచి మూడ్రోజుల పాటు జరుగుతోంది. ఈ పండుగ వెనుక ఘనమైన చారిత్రక నేపథ్యమే ఉంది. ఈ పండగకు మూడొందల అరవై సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. 1651లో సౌదీలోని మక్కా షరీఫ్ నుంచి పన్నెండు మంది వీరులు సంచరిస్తూ భారత దేశానికి వచ్చారు. ఆ సమయంలో కర్ణాటక ప్రాంతాన్ని హైదర్ ఆలీ పరిపాలిస్తున్నారు. అదే సమయంలో నెల్లూరు ప్రాంతంలో నవాబుల పాలన ఉండేది. సరిగ్గా అదే సమయంలో వివిధ ప్రాంతాల్లో మత విబేధాలు రాజుకున్నాయి. తమిళనాడులో వాలాజా రాజులపై దండెత్తేందుకు బీజాపూరు సైన్యం బయల్దేరింది. వారితోపాటే ప్రచారానికి వచ్చిన మక్కావీరుల బృందం సైతం వారితో అడుగులు కలిపింది. వాలాజాకు గుర్రాలపై నెల్లూరు మీదుగా వెళ్తుండగా.. కొడవలూరు మండలం గండవరం వద్ద తమిళనాడు సైన్యం ఎదురైంది. దీంతో రెండు వర్గాల మధ్య హోరాహోరీ యుద్ధం జరిగింది.

ఈ కదనరంగంలో ఆ పన్నెండు మంది వీరుల తలలు గండ వరంలో నేలరాలాయి. మొండాలు మాత్రం గుర్రాలపైనే నెల్లూరులోని స్వర్ణాల చెరువు వద్దకు చేరినట్లు చరిత్ర చెబుతోంది. బారా అంటే పన్నెండు... షహీద్ అంటే అల్లా ధ్యాసలో సమాజం కోసం సర్వస్వం త్యాగం చేసి అమరులైన వారని అర్థం. అయితే ఆ స్వర్ణాల చెరువు వద్ద నిత్యం దుస్తులు ఉతికే ఒక రజక దంపతులకు ఓ రోజు రాత్రి కలలో ఈ మృత వీరులు కన్పించారట. అప్పటికి నెల్లూరును పాలిస్తున్న ఆర్కట్ రాజు భార్య అనారోగ్యంతో ఉందని... మా శవాలు కలిసిన ప్రాంతంలోని మట్టిని తీసుకెళ్లి ఆమెకు బొట్టు పెడితే రాజు భార్య అనారోగ్యం తగ్గుతుందని కలలో కనిపించి చెప్పారట. ఈ విషయాన్ని రాజభటుల ద్వారా రాజుకు వారు తెలియజేశారు. దీనిపై రాజు కూడా సానుకూలంగా స్పందించారు. ఆ కొద్ది రోజులకే ఆమె అనారోగ్యం తగ్గిపోయిందని సమాచారం. దీంతో రాజు, రాణి ఇద్దరూ ఈ చెరువు దగ్గరకొచ్చి మత ప్రచారకులు మట్టిలో కలిసిన చోట దర్గాలు కట్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలా పూజలు చేసేందుకు వచ్చేటప్పుడు తమతోపాటు తెచ్చుకున్న రొట్టెలను అక్కడే తిని, మిగిలిన వాటిని అక్కడి వారికి పంచేవారట. అలా అలా.. చెరువు దగ్గర రొట్టెలు తినటం, పక్కవారికి ఇవ్వటం ద్వారా రొట్టెల పండుగ జరుగుతోంది.

### మరో కథనం

అలాగే మరో కథనం కూడా ప్రచారంలో ఉంది. అదేమిటంటే.. ప్రస్తుతం దర్గా ఉన్న ప్రాంతం నుంచి ప్రయాణించే యాత్రికులు

## కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వాసం

రొట్టెలు పంచితే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులకు గట్టి నమ్మకం ఏర్పడింది. అలా కోర్కెలు తీరిన వారు కొత్తవారికి రొట్టెలను పంపిణీ చేస్తారు. ఎంతో నమ్మకం ఉండబట్టే ప్రతిఏటా బారాషహీద్ దర్గాకు వస్తుంటామని భక్తులు చెప్తున్నారు. భక్తులు తమ కోర్కెలు తీరినందుకు గుర్తుగా ఏటా గోధుమ రొట్టెలను మొక్కులుగా చెల్లిస్తారు.





ఇక్కడ కాసేపు కూర్చుని సేద తీరేవారట. వారు తమ వెంట తెచ్చుకున్న రొట్టెలను చెరువు దగ్గర తిని, చెరువులోని నీళ్లు తాగి వెళ్లేవారట. అలా దర్గా దగ్గర రొట్టెలు తిని, చెరువులో నీళ్లు తాగితే శుభం జరిగేదని.. అనారోగ్యంతో ఉన్న వారికి స్వస్థత చేకూరేదని భక్తుల్లో ఓ విధమైన నమ్మకం కల్గింది. అలా దర్గాకు ప్రాచుర్యం జరిగిన కొన్నాళ్లకు నెల్లూరు జిల్లా ఆర్కాట్ నవాబుల పాలన కిందకు వచ్చింది. ఓసారి నవాబు తన భార్య బేగంతో కలిసి ఉదయగిరికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు బారా షహీద్ దర్గా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో నవాబు భార్య కాలు తట్టుకుని కింద పడ్డారు. తర్వాత అక్కడ్నుంచి తమ రాజధానికి వెళ్లారు.

కొన్నాళ్లకు నవాబు భార్యకు జబ్బు చేసి మంచాన పడింది. ఎంతకీ నయం కాలేదు. బేగం కాలు తట్టుకుని కింద పడిన చోట పన్నెండు సమాధులున్నాయని, ఆ ప్రదేశాన్ని తవ్వించి అభివృద్ధి చేస్తే జబ్బు తగ్గుతుందని ఓ దివ్యమూర్తి కలలోకి వచ్చి నవాబుకు చెప్పిందట. దీంతో వెంటనే ఆయన సమాధులను వెలికి తీసి, దర్గాను నిర్మించారు. ఇది జరిగిన కొన్నాళ్లకు బేగం వ్యాధి పూర్తిగా నయమైపోయింది. దర్గా ప్రాశస్త్యం అనతి కాలంలోని ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించింది. మొక్కులపై ఇక్కడకు వచ్చే వారి సంఖ్య ఎక్కువైంది. దర్గాలో అమర



వీరుల సమాధులను దర్శించుకుని, తమ వెంట తెచ్చుకున్న రొట్టెల్ని భుజించి నెల్లూరు చెరువు (స్వర్ణాల చెరువు) లో నీళ్లు తాగేవారు. రొట్టెల రూపంలో ఎలాంటి కోర్కెలైనా నెరవేరుతున్నాయన్న ప్రచారం వ్యాపించింది. అలా రొట్టెల పండుగ రూపం సంతరించుకుంది..

### కోర్కెల్లో కూడా రకరకాలు

ఒక్కొక్కరికి ఒక్కో కోరిక ఉంటుంది. ముఖ్యంగా పెళ్లి, ఉద్యోగం, ఆరోగ్యం, సౌభాగ్యం, వ్యాపారం, విదేశీయానం తోపాటు సంతాన రొట్టెలు బాగా ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటితో పాటు వివిధ కోరికలను బట్టి రొట్టెలు పంచుతుంటారు.

### తరలివచ్చేఅన్ని మతాలవారూ

మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. దర్గా అనగానే సహజంగా ఎవ్వరైనా సరే.. ఒక మతానికి సంబంధించిన అంశంగా భావిస్తారు. కానీ నెల్లూరు బారాషహీద్ దర్గా విషయంలో మాత్రం అదే మీలేదు. ఇక్కడ జరిగే రొట్టెల పండుగకు అన్ని మతాలవారూ తరలివస్తారు. ప్రతి ఏటా తాము కోరిన కోర్కెలు తీరినందుకో లేక కొత్తగా కోర్కెలు కోరుకునేందుకో వస్తూనే ఉంటారు. దీంతో ఏటేటా భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతూనే ఉంది.

### గంధ మహోత్సవం వేడుక

ఇక గంధ మహోత్సవం వేడుకను కనులారా వీక్షించేందుకు భక్తులు తెల్లవార్లూ జాగారం చేస్తారు. మత పెద్దలు తెచ్చే గంధం కోసం భక్తులు వేయికళ్లతో ఎదురు చూస్తారు. గంధం తీసుకురాగానే భక్తులు దాన్ని అందుకునేందుకు పోటీపడతారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద బారాషహీద్ దర్గాలోని రొట్టెల పండగలోని ప్రధాన ఘట్టం గంధ మహోత్సవం. నెల్లూరు కోటమిట్టలోని అమినీయా మసీదులో కొంతమంది మైనార్టీ నేతలు మొత్తం పన్నెండు మంది సభ్యులు కలిసి పన్నెండు బిందెలలో గంధాన్ని కలుపుతారు. తర్వాత మేళతాలాల మధ్య ఉప్పొంగిన భక్త జనం మధ్య కోలాహలంగా గంధాన్ని దర్గా దగ్గరకు తీసుకొస్తారు. పూలతో అలంకరించిన గంధం బిందెలను ఊరేగింపుగా తెస్తుంటే ముందు భాగంలో మేళతాళాలు, ఫకీర్ల జరుబులు, విన్యాసాలు అందరినీ అలరిస్తుంటాయి. మొదటి బిందె గంధాన్ని పన్నెండు సమాధులకు లేపనం చేసి, మిగతా పదకొండు బిందెల గంధాన్ని భక్తులకు పంచిపెడతారు. ఈ గంధాన్ని తమ దగ్గరుంచుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.





## కొత్తగా కోర్కెలు కోరుకునే వారు..

అప్పటికే ఆ కోరిక తీరిన వారి చేతుల మీదుగా రొట్టెలను అందుకుంటారు. కోర్కె తీరిన వారు స్వయంగా అయిదు రొట్టెలను తయారు చేస్తారు. ఒకదాన్ని ఇంట్లో ఉంచి, మిగిలిన నాలిగింటినీ దర్గా దగ్గరకు తీసుకువస్తారు. సమాధుల్ని దర్శించుకుని చెరువు వద్దకు తీసుకెళ్తారు. నీళ్లను తలపై చల్లుకుని, కోర్కెలు నెరవేరాలంటూ వాటిని అవి కావాల్సిన వారికి అందజేస్తారు. ఎన్ని కోర్కెలు కోరుకున్నా.. ఒక్కో కోరికకు ఐదు రొట్టెలు పంచాల్సి ఉంటుంది

# 600 టార్గెట్ చూస్తే ఇంగ్లాండ్‌కు భయమే!




ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లాండ్తో తొలి టెస్టులో 371 పరుగులను లక్ష్యంగా ఉంచినా భారత్ కు విజయం వరించలేదు. ఇప్పుడు రెండో మ్యాచ్లో ఏకంగా 600ం పరుగులను టార్గెట్గా పెట్టి.. కీలకమైన మూడు వికెట్లు తీసి ఇంగ్లాండ్పై టీమ్ఇండియా పట్టు సాధించింది. ఎడ్జ్బాస్టన్లో తొలి విక్టరీ దక్కాలంటే చివరి వికెట్ పడే వరకూ ప్రత్యర్థిని తేలిగ్గా తీసుకోవద్దని గత చరిత్ర చెబుతోంది. ఇంగ్లాండ్ డ్రా వైపు వెళ్తుందా? అంటే చెప్పలేం. ఇప్పటి వరకైతే వారు 'బజ్బాల్'నే ఫాలో అవుతున్నారు.

మనకు తిరుగులేదు..

టీమ్ఇండియా టెస్టు చరిత్రలో.. 500 నుంచి 600 పరుగుల మధ్య లక్ష్యాన్ని ఉంచి ఒక్కసారి కూడా ఓడిపోలేదు. 10 టెస్టుల్లో 9 విజయాలను నమోదు చేసింది. ఒక్క దానిని డ్రా చేసుకుంది. 2009లో న్యూజిలాండ్కు 617 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. కానీ, కివీస్ 281/8 స్కోరుతో ఐదో రోజును ముగించడంతో డ్రా అయ్యింది. అదీనూ న్యూజిలాండ్ సొంతగడ్డపైనే. ఇప్పుడు ఇంగ్లాండ్ పిచ్పైనే టీమ్ఇండియా 600ం టార్గెట్ను ఉంచింది. ఇప్పటికే మూడు వికెట్లు తీయడంతో ఇవాళ ఆఖరి రోజు ఏడు వికెట్లు పడగొడితే విజయం మనదే. అయితే, తొలి ఇన్నింగ్స్ మాదిరిగా భారీ భాగస్వామ్యం నమోదు కాకుండా చూడాలి. జేమీ స్మిత్ - హ్యారీబ్రూక్ రోజంతా ఆడేసే బ్యాటర్లు. వీరిని త్వరగా ఔట్ చేస్తే మ్యాచ్ టీమ్ఇండియాదే. ఇప్పుడిక భారమంతా బౌలర్లదే. సిరాజ్, ఆకాశ్ దీప్ మంచి రిథమ్లో ఉన్నారు. స్పిన్కు అనుకూలిస్తే మాత్రం జడేజా, సుందర్ను ఆపడం ఇంగ్లాండ్కు పెద్ద సవాలే అవుతుంది.

ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్కు గతంలో వంద ఓవర్లలోనే 600 పైచిలుకు పరుగులు చేసిన అనుభవం ఉంది. కానీ, అది తొలి ఇన్నింగ్స్. అప్పుడు పెద్దగా ఒత్తిడి ఉండదు. కానీ, రెండో ఇన్నింగ్స్.. అదీనూ ఐదో రోజు ఛేదించడమంటే తేలికేం కాదు. ఇప్పుడు భారత్పై ఇంకా 536 పరుగులు చేయాల్సి ఉంది. కీలకమైన బెన్ డకెట్, జాక్ క్రాలీ, రూట్ వికెట్లను చేజార్చుకుంది. ఇంతకుముందు 370ం లక్ష్యాలను మాత్రమే ఇంగ్లాండ్ అలవోకగా ఛేదించింది. అది కూడా టీమ్ఇండియాపైనే కావడం గమనార్హం. కానీ, ఇలా 600ం స్కోరు ఉన్నప్పుడు మాత్రం ఆ జట్టుకు అత్యధికంగా ఓటములే ఎదురయ్యాయి.

ఒక్కసారి మాత్రమే డ్రా చేసుకోగలిగింది. బజ్బాల్ ఆడటం మొదలు పెట్టిన తర్వాత కూడా ఆ జట్టుకు (2024లో) ఓటమి తప్పలేదు.

## భారత రత్న ఉంటే.. ఇన్ని బెనిఫిట్స్ ఉన్నాయా.. చూస్తే షాక్ అవ్వాల్సిందే






భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు. ఇది 1954లో స్థాపించబడింది. ముఖ్యంగా విభిన్న రంగాల్లో వ్యక్తులు చేసిన అసాధారణ సేవ, పని తీరును ప్రశంసిస్తూ ఈ అవార్డును ప్రతీ సంవత్సరాం ప్రదానం చేస్తారు. ఈ అవార్డు కేవలం భారతీయులకు మాత్రమే కాదు.. భారతీయులు కాని వారు కూడా ఈ అవార్డును అందుకోవచ్చు. ఈ అవార్డు అందుకున్న వారిలో ప్రముఖులు డా.బీ.ఆర్ అంబేద్కర్, మదర్ థెరిసా, సీ.వీ.రామన్, ఏ.పీ.జే.అబ్దుల్ కలాం, లతా మంగేష్కర్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వంటి వారు చాలా మంది ఉన్నారు. 2025 లో భారత అవార్డులను మాత్రం ఇవ్వలేదు. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మాజీ ఉప ప్రధాని ఎల్.కే.అద్వానీ, హరిత విప్లవ పితా మహుడు ఎం.ఎస్.

స్వామి నాథన్, మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాగూర్ కి భారత రత్న అవార్డు దక్కింది. అయితే భారత రత్న అవార్డు గ్రహీతలకు లభించే సౌకర్యాలు, బెనిఫిట్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అవార్డు ఎలా ఉంటుంది

భారత రత్న అవార్డును కాంస్యంతో తయారు చేస్తారు. దీనిని ప్రఖ్యాత కళాకారుడు నందలాల్ బోస్ రూపొందించారు. ఈ పురస్కారం రావి చెట్టు ఆకు ఆకారంలో ఉంటుంది. దానిపై ఒకవైపు ప్లాటినంతో చెక్కిన సూర్యుడి చిత్ర, కింద దేవనాగరి లిపిలో భారతరత్న అని రాసి ఉంటుంది. పతకానికి మరోవైపు అశోక స్థంభం, కింద సత్యమేవ జయతే అని రాసి ఉంటుంది.

భారతరత్న కి ఎంపిక విధానం భారతరత్న అవార్డుకి ఎంపిక చేసే వ్యక్తుల పేర్లను ప్రధానమంత్రి ఎంపిక చేసి రాష్ట్రపతికి పంపిస్తారు. రాజకీయాలు, విద్య, సైన్స్, ఆర్ట్స్, సాహిత్యం, క్రీడలు, సామాజిక సేవ, శాంతి వంటి వివిధ రంగాల్లో ప్రతిభ విశిష్ట సేవలు అందించిన వారిని ఈ అవార్డుకి జాతీయతతో సంబంధం ఉండదు. విదేశీయులకు కూడా భారతరత్న అవార్డు ప్రకటిస్తారు.

## డిఫెండింగ్ చాంప్ క్రెజికోవా అవుట్

మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్, టాప్ సీడ్ సినెర్ (ఇటలీ) 6-1, 6-3, 6-1తో స్పెయిన్‌కు చెందిన మార్టినెజ్‌పై వరుస సెట్లలో గెలుపొందాడు. డిమినార్ (ఆస్ట్రేలియా) 6%-4, 7-6 (7/5), 6-3తో హెల్మ్‌గ్రెన్ (డెన్మార్క్)పై, దిమిత్రోవ్ (బల్గేరియా) 6-3, 6-4, 7-6 (7/0)తో సెబాస్టియన్ అఫ్‌నెర్ (ఆస్ట్రియా)పై, మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 6-3, 3-6, 6-2, 6-4 జేమే మునర్ (స్పెయిన్)పై విజయం సాధిం చారు.25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంతో బరిలోకి దిగిన సెర్బియన్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ సునాయాస విజయంతో ప్రిక్వార్టర్స్ చేరాడు. ఆరో సీడ్ జొకో 6-3, 6-0, 6-%4తో కెక్మనోవిచ్ (సెర్బియా)పై విజయం సాధించాడు.క్రెజికొవా మూడో రౌండ్లోనే.చెక్ రిపబ్లిక్ స్టార్, 17వ సీడ్ క్రెజికొవా టైటిల్ నిలబెట్టుకునే పోరాటానికి పదో సీడ్ ఎమ్మా నవారో (అమెరికా) చెక్‌పెట్టింది. మూడో రౌండ్లో నవారో 2-6, 6-3, 6-4తో క్రెజికొవాను ఓడించింది2021 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ క్రెజికొవాకు ఈ ఏడాది కలిసిరావడం లేదు. ఈ సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియా ఓపెన్‌కు గైర్హాజరైన ఆమె ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండో రౌండ్లోనే వెనుదిరిగింది. ఇప్పుడు ఇక్కడా పేలవ ప్రదర్శనతోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఏనాడు వింబుల్డన్‌లో తొలిరౌండ్ అడ్డంకిని దాటలేకపోయిన క్లారా టౌసన్ (డెన్మార్క్) ఈ సారి ప్రిక్వార్టర్స్ చేరింది. ఆమె 7-6 (8/6), 6-%3తో వింబుల్డన్ (2022) మాజీ చాంపియన్, ఆస్ట్రేలియా ఓపెన్ (2023) మాజీ రన్నరప్ ఎలీనా రిబాకినా (కజకిస్తాన్)ను కంగుతినిపించింది. దీంతో గతేడాది సెమీఫైనలిస్ట్ అయిన రిబాకినా ఆట ఈ సీజన్‌లో మూడో రౌండ్‌తోనే ముగిసింది.ఈ ఏడాది ఆస్ట్రేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌లలో ప్రిక్వార్టర్స్ చేరిన రిబాకినా........ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో నిరాశపరిచింది.



ఓవరాల్‌గా వింబుల్డన్‌లోనే ఆమెకిది పేలవ ప్రదర్శన. ఇక్కడ 2021 నుంచి ఆడుతున్న ఆమె ఆ ఏడాది ప్రిక్వార్టర్స్ చేరింది. మరుసటి ఏడాది విజేతగా నిలిచింది. 2023, 2024లలో క్వార్టర్స్, సెమీస్ వరకు పోరాడింది.

**స్వియాటెక్, అంద్రీవా అలవోకగా...**

మహిళల సింగిల్స్‌లో ఎనిమిదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్), అంద్రీవా (రష్యా) సునాయాస విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరారు. ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్ స్వియాటెక్ 6-2, 6-3తో కొలిన్స్ (అమెరికా)పై విజయం సాధించగా, ఏడో సీడ్ మిర్ర అంద్రీవా (రష్యా) కూడా 6-1, 6-%3తో హెయిలీ బాప్టిస్ట్ (అమెరికా)పై వరుస సెట్లలో నెగ్గింది. ఈ సీజన్ ఆస్ట్రేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌ల రన్నరప్ ప్రపంచ నంబర్‌వన్ సబలెంక (బెలారస్) 7-6 (8/6), 6-4తో రాడుకానుపై గెలుపొందింది. భారత జోడీలకు నిరాశ.పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. యూకీ బాంబ్రీ తన అమెరికా భాగస్వామితో కలిసి మూడో రౌండ్లోకి దూసుకెళ్లగా, రిత్విక్ బొల్లిపల్లి, శ్రీరామ్ బాలాజీ జోడీలకు రెండోరౌండ్లో చుక్కెదురైంది. యూకీ బాంబ్రీ%-%రాబర్ట్ గాలోవే (అమెరికా) ద్వయం 6-3, 7-6 (8/6)తో నునో బోర్జెస్ (పోర్చుగల్)-మార్కస్ గిరోన్ (అమెరికా) జంటపై గెలిచింది. రిత్విక్-నికోలస్ బారియెంటోస్ (కొలంబియా) జోడీ 4-6, 6-7 (7/9)తో ఆరో సీడ్ జో సలిస్‌బురి-నియోల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జంట చేతిలో ఓటమి పాలైంది. శ్రీరామ్ బాలాజీ-మిగెల్ రెయిస్ (మెక్సికో) ద్వయం 4-6, 4-6తో నాలుగో సీడ్ మార్సెల్ గ్రెనొల్లర్స్ (స్పెయిన్)-హొరాసియో జె'ల్లస్ (అర్జెంటీనా) జోడీ చేతిలో పరాజయం చవిచూసింది.

## ఘనంగా ముగిసిన వుషు నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు




క్రీడా సంఘాలు నిర్వహించే వివిధ క్రీడా కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వంపూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఈరోజు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 24వ జూనియర్ నేషనల్ ఉషూ ఛాంపియన్ షిప్- 2025 ముగింపువేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ క్రీడా సంఘాలు నిర్వహించే కార్యక్రమాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో క్రీడా ప్రోత్సాహక ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో అనేక జాతీయ క్రీడా సమాఖ్యలుపలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాదును వేదికగా ఎంచుకుంటున్నాయని.

ఈ ఏడాది కాలంలోనే అనేక పోటీల నిర్వహణ ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు

ఉషూ నేషనల్ ఛాంపియన్ షిప్ ను అత్యంత ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉషూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ రాజ్ అబ్దుల్ ఓమర్ లను ఆయన అభినందించారు.

అనంతరం చైర్మన్ శివసేనారెడ్డి ఎండి సోనా సోనీ బాలాదేవిలు విజేతలకు బహుమతులు అందజేశారు.

తెలంగాణకు ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక బంగారు పతకం రెండు రజత పథకాలు 22 కాంస్య పతకాలు మొత్తం 25 పతకాలు లభించాయి

## సత్తా చాటిన భారత అమ్మాయిలు



చియాంగ్ మై (థాయిలాండ్): భారత మహిళల ఫుట్బాల్ జట్టు అసలు సమయంలో చెలరేగింది. క్వాలిఫయింగ్ టోర్నీలో సత్తా చాటి ఆసియా కప్కు అర్హత సాధించింది. 2003 తర్వాత మన మహిళలు ఆసియా కప్ నేరుగా అర్హత సాధించడం ఇదే తొలిసారి. శనివారం జరిగిన మ్యాచ్లో భారత్ 2%-%1 గోల్స్ తేడాతో ఆతిథ్య జట్టు థాయిలాండ్ను ఓడించింది. భారత్ తరఫున సంగీత బస్ఫోర్ రెండు గోల్స్ (28వ నిమిషం, 78వ నిమిషం) సాధించడం విశేషం. థాయిలాండ్ తరఫున చట్చువాన్ రాడ్థాంగ్ ఏకైక గోల్ (47వ నిమిషం) నమోదు చేసింది.

ఈ మ్యాచ్కు ముందు ఇరు జట్ల మధ్య గోల్ వ్యత్యాసం కూడా (o22) కూడా సమానంగా ఉండటంతో ఇరు జట్లూ తప్పనిసరిగా గెలవాలనే లక్ష్యంతో బరిలోకి దిగాయి. 'ఫిఫా' ర్యాంకింగ్స్లో భారత్కంటే 24 స్థానాలు ముందున్న థాయిలాండ్ ఫేవరెట్గా బరిలోకి దిగింది. అయితే మన అమ్మాయిల పట్టుదలకు విజయం వరించింది. గతంలో భారత్ ఎప్పుడూ థాయిలాండ్ను ఓడించలేదు.

క్వాలిఫయింగ్ టోర్నీలో గ్రూప్ 'బి' నుంచి ఆడిన నాలుగు మ్యాచ్లలోనూ భారత మహిళలు విజయం సాధించి అగ్రస్థానంతో ముందంజ వేయడం విశేషం. టోర్నీలో గత మూడు మ్యాచ్లలో ఇరాక్, మంగోలియా, తిమోర్ లెస్టను భారత్ ఓడించింది. ఆసియా కప్ టోర్నీ 2026లో ఆస్ట్రేలియాలో జరుగుతుంది.

## విజయం వాకిట్లో...




బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో భారత క్రికెట్ జట్టు సంపూర్ణ ఆధిపత్యం కనబరుస్తూ విజయానికి చేరువైంది. రెండో ఇన్నింగ్స్‌లో దంచి కొట్టిన టీమిండియా... ప్రత్యర్థి ముందు ఏకంగా 608 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కొండంత స్కోరును చేరుకునే క్రమంలో నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. క్రాలీ (0), డకెట్ (15 బంతుల్లో 25బీ 5 ఫోర్లు), రూట్ (6) పెవిలియన్ చేరగా... పోప్ (24 బ్యాటింగ్‌బీ 3 ఫోర్లు), బ్రూక్ (15 బ్యాటింగ్‌బీ 2 ఫోర్లు) పోరాడుతున్నారు. భారత బౌలర్లలో ఆకాశ్‌దీప్ 2, సిరాజ్ ఒక వికెట్ పడగొట్టారు. ఆదివారం ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 7 వికెట్లు ఉన్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు... విజయానికి ఇంకా 536 పరుగులు చేయాల్సి ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 64/1తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా 83 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ డబుల్ సెంచరీ హీరో, యువ సారథి శుబ్‌మన్ గిల్ (162 బంతుల్లో 161బీ 13 ఫోర్లు, 8 సిక్స్‌లు) మరో శతకంతో కదం తొక్కాడు. రవీంద్ర జడేజా (118 బంతుల్లో 69 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్), రిషభ్ పంత్ (58 బంతుల్లో 65బీ 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (84 బంతుల్లో 55బీ 10 ఫోర్లు) అర్ధ శతకాలు సాధించారు. ఈ క్రమంలో టీమిండియా రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి తమ టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక (1014) స్కోరు నమోదు చేసుకోగా... గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 430 పరుగులతో విజృంభించాడు. పంత్ ఫటాఫట్... గత మ్యాచ్‌లో ఇంగ్లండ్ ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా... పరాజయం పాలైన టీమిండియా ఈ సారి ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో కనిపించింది. నాలుగో రోజు తొలి సెషన్ ఆరంభంలో కొన్ని ఉత్కంఠ క్షణాలు ఎదురైనా... వాటిని అధిగమించి భారీ స్కోరు చేసింది. ఇంగ్లండ్ పేసర్లు కట్టుదిట్టంగా బంతులేస్తుండటంతో పరుగుల రాక కష్టం కాగా... కరుణ్ నాయర్ (26బీ 5 ఫోర్లు) మరోసారి మంచి ఆరంభాన్ని వృథా చేసుకున్నాడు. కాసేపటికి అర్ధశతకం అనంతరం రాహుల్ కూడా వెనుదిరగగా... పంత్ వచ్చిరావడంతో విరుచుకుపడ్డాడు.ఎదుర్కొన్న మూడో నాలుగు బంతులకు వరుసగా 4, 6 కొట్టి తన ఉద్దేశం చాటాడు. అతడి దూకుడుకు ఇంగ్లండ్ పేలవ ఫీల్డింగ్ కూడా తోడ్పడింది. 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పంత్ ఇచ్చిన క్యాచ్‌ను క్రాలీ అందుకోలేకపోయాడు. దీన్ని సద్వినియోగం చేసుకున్న అతడు... తదుపరి ఓవర్‌లో మరో 4, 6 బాదాడు. బషీర్‌కు రెండు ఫోర్లతో స్వాగతం పలికిన పంత్... చిత్రవిచిత్రమైన షాట్లతో చెలరేగిపోయాడు. దీంతో తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసిందిపంత్‌తో నాలుగో వికెట్‌కు 110 పరుగులు జోడించిన గిల్... జడేజాతో ఐదో వికెట్‌కు 175 పరుగులు జతచేశాడు. ఎట్టకేలకు బషీర్ బౌలింగ్‌లో గిల్ ఔట్ కాగా... ఆంధ్రప్రదేశ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి (1) ఇలా వచ్చి అలా వెళ్లాడు. వాషింగ్టన్ సుందర్ (12 నాటౌట్) అండతో జడేజా జట్టు ఆధిక్యాన్ని 607కు చేర్చాడు. స్కోరు వివరాలుభారత్ తొలి ఇన్నింగ్స్: 587బీ ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 407బీ భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (ఎల్బీ) (బి) టంగ్ 28బీ రాహుల్ (బి) టంగ్ 55బీ నాయర్ (సి) స్మిత్ (బి) కార్స్ 26బీ గిల్ (సి అండ్ బి) బషీర్ 161బీ పంత్ (సి) డకెట్ (బి) బషీర్ 65బీ జడేజా (నాటౌట్) 69బీ నితీశ్ రెడ్డి (సి) క్రాలీ (బి) రూట్ 1బీ సుందర్ (నాటౌట్) 12బీ ఎక్స్‌ట్రాలు 10బీ మొత్తం (83 ఓవర్లలో 6 వికెట్లకు డిక్లేర్డ్) 427. వికెట్ల పతనం: 1-51, 2-96, 3-126, 4-236, 5-411, 6-412. బౌలింగ్: వోక్స్ 14-3-61-%0బీ కార్స్ 12-2-56-1బీ టంగ్ 15-2-93-%2బీ స్టోక్స్ 7-1-26-0బీ బషీర్ 26-1-119-%2బీ రూట్ 9%-1-65-1. %ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: డకెట్ (బి) ఆకాశ్‌దీప్ 25బీ క్రాలీ (సి) (సబ్) సుదర్శన్ (బి) సిరాజ్ 0బీ పోప్ (బ్యాటింగ్) 24బీ రూట్ (బి) ఆకాశ్‌దీప్ 6బీ బ్రూక్ (బ్యాటింగ్) 15బీ ఎక్స్‌ట్రాలు 2బీ మొత్తం (16 ఓవర్లలో 3 వికెట్లకు) 72. వికెట్ల పతనం: 1%-11, 2-30, 3-%50, బౌలింగ్: ఆకాశ్‌దీప్ 8%-1-36-%2బీ సిరాజ్ 5%-1-29-%1బీ ప్రసిధ్ కృష్ణ 3-0-6-0.%430 ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి గిల్ చేసిన పరుగులు. భారత్ తరఫున ఇదే అత్యధికం. సునీల్ గావస్కర్ (344బీ 1971లో వెస్టిండీస్‌పై)ను అతను అధిగమించాడు. ఓవరాల్‌గా గూచ్ (456బీ 1990లో భారత్‌పై) అగ్ర స్థానంలో ఉండగా... గిల్ రెండో స్థానంలో నిలిచాడు.

## ఎదురులేని నీరజ్

బెంగళూరు: భారత్‌లో నిర్వహించిన తొలి అంతర్జాతీయ జావెలిన్ త్రో ఈవెంట్... 'నీరజ్ చోప్రా క్లాసిక్'లో భారత స్టార్ నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య 'ఎ'కేటగిరీ గుర్తింపునిచ్చిన ఈ టోర్నీలో శనివారం నీరజ్ జావెలిన్‌ను 86.18 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఇటీవల పారిస్ డైమండ్ లీగ్, ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ టోర్నీల్లో టైటిల్స్ నెగ్గిన 27 ఏళ్ల నీరజ్ చోప్రాకు ఇది 'హ్యాట్రిక్'టైటిల్ కావడం విశేషం. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం నెగ్గిన నీరజ్... సొంతగడ్డపై అంచనాలను అందుకుంటూ అదరగొట్టాడు. ప్రపంచ మాజీ చాంపియన్ జూలియన్ యెగో (84.51 మీటర్లుబీ కెన్యా), రమేశ్ పతిరగే (84.34 మీటర్లుబీ శ్రీలంక) వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య, ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య, జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నీరజ్ చోప్రా పర్యవేక్షణలో జరిగిన ఈ ఈవెంట్ విజయవంతం కాగా... విజేతలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య బహుమతులు అందజేశారు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్... రెండో త్రోలో జావెలిన్‌ను 82.99 మీటర్ల దూరం విసిరాడు.ఇక మూడో ప్రయత్నంలో ఈటెను 86.18 మీటర్ల దూరం విసిరి అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసిన నీరజ్ విజయనాదం చేశాడు. ఆ తర్వాత నాలుగో ప్రయత్నంలో మరోసారి ఫౌల్ చేసిన నీరజ్.

హైదరాబాద్
సోమవారం
7 జూలై 2025
10

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# "ది గర్ల్ ఫ్రెండ్"

## రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా షూటింగ్ జెట్ స్పీడ్ లో జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో రశ్మిక, దీక్షిత్ శెట్టిపై పాట చిత్రీకరిస్తున్నారు. టాకీ పార్ట్ దాదాపుగా పూర్తయ్యింది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు. ఈ చిత్రంలోని పాటను ఈ నెలలోనే విడుదల చేయనున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఆడియెన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

# పవన్ డెడికేషన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎంత పెద్ద స్టార్ హీరో అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన జస్ట్ స్క్రీన్ పై కనిపిస్తే చాలనుకునే అభిమానులెంతో మంది ఉన్నారు. కేవలం యాక్టింగ్ తోనే కాకుండా మార్షల్ ఆర్ట్స్ తో కూడా ఫ్యాన్స్ ను ఎంటర్టైన్ చేసే హీరోల్లో పవన్ ఒకరు. పవన్ తను నటించిన గత సినిమాల్లో ఎక్కడో ఓ చోట మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాన్ని చూపిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే పవన్ ప్రస్తుతం నటిస్తున్న సినిమాల్లో హరి హర వీర మల్లు కూడా ఒకటి. పాన్ ఇండియా స్థాయిలో రాబోతున్న ఈ సినిమాను క్రిష్ మొదలు పెట్టగా, ఏఎం జ్యోతికృష్ణ పూర్తి చేశారు. ఈ సినిమా కోసం పవన్ కొన్ని ప్రత్యేక కసరత్తులు కూడా నేర్చుకున్నట్టు ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. అయితే రీసెంట్ గా వీరమల్లు ట్రైలర్ రిలీజైన సంగతి తెలిసిందే. ఈ ట్రైలర్ లోని కొన్ని పోరాట సన్నివేశాల్లో పవన్ మార్షల్ ఆర్ట్స్ చేస్తూ కనిపించగా, ట్రైలర్‌లోని స్టిల్స్ ను, పవన్ రిహార్సల్స్ చేస్తున్న సమయంలోని ఫోటోలను కంపేర్ చేస్తూ నెటిజన్లు పవన్ ను ప్రశంసిస్తున్నారు. ఈ రిహార్సల్స్ ఫోటోల్లో పవన్ కళ్యాణ్ లాంగ్ హెయిర్‌తో తన మార్షల్ ఆర్ట్స్ స్కిల్స్ కు ట్రైనర్ తో కలిసి మరోసారి పదును పెట్టగా యాక్షన్ ఫోటోల్లో పవన్ ఫ్రేమ్ లో సరిగ్గా సరిపోయారని, ఏదేమైనా పవన్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ అతని డెడికేషన్ ను మెచ్చుకోవాల్సిందేనని అతని ఫ్యాన్స్ తెగ పొగుడుతున్నారు. 17వ శతాబ్ధంలో మొగులుల కాలం నాటి వీరమల్లు జీవిత కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాబీ డియోల్ విలన్ గా నటిస్తున్నారు.



# 'ది 100' ఇంటెన్స్ & గ్రిప్పింగ్ ట్రైలర్

ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ 'ది 100'జూలై 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ హై-ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. "జీవితంలో జరిగిపోయినది మనం మార్చలేము, కానీ జరగబోయేదాన్ని ఖచ్చితంగా ఆపగలం" అనే విక్రాంత్ ఐపీఎస్ వాయిస్‌ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆయుధాన్ని ఎప్పుడూ ఉపయోగించకూడదనే రూల్ పెట్టుకుంటాడు. కానీ ఆత్మరక్షణ కోసం, అతను తాను ఆయుధంగా చూసుకోవడం ప్రారంభిస్తాడు. వ్యవస్థలోని శక్తివంతమైన వ్యక్తుల మద్దతుతో క్రూరమైన దొంగల ముఠా అతని జీవితంలో ఒక పెద్ద సవాలు ఎదురౌతుంది. అతని సొంత డిపార్ట్మెంటర్ కూడా అతనిపై ఆరోపణలు చేసి, చివరికి అతన్ని సస్పెండ్ చేస్తుంది. ఒకప్పుడు ఆయుధం తీసుకెళ్లనని శపథం చేసిన వ్యక్తి ఆయుధం తీసుకోవడం తప్ప వేరే మార్గం లేని పరిస్థితుల్లోకి వస్తాడు. పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన ఆర్‌కె సాగర్.. విక్రాంత్ ఐపీఎస్‌గా ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మిషా నారంగ్ తన లవ్ ఇంట్రెస్ట్ గా కనిపించి కథకు రొమాంటిక్ టచ్‌ను యాడ్ చేసింది. దర్శకుడు రాఘవ్ ఓంకార్ ది 100 చిత్రాన్ని ప్రారంభం నుండి ముగింపు వరకు సస్పెన్స్, థ్రిల్స్ నిండిన ఇంటెన్స్, గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించాడు. శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది, హర్షవర్ధన్ రామేశ్వర్ పవర్ ఫుల్ సంగీతం యాక్షన్ ని మరింత ఎలివేట్ చేసింది.



# కంటెంట్‌తో థియేట్రికల్‌గా ఎంజాయ్ చేసే సినిమాలే నిర్మిస్తా - ఎస్ కేఎన్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ లో "బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పలు క్రేజీ ప్రాజెక్ట్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు సక్సెస్ ఫుల్ యంగ్ నిర్మాత ఎస్ కేఎన్. ఆయన నిర్మాణంలో ప్రస్తుతం రశ్మిక మందన్న "ది గర్ల్ ఫ్రెండ్", కిరణ్ అబ్బవరం "చెన్నై లవ్ స్టోరీ", సంతోష్ శోభన్, అలేఖ్య హారిక మూవీ, హిందీ "బేబి"తో పాటు ఇద్దరు కొత్త దర్శకులతో ఇంట్రెస్టింగ్ మూవీస్ రాబోతున్నాయి. జూలై 7న పుట్టినరోజు జరుపుకుంటున్న ఎస్ కేఎన్ నిర్మాతగా తన కెరీర్ విశేషాలను, ప్రస్తుతం చేస్తున్న మూవీస్ ప్రోగ్రెస్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు.



- నేను మెగా ఫ్యామిలీ అభిమానిని. ఆ కుటుంబానికి దగ్గరగా ఉండాలనే కోరికతో ఇండస్ట్రీకి వచ్చాను. చిన్నప్పటి నుంచి వ్యాస రచన పోటీలు, డిబేట్స్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి, ద్వితీయ స్థానాలు సాధించాను. అలా సినిమా స్క్రిప్ట్స్ రాయాలనే ఆలోచనలు కూడా ఉండేవి. అయితే పీఆర్‌ఓ అయితే మూవీ రివ్యూస్, ఆర్టికల్స్ రాయొచ్చు, అటు మన మెగా ఫ్యామిలీ హీరోలకు పీఆర్‌ఓగా చేయొచ్చు అని బన్నీ, చరణ్ సలహా ఇచ్చారు. అలా పీఆర్‌ఓగా కెరీర్ స్టార్ట్ చేశా. కొన్నాళ్లకు మారుతి..ఇలా పీఆర్‌ఓగా ఉండిపోతావా అని అంటూ నేను డైరెక్షన్ చేస్తా, మీరు ప్రొడ్యూస్ చేయండని ప్రోత్సహించాడు. మారుతి డైరెక్షన్ లో నేను, శ్రేయాస్ శ్రీను కలిసి ఈ రోజుల్లో మూవీ నిర్మించాం. ఆ సినిమా సక్సెస్‌తో ప్రొడ్యూసర్‌గా నా జర్నీ మొదలైంది.
- హిందీ బేబి పనులు జరుగుతున్నాయి. మనం ప్రీ ప్రొడక్షన్‌కు ఎక్కువ టైమ్ తీసుకోం కానీ హిందీలో ప్రీ ప్రొడక్షన్ ఎక్కువగా చేస్తారు. నెక్ట్స్ మంత్ నుంచి షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. తెలుగులో కంటే ఇంటెన్సివ్ గా హిందీ బేబి ఉంటుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ సహా ఈ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.
- జర్నలిస్ట్, పీఆర్‌ఓ, ప్రొడ్యూసర్..ఇలా నా కెరీర్ లోని ప్రతి దశను ఎంజాయ్ చేశాను. జర్నలిస్ట్‌గా ఒక ఆర్టికల్ రాసినప్పుడు, పీఆర్‌ఓగా డిఫరెంట్‌గా పబ్లిసిటీ కల్పించినప్పుడు, ప్రొడ్యూసర్‌గా తక్కువ బడ్జెట్ లో మంచి కథలతో మూవీస్ చేసినప్పుడు..ఏ పనైనా ఎగ్జైటింగ్‌గా ఫీలయ్యే చేశాను. ఇండస్ట్రీలో ఒక పెద్దగా ఉన్న అల్లు అరవింద్ గారు నాపై నమ్మకం పెట్టుకోవడం అనేది నా అదృష్టం. నేను యూవీ క్రియేషన్స్ తో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో, గీతా ఆర్ట్స్‌తో, మైత్రీ వాళ్లతో కలిసి సినిమాలు చేస్తున్నానంటే అందుకు అరవింద్ ఇచ్చిన స్వేచ్ఛ, ప్రోత్సహమే కారణం. అందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.
- నా స్నేహితుడు బన్నీవాస్‌కు కథపై మంచి జడ్జిమెంట్ ఉంటుంది. మ్యూజిక్, ఎడిటింగ్ మీద గ్రిప్ ఉంటుంది. ఏ సన్నివేశాలు బాగా వర్కవుట్ అవుతాయో ఆయన బాగా గెస్ చేయగలరు. ఇవన్నీ నేను బన్నీవాస్ నుంచి నేర్చుకుంటుంటా. అలాగే ఎలాంటి కష్టం వచ్చినా స్థిరంగా నిలబడటం బన్నీవాస్ ప్రత్యేకత. పిల్లా నువ్వు లేని జీవితం సినిమా 80 పర్సెంట్ కంప్లీట్ అయ్యాక ఆ సినిమాలో కీలక పాత్ర చేసిన శ్రీహరి గారు స్వర్గస్తులయ్యారు. ఆ విషయం చెప్పేందుకు నేను బన్నీవాస్ దగ్గరకు వెళ్తే ..మనం ఏ చేయలేం కదా షటిల్ ఆడుకుందాం రా అని పిలిచాడు. కష్టం వచ్చినా అంత కూల్‌గా వ్యవహరిస్తాడు.
- తెలుగు అమ్మాయిలను హీరోయిన్స్‌గా పరిచయం చేస్తున్నాం. ఇప్పటిదాకా ఏడెనిమిది మందిని పరిచయం చేశాం. మరో ఇద్దరు ముగ్గురిని త్వరలో ఇంట్రడ్యూస్ చేయబోతున్నాం. హీరోయిన్స్‌గానే కాదు వివిధ విభాగాల్లోనూ అవకాశాలు ఇస్తున్నాం. లేడీ డైరెక్టర్స్‌ను కూడా పరిచయం చేస్తాం.

# జూలై 11న థియేటర్లలో 'వర్జిన్ బాయ్స్'

రాజా దారపునేని నిర్మాతగా రాజ్ గురు బ్యానర్ పై దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. మీడియా సమక్షంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో అంగరంగ వైభవంగా వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11 మందికి ఐఫోన్లు గిఫ్ట్ గా ఇస్తామని ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర బృందం తెలిపింది. మనీ రైన్ ఇన్ థియేటర్స్ అనే కాన్సెప్ట్ తో కొన్ని థియేటర్లలో డబ్బు మీపై వర్షంలో కురిసి ఆ డబ్బు ప్రేక్షకులు సొంతం చేసుకోవచ్చు అంటూ తెలిపారు. ఈ సందర్భంగా నటుడు రోనిత్ మాట్లాడుతూ... "నేను దర్శకుడు దయ కాలేజ్ ఫ్రెండ్స్. అప్పటినుండే ఇద్దరం సినిమాలు చేయాలని అనుకునే వాళ్ళం. చూస్తే పది సంవత్సరాల తర్వాత ఒక సినిమా స్టేజిపై ఉన్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిత్ర బృందం అంతటికి నా ధన్యవాదాలు. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. చిన్న సినిమాలకు ఊపిరి పోసే సినిమాగా వర్జిన్ బాయ్స్ నిలుస్తుందని అనుకుంటున్నాను. జులై 11వ తేదీన అందరూ సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ... "వర్జిన్ బాయ్స్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ నమస్కారం. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకునికి ధన్యవాదాలు. నన్ను నమ్మి నాపై ఎంతో ఖర్చు పెట్టి నన్ను ఎంకరేజ్ చేసిన నిర్మాతకు నా ప్రత్యేక ధన్యవాదాలు. యువతను మెప్పించే చిత్రం వర్జిన్ బాయ్స్. అలాగే మత్తు పదార్థాలకు ఎవరు బానిసలు కాకండి. ఎవరైనా అటువంటి చర్యలు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి సహకరించాలని, బాధ్యతగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత రాజా దారపునేని మాట్లాడుతూ... "వర్జింగ్ బాయ్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన మీడియా వారికి, అతిథులకు ధన్యవాదాలు. ఈ చిత్రానికి వర్జిన్ బాయ్స్ అనే టైటిల్ ఖచ్చితంగా సూట్ అయ్యే టైటిల్. ఇప్పటికే విడుదలైన టీజర్, ఒక పాట ఎంతో వైరల్ అయ్యాయి. ఈ సినిమాలో పెద్దవారు ఎవరూ లేరు. అయినా ఈ సినిమాకు సపోర్ట్ చేసినందుకు అందరికీ థాంక్స్. ఎన్నో సర్ప్రైజ్ లతో ఈ సినిమాతో జులై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాము" అన్నారు.



# నెమలి సొగసు

బాలీవుడ్ టు టాలీవుడ్ శ్రద్ధా కపూర్ కి ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఇంతకుముందు ప్రభాస్ సరసన సాహో చిత్రంలో నటించింది ఈ బ్యూటీ. శ్రద్ధా అందచందాలు, ప్రతిభకు అభిమానిగా మారిన ప్రభాస్ తన డ్రీమ్ గాళ్ కి పిలిచి మరీ అవకాశం కల్పించాడని కథనాలొచ్చాయి. అదంతా అటుంచితే, శ్రద్ధా ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా సరికొత్త ఫోటోషూట్లతో హృదయాలను కొల్లగొడుతూనే ఉంది. ఈ బ్యూటీ పాపులర్ మ్యాగజైన్ కవర్ పేజీలపైనా నిరంతరం దర్శనమిస్తోంది. తాజాగా ప్రఖ్యాత ది పీకాక్ మ్యాగజైన్ కవర్ పేజీపై అందంగా ముస్తాబై కనిపించింది. శ్రద్ధా పూర్తిగా ట్రెడిషనల్ అవతార్ లో ఆకర్షించింది. ఒక అందమైన లెహంగా, దానికి కాంబినేషన్ ఆభరణాలతో ఎంతో ముచ్చటగా కనిపిస్తోంది శ్రద్ధా. ముఖ్యంగా ఈ డిజైనర్ డ్రెస్ రూప కల్పన కోసం భారీ ఎంబ్రాయిడరీ వర్క్ చేసారని కూడా అర్థమవుతోంది. పాల రాతి అందాలతో తాజ్ మహల్‌లా మెరిసిపోతున్న భారీ భవంతిలో ఈ అందమైన ఫోటోషూట్ ఎంతో ఆకర్షణీయంగా కనివిస్తోంది. తాజా ఫోటో షూట్‌కి అభిమానుల నుంచి అద్భుత స్పందన వస్తోంది. శ్రద్ధా కపూర్ ఈ గెటప్ లో నెమలిని తలపిస్తోందని అభిమానులు కీర్తిస్తు న్నారు. శ్రద్ధా ఇటీవల కెరీర్‌ని మించి, వ్యక్తిగత జీవితంపై శ్రద్ధ పెడుతున్నట్టు కనిపిస్తోంది.



# 'సోలో బాయ్' చిత్ర థాంక్యూ మీట్

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో బిగ్బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్లుగా నటిస్తూ జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం సోలో బాయ్. ఈ చిత్రంలో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, భద్రం, షఫీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. త్రిలోక్ సుద్దు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. అయితే ఎంతో ప్రేక్షక ఆదరణతో ముందుకు వెళుతున్న సందర్భంగా ఈ చిత్ర బృందం సోలో బాయ్ చిత్రాన్ని ఆదర్శించినందుకుగాను ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ థాంక్యూ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ లిరిసిస్ట్ పూర్ణాచారి మాట్లాడుతూ... "నాకు ఈ సినిమాలోని పాటను రచించే అవకాశం ఇచ్చినందుకుగాను ముందుగా చిత్ర బృందానికి చాలా థాంక్స్. అలాగే మా చిత్రాన్ని థియేటర్లలో ఆదరిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా థాంక్స్ చెప్తున్నాను" అన్నారు. నటి అనిత చౌదరి మాట్లాడుతూ... "ముందుగా మా సినిమాకు సపోర్ట్ చేసినందుకు మీడియా వారికి థాంక్స్. నాకు ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు నా థ్యాంక్స్. అలాగే ఈ చిత్రానికి పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సోలో బాయ్ సినిమా చూసిన వారంతా ఎంతో ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యి నాతో వ్యక్తిగతంగా షేర్ చేసుకున్నారు. ఈ సినిమాను ప్రేక్షకులు ఎంతగానో ఆదరిస్తున్నందుకుగాను వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ... "మా సోలో బాయ్ చిత్రాన్ని సోల్ ఫుల్ గా హిట్ చేసినందుకు అందరికీ నా కృతజ్ఞతలు. మంచి కంటెంట్ ఉన్న సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తే ఎంతగా ఆదరిస్తారో మరోసారి నిరూపించారు. సినిమాలో గౌతమ్ కృష్ణ ఎంతో బాగా నటించారు.



# తెలుగు ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపాలి - నిర్మాతలు

తెలుగు ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలను వాయిదా వేసేందుకు కొందరు తమ స్వార్థంతో ప్రయత్నిస్తున్నారని అసోసియేషన్ లోని పలువురు నిర్మాతలు అన్నారు. తెలుగు ఫిలించాంబర్ మాజీ ప్రెసిడెంట్ బసిరెడ్డి, తెలుగు ఫిలించాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ మాజీ చైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్, తెలుగు ఫిలించాంబర్ ప్రొడ్యూసర్ సెక్టార్ ఈసీ మెంబర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ జూలైతో ప్రస్తుత బాడీ గడువు ముగుస్తున్నందున వెంటనే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఈ రోజు తెలుగు ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు బసిరెడ్డి కార్యాలయంలో సమావేశమైన నిర్మాతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. అసోసియేషన్ నిబంధనల ప్రకారం రెండేళ్లకు ఒకసారి ఎన్నికలు జరపాలని, అయితే ఇప్పుడున్న వారినే కంటిన్యూ చేయాలని కొందరు తమ సొంత ఎజెండా పెట్టుకుని ప్రతిపాదించడం సరికాదని అన్నారు. ఇప్పుడున్న బాడీనే కొనసాగుతుందని కొందరు మీడియాల్లో దిగజారుడు ప్రచారం చేస్తున్నారని నిర్మాతలు అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరపాలని, ఎన్నికలు అడ్డుకోవాలని చూసేవారి ఆటలు సాగవని నిర్మాతలు హెచ్చరించారు. ఈ నెల 7వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్మాతలు బసిరెడ్డి, డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్మాతలందరూ కలసి తెలుగు ఫిలించాంబర్‌కు మెమొరాండం సమర్పించనున్నారు. మెమోరాండం సమర్పించిన తరువాత. మీడియా సమావేశం ఉంటుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-